

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 281 పేజీలు: 12 వెల: 6.50


అమెరికాలో ఇంకా వెలువడని రెండు రాష్ట్రాల ఫలితాలు 5లో

జెకె అసెంబ్లీలో రెండో రోజునా అదే రభస



## సునీతా విలియమ్స్ ఆరోగ్యం ఓకే

### ఎప్పటికప్పుడు జరుగుతున్న వైద్య పరీక్షలు: అంతరిక్ష కేంద్రం నాసా వెల్లడి

**న్యూయార్క్, నవంబరు 8:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న భారతీయ అమెరికన్ ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్ ఆరోగ్యంపై ఇటీవల పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం అయింది. ఐఎస్ఎస్‌లో సునీతా విలియమ్స్ బరువు తగ్గిపోయిందని, నీరసంగా ఉన్నట్లు ఒక ఫోటో బయటకువచ్చింది. దీనితో ఆమె తీవ్ర పోషకాహారలోపం ఎదుర్కొంటున్నారని, అందువల్లనే ఆమె బలహీనంగా కనిపిస్తున్నారని వార్తలు వెలువడ్డాయి. దీనితో సునీతా విలియమ్స్ ఆరోగ్యంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అయింది. వీటిపై అంతరిక >>2



## రేపటినుంచి తీర్పులు ఇవ్వలేను.. విచారణకు హాజరు కాలేను

### రిటైర్మెంట్ సందర్భంగా ధన్యవాదాలు తెలిపిన సిజెఐ చంద్రచూడ్



**న్యూఢిల్లీ, నవంబరు 8:** కోర్టు హాలులో తాను ఉన్న కాలంలో ఎవరినైనా నొప్పించి ఉంటే అందరూ క్షమించాలని, ఇకపై రేపటినుంచి తాను తీర్పులు ఇవ్వలేనని, విచారణలకు కూడా హాజరుకాలేనని, తాను పదవీవిరమణ చేస్తున్నందున సహకరించిన అందరికీ ధన్యవాదాలు అంటూ ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ తన చివరి రోజు >>2



శుక్రవారం విజయవాడ నుంచి శ్రీశైలం జలాశయానికి ట్రయల్ రన్ వచ్చిన సీ-ప్లేన్

## వచ్చేసింది సీ-ప్లేన్

### విజయవాడ-శ్రీశైలం ట్రయల్ రన్ సక్సెస్

### జలాశయంలో సేఫ్‌గా ల్యాండ్ అయిన విమానం

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు 8,ప్రభాతవార్త:** ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు టూరిజం హబ్‌గా శ్రీశైలంను అభివృద్ధి చేసే క్రమంలో నూతనంగా శనివారం విజయవాడ ప్రకాశం బ్యారేజి నుండి శ్రీశైలంకు యాత్రికులు ప్రయాణం చేసేందుకు సి ప్లేయిన్‌ను నూతనంగా ప్రారంభించడం జరుగుతుంది. ఈక్రమంలో శుక్రవారం విజయవాడ ప్రకాశం బ్యారేజి నుండి శ్రీశైలంకు ఉదయం ట్రయల్ రన్ నిర్వహించడం జరిగింది. విజయవాడ నుండి వచ్చిన సి ప్లేయిన్ శ్రీశైలం పాతళగంగ బోటింగ్ పాయింట్‌లో సేఫ్‌గా ల్యాండు అవ్వడం జరిగింది. ట్రయల్ రన్ అనేది విజయవంతంగా ముగిసింది. కాగా సి ప్లేయిన్ ల్యాండుకావడంతో నంద్యాల జిల్లా సర్వోన్న తాధికారి రాజకుమారి గణియా, జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా, సిఎం కార్యక్రమాల కో- ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, ఏఎసెల్ బృందం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా నేడు ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు విజవాడ ప్రకాశం బ్యారెజ్ నుండి శ్రీశైలంకు సి ప్లేయిన్‌లో రానున్న నేపథ్యంలో జిల్లా అధికారయంత్రాంగం శ్రీశైలం రోఫ్‌వే ఎంట్రి పాయింట్, పాతళగంగ బోటింగు పాయింట్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఏర్పాట్ల >>2


**సీ-ప్లేన్‌ను నేడు ప్రారంభించనున్న సిఎం** 2లో

## ఆక్వా రైతులకు ప్రత్యేక విద్యుత్ సబ్‌స్టేషన్లు

### కృష్ణా జిల్లా పెడన, గన్నవరంలో తొలుత ఏర్పాటు

### వ్యవసాయానికి 9గం. విద్యుత్ సరఫరా

### వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సిఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వా రైతులకు రక్షణగా వారికి ఎలాంటి విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా, విమానాశ్రయ భవిష్యత్తు అవసరాలకు ముందస్తు ప్రణాళిక బద్ధంగా కృష్ణాజిల్లా పెడన, గన్నవరంలలో అధునాతన విద్యుత్ సబ్స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు కీలక సమాచారాన్ని తెలిపారు. ఆక్వా రంగం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా విద్యుత్తు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రు.48.64 కోట్లతో పెడన 132 కేవి విద్యుత్ స్విచ్చింగ్ కేంద్రం నిర్మాణానికి, మరియు రు.30.65 కోట్లతో 11/132 కెవి గన్నవరం (ఎయిర్ పోర్ట్ ) విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి తోటమూల విద్యుత్ ఉపకేంద్ర ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అమరావతి నుండి వర్చువల్‌గా శంకుస్థాపన చేసినట్లు వివరించారు. కృష్ణా జిల్లాలో 2 సబ్ స్టేషన్ల ఏర్పాటు వల్ల నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందించేందుకు వీలవుతుందన్నారు. ఈ సంద్భంగా జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ పెడన, గన్నవరంలలో విద్యుత్ సబ్స్టేషన్ల ఏర్పాటు, వాటి ప్రయోజనాలు ముఖ్యమంత్రికి వివరిస్తూ ఇంతకుముందు మచిలీపట్నం పామర్రు ఎక్కువ దూరం పవర్ ట్రాన్స్మిషన్ వల్ల పెడన ప్రాంతంలో ఓల్టేజ్ సమస్యలు ఏర్పడేవన్నారు. పెడన ప్రాంతంలో4 వేల మంది ఆక్వా రైతులు ఉన్నారని, లో వోల్టేజ్ వల్ల మోటార్లు కాలిపోయి విద్యుత్తు సమస్యలు ఎదుర్కొనే వారని అన్నారు. 132 కేవి పెడన స్విచ్చింగ్ స్టేషన్ ఏర్పాటు వల్ల లో వోల్టేజ్ సమస్యలు తొలగి పోవడంతోపాటు, 54 వేల ఇళ్లకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతామని అన్నారు. రానున్న రోజుల్లో మచిలీపట్నం పోర్టు, ఇండస్ట్రియల్ విద్యుత్ అవసరాలకు ఈ సబ్ స్టేషన్ వల్ల ఎంతో ఉపయోగం ఉందన్నారు. గన్నవరం 132 కె.వి సబ్స్టేషన్ ఏర్పాటుతో 3 మండలాల్లో 3.5 లక్షల మంది వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. అంతేకాకుండా అంతర్జాతీయ విమానాశ్రయంకు ఒక ఫీడర్ కేటాయించడంతో విద్యుత్ సమస్య లేకుండా ముందుగా ప్లాన్ చేయడం హర్షణీయమన్నారు. అంతేకాకుండా వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా చేయగలుగుతామన్నారు. ప్రస్తుత భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందుగానే ప్రణాళికాబద్ధంగా సబ్స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సబ్స్టేషన్లు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించడం ఈ ప్రాంతంలో విద్యుత్ రంగానికి మహర్దశ అని అన్నారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన నియోజకవర్గంలో 132 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన >>2

## సార్వత్రిక కేన్సర్ పరీక్షల కార్యక్రమం

**విజయవాడ, అక్టోబర్ 8,ప్రభాతవార్తప్రతినిధి:** క్యాన్సర్, గుండె పోటు వలన దేశంలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా మరణాలు రోజు రోజుకూ పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. క్యాన్సర్, గుండె పోటు మహమ్మారిలకు కళ్లెం వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఇందులో భాగంగా క్యాన్సర్ వల్ల రాష్ట్రంలో ఏటా 40 వేలకు పైగా మరణాలు కారణం గుండె సంబంధిత సమస్యలు ఉంటాయన్నారు. ఈ జబ్బుల నివారణకు రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక క్యాన్సర్ పరీక్షలు, స్టెమి కార్యక్రమాల్ని ప్రారంభించినట్లు ఆయన " ఎక్స్" వేదికగా తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో ప్రతి ఏడాదీ 73 వేలకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతుండగా 40 వేలకు పైగా మృతి చెందుతున్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా 14 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమో దవుతుంటే 9లక్షల మంది మృత్యు బారిన పడుతున్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ చికిత్సకు రాష్ట్ర ప్రభుత్వం గత ఆర్థిక >>2

## ఫీజు రీయింబర్స్‌మెంట్ కళాశాల యాజమాన్యాల ఖాతాల్లోకి

### ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు అమలవుతున్న ఫీజు రీయిం బర్స్‌మెంటు పథకంకు సంబంధించి ఏపీ ప్రభుత్వం మార్పులు చేసింది. ఈ పథకం >>2

## 370 అధికరణం పునరుద్ధరణ ఏశక్తివల్లా కాదు



### కాంగ్రెస్, మిత్రపక్షాలు పాక్ అజెండాకు మద్దతిస్తున్నాయి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు 8:**జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణాన్ని ప్రపంచంలోని ఏశక్తికూడా పునరుద్ధరించలేదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షాలు పాకిస్థాన్ అజెండాకు మద్దతిస్తున్నాయని, వేర్పాటువాద భావజాలాన్ని రుద్దేప్రయత్నాలను కట్టడిచేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రచారాన్ని ప్రారంభించిన ప్రధాని ఎంవిఎపై ఘాటైన విమర్శలు విసిరారు. అగాఢీ తప్పిందని, వక్రదిశలో పోతోందని ఎద్దేవాచేసారు. నాయకత్వనమేలేని ఆగాడి అగాథంలోకి వెళ్లిపోతోందని విమర్శలు చేసారు. భారత రాజ్యాంగనుంచి జమ్ముకాశ్మీర్‌ను మినహాయించాలనే కాంగ్రెస్, ఇండియానకూటమి పార్టీలుచూస్తున్నాయని ఆరోపించారు. ప్రపంచంలోని ఏశక్తి కూడా 370వ అధికరణం పునరుద్ధరించలేవని ఆయన స్పష్టంచేసారు. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల పుణ్యమా అన్ని కులాల మధ్య చిచ్చుపెడుతోందని ఒక కులం పై మరో కులాన్ని రెచ్చగొడుతున్నాయని మండి పడ్డారు. ప్రజలు సమైక్యంగా నిలిచి పోరాడాలని, ఐక్యంగా ఉంటేనే భద్రత పెరుగుతుందని మోడీ గుర్తుచేసారు. మహారాష్ట్రలోని ధూలేలో తన మొట్ట మొదటి ఎన్నికల ర్యాలీని ప్రారంభించారు. ఈనెల 20వ తేదీ ఒకేరోజు పోలింగ్ జరిగే మహారాష్ట్ర ఎన్నికల్లో మళ్లీ మహాయుతి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. దళితులు, ఆదివాసిలను రెచ్చ గొట్టేందుకు ఇపుడు రాజ్యాంగపరిరక్షణ నినాదం తెరపైకి తెచ్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు పాకిస్థాన్ అజెండాను ఎట్టిపరిస్థితు ల్లోను ప్రోత్సహించకూడదని వేర్పాటువాదుల భాషను మానుకోవాలని ఆయన హితవుపలికారు. తనకు ప్రజలు ఆశీస్సులున్నంతకాలం ఈ అజెండా అమలుకురాబోదఅన్నారు. జమ్ముకాశ్మీర్‌లో కేవలంఅంబేడ్కర్ రాజ్యాంగమే చెల్లుబాటు >>2

## సరస్వతీ పవర్ కేసు: జగన్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ అధినేత జగన్ తమ కుటుంబ ఆస్తుల వ్యవహారంలో నేషనల్ కంపెనీ లా ట్రెబ్యునల్ (ఎన్సీ ఎల్టీ)లో దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిగింది. అనంతరం, ఎన్సీ ఎల్టీ విచారణను డిసెంబరు13కు వాయిదా వేసింది. ఈ పిటిషన్ లో ఆయన తన తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను ప్రతివాదులుగా పేర్కొనడం సంచలనం సృష్టించింది. తనకు సమాచారం అందించకుండా తల్లి, సోదరి షేర్లు బదిలీ చేసుకున్నారని జగన్ తన పిటిషన్‌లో ఆరోపించారు. షేర్ల బదిలీ ఫారాలు సమర్పించకుండానే తమ పేరిట మార్చుకున్నారని వివరించారు. జగన్, వైఎస్ భారతి, క్లాసిక్ రియాలిటీ పేరిట షేర్లు కొనసాగేలా ఆదేశాలుఇవ్వాలని తన పిటిషన్ లో కోరారు. 51.01శాతం షేర్లు యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా, ఎన్సీ ఎల్టీ ఈ పిటిషన్ పై >>2

## ఎమ్మెల్సీ రఘురాజుపై అనర్హత ఉత్తర్వులు రద్దు చేసిన హైకోర్టు

### న్యాయస్థానం సంచలన తీర్పు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** శాసన మండలి సభ్యులు రఘురాజు పై ఆ మండలి చైర్మన్ ఇచ్చిన అనర్హత ఉత్తర్వులను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ అంశం సంచలనంగా మారింది. ఈ కేసులో . రఘురాజు వాదనలు వినకుండానే మండలి ఛైర్మన్ నిర్ణయం తీసుకున్నారన్న హైకోర్టు వ్యాఖ్యానించింది. ఆయనపై మండలి ఛైర్మన్ వేసి అనర్హత వేటు ఉత్తర్వులు రద్దు చేసింది. మరో సారి ఈ విషయాన్ని పరిశీలించాలని మండలి ఛైర్మన్ దగ్గరకు ఈ వ్యవహారాన్ని పంపింది. అప్పటివరకు రఘురాజు ఎమ్మెల్సీ సభ్యత్వం కొనసాగిస్తున్నట్లు తెలిపింది. దీంతో నవంబర్ 28న విజయనగరం ఎమ్మెల్సీ ఉపఎన్నిక జరుగుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది 2021లో జరిగిన విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ తరపున ఇందుకూరి రఘురాజు ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024 ఎన్నికలకు ముందు రఘురాజు భార్య ఇందుకూరి సుధారాణి వైకాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరారు. దీంతో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని రఘురాజుపై వైకాంగ్రెస్ పార్టీ మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదుతో వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని ఇందుకూరి రఘురాజుకు నోటీసులు ఇచ్చారు మండలి ఛైర్మన్ అయితే ఆ తర్వాత రఘురాజు వివరణ ఇవ్వలే దంటూ ఆయనపై అనర్హత వేటు వేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో తన వివరణ తీసుకోకుం డానే అనర్హత వేటు వేశారంటూ రఘురాజు అప్పుడే ఏపీ హైకోర్టుకు వెళ్లారు. ఆయన పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉండగానే ఈసీ విజయనగరం ఎమ్మెల్సీ బైపోల్‌కు నోటిఫికేషన్ ఇచ్చింది. ఒక రోజు వ్యవధిలోనే హైకోర్టులో రఘురాజు పిటిషన్ విచారణకు వచ్చింది. మండలి ఛైర్మన్ ఇచ్చిన అనర్హత ఉత్తర్వులను కోర్టు రద్దు చేయడంతో కథ మళ్లీ మొదటికి వచ్చినట్లు అయింది. ఈ క్రమంలో ఈ శాసన మండలి స్థానానికి ఎన్నిక కోసం ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ ఇవ్వడం, వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ వేయడం జరిగింది. ఈ పరిస్థితుల్లో ఎన్నికల కమీషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనదే రాజకీయంగా చర్చ.

## విద్యార్థుల కోసం మరో కొత్త పథకం

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక కిట్‌లను పంపిణీ చేయనుంది. విద్యార్థుల కోసం మరో కొత్త స్కీంను తీసుకురానున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. దీని కోసం యేటా రూ.953.71కోట్లు వెచ్చించనున్నట్లు పేర్కొంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో వచ్చే విద్యాసంవత్సరం నుంచి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకాన్ని ప్రారంభించ నున్నట్లు వెల్లడించింది. ఈ పథకానికి సంబంధించి పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వ వాటా కింద రూ.175.03 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ.778.68 కోట్లు ఖర్చు చేసి విద్యార్థులకు కిట్‌లు అందజేయనుంది. ఈ పథకం ద్వారా ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లలో చదివే 35,94,774 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని అధికారులుతెలిపారు. **కిట్‌లో ఏముంటాయంటే** >>2

## అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడం లేదు



### బయట నుండే ప్రభుత్వాన్ని నిలదీస్తాం:జగన్

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడం లేదు, ప్రశ్నించే అవకాశం లేనప్పుడు బయట నుండే ప్రభుత్వాన్ని నిలదీస్తామని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వై కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలంటే మాట్లాడేందుకు కొంత సమయం కావాలని, ప్రతిపక్ష హోదా ఉంటేనే అటువంటి అవకాశం ఉంటుందని, లేనప్పుడు అక్కడకు వెళ్లి ఉపయోగంలేదన్నారు. అందువల్లే అసెంబ్లీ జరిగినంత కాలం తమ పార్టీ కార్యాలయం నుండే మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామని చెప్పారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో 91మంది మహిళలపై అత్యాచారాలు జరిగాయని, ఏడుగురు మహిళలు చనిపోయారని తెలిపారు. ఈ ఘటనలన్నిటిలోనూ టిడిపి కార్యకర్తలే ముద్దాయిలని చెప్పారు. అయినా పోలీసులు ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ సరిగ్గా అమలు చేయలేదని, వాటిని ప్రశ్నించిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలపై ఇష్టారాజ్యంగా కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. బెయిలబుల్ కేసుల్లోనూ రెండు నుండి మూడు రోజులు స్టేషన్లలో పెట్టి కొడుతున్నారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని తెలిపారు. వైసిపి కార్యకర్తల పట్ల చట్ట విరుద్ధంగా వ్యవహరించే పోలీసు అధికారులను వదిలిపెట్టబోమని, అవసరమైతే ప్రైవేటు కేసులు వేస్తామని తెలిపారు. రిటైరైనా, వేరే రాష్ట్రంలో ఉన్నా వారిని చట్టం ముందు నిల బెడతామని హెచ్చరించారు. జమిలి ఎన్నికలు జరిగినా, లేదా >>2

## పర్యాటకంలో అగ్రస్థానానికి..

### సాంకేతిక విప్లవానికి నాంది..

### ప్రతి ఇంటికి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఏర్పాటు: మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో అంతర్జాతీయంగా అత్యున్నత స్థాయిలో నిలిపేందు ప్రభుత్వ కీలక సంస్కరణలు, కార్యచరణ చేపట్టిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఎక్స్ వేదికగా మంత్రి కందుల ఈ విషయం వెల్లడించారు. ఈ పోస్టులో పలు అంశాలు తెలుపుతూ గత ప్రభుత్వ విధానాల వలన ఏపీలో పర్యాటక రంగం దెబ్బతిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా నిలిపేందుకు ఆయన అనేక విప్లవాత్మక చర్యలు తీసుకుంటున్నారన్నారు. సాంకేతికపరమైన విప్లవానికి నాంది పలికి, నిరంతరం సంస్కరణల అభిలాషి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ది గ్రేట్ విజనరీ ఆఫ్ ఇం డియాగా పేరు తెచ్చుకున్నారని మంత్రి కందుల దుర్గేష్. సాధారణంగా ముఖ్యమంత్రులు రాజకీయపరమైన ఆలోచనలే చేస్తారు..కానీ చంద్రబాబు రాజకీయాలకే పరిమితం కాకుండా అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్.. ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిపథంలో నడిపాలనే ఆలోచన చేసిదానికి అవసరమైనటువంటి సాంకేతికతను జోడించి, విప్లవం సృష్టించి తద్వారా ఈ రాష్ట్రాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉన్నటువంటి రాజకీయ ప్రముఖులు చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తే అది గృహావసరాలకు, పారిశ్రామికాభివృద్ధికి, వ్యవసాయాభివృద్ధికి ఉపయోగపడుతుందనే ఆలోచన చేశారు మన సీఎం. ఈ విధమైన సంస్కరణలతో ఈ ప్రాంతాన్ని మాత్రమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి తొలి నుంచి ప్రత్యేకమైన కృషి చేస్తున్నారు మన సీఎం చంద్రబాబు నాయుడు అని మంత్రి అన్నారు. రాజధాని ప్రాంతంలో ఇంతటి అద్భుతమైన కార్యక్రమం చేపట్టడం, ఇది ఇక్కడికే పరిమితం కాకుండా రాష్ట్రం మొత్తం మీద 18 ప్రాజెక్టులు, వీటిలో 5 ప్రారంభోత్సవాలు, మిగతా 13 శంకుస్థాపనలు, వెరసి రూ. 5,407కోట్ల అంచనా వ్యయంతోచేపట్టడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రగతి విషయంలో వస్తున్నటువంటి సరికొత్త మలుపు అని మనవి చేస్తున్నానని వెల్లడించారు. అధికారంలోకి వచ్చి 4 నెలలు మాత్రమే అయ్యింది. గత ప్రభు త్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లిపోతే సాహసోపేతమైన ముఖ్యమంత్రి కనుక. అదే >>2



శుక్రవారం అద్వానీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

## 370 అధికరణం పునరుద్ధరణ ఏశక్తివల్లా కాదు

>> అవు తుందని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో చేసిన మొదటితీర్మానం మరిపోకూడదని 370వ అధికరణం వెనక్కి తీసుకురావాలని తీర్మానించారని, బిజెపి ఎమ్మెల్యేలునిరసన తెలిపా రని గుర్తుచేసారు. నిరసన తెలిపినందుకుగాను వారిని బయటకు గెంటివేసారన్నారు. కులాలు మతాలను వేరుచేసి కాంగ్రెస్ పబ్బం గడుపుకుంటు న్నదని ఆయన దుయ్యబట్టారు. ఎస్సీ ఎస్టీ ఓబీసిలు సమైక్యంగా నిలిస్తే కాంగ్రెస్ రాజకీయాలకు కాలం చెల్లుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఎస్సీ ఎస్టీ ఓబీసిలను నిర్వీర్యంచేసేందుకే కుట్రలు చేస్తోందన్నారు. నెహ్రూ హయాంనుంచి కాంగ్రెస్; ఆయన కుటుంబం రిజర్వేషన్లను వ్యతిరేకించిందని, వారి నాలుగోతరం యువరాజ్ కూడా ఇపుడు కుల విభజనకే రెచ్చగొడుతున్నారన్నారు. సమిష్టిగా ఉంటే సురక్షితంగా ఉంటామని బిజెపి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాజకీయాలవల్లనే దేశవిభజనకు దారితీసిందని, ఇపుడు అదేపార్టీల రాజకీయాలను రెచ్చగొడుతున్నదన్నారు. ఇంతకంటే భారీ కుట్ర దేశంలో మరేదీ ఉండదన్నారు. ఎంవిఏ లోని పార్టీలకుడ్రైవర్ లేని, బ్రేకులేక్షెవని, ఎప్పుడు ఎక్కడ ఆగుతుందో తెలియదని అందుకే ఎవ్వరూ ముందుకురావడంలేదని ఆయన సమర్థరించారు. 2014లో తనను ఆశీర్వదించా రని, 15 ఏళ్ల దుష్పరిపాలనకు అంతం పలికారని, బిజెపి అనూహ్య విజయం సాధించిందని గుర్తుచేసారు.

## సునీతా విలియమ్స్ ఆరోగ్యం ఓకే

>> కేంద్రం నాసా స్పందించింది. సునీతా విలియమ్స్ సహా అంతరిక్ష కేంద్రంలో ఉన్న వ్యోమగాములంతా పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని తెలిపింది. వ్యోమగాములను ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలుజరుపుతున్నామని, ఫ్లైట్ సర్జన్లు పర్యవేక్షిస్తారని వెల్లడించింది. భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ బుష్ విల్మోర్ ఈ ఏడాది జూన్ ఐదున బోయింగ్ స్టార్‌లైన్ స్పేస్‌షిప్‌లో ఐఎస్‌ఎస్‌కి వెళ్లారు. ఆ తర్వాత స్టార్‌లైన్‌లో సాంకేతిక లోపం ఎదురయింది. దాంతో ఇద్దరు ఆస్ట్రోనాట్స్ తిరిగి భూమిపైకి చేరుకోవడంలో ఆలస్యమైంది. ఇద్దరు వ్యోమగాములను తిరిగిభూమిపైకి తీసుకువచ్చేందుకు నాసా ఏర్పాట్లుచేసింది. ఫిబ్రవరి 2025లో తిరిగి భూమికి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం స్పేస్ ఎక్స్‌కు చెందిన కార్గో వెర్షన్‌నుప్రయోగించింది. స్పేస్ ఎక్స్ నాసా 31వ కమర్షియల్ రీసప్లయి సర్వీసెస్ మిషన్‌గా పిలుస్తారు. ఈ రీసప్లయి మిషన్ కింద సౌరగాలి, రేడియేషన్, స్పేస్‌క్రాఫ్ట్ మెటీరియల్స్, అంతరిక్షంలో కోల్డ్ వెల్డింగ్‌పై పరిశోధనలు చేయబోతున్నారు.

## విచారణకు హాజరు కాలేను

>> కోర్టు హాలులో ప్రసంగించారు.సుప్రీం బార్ అసోసియేషన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అందరూ కలిసి ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో చంద్రచూడ్ పాల్గొని తన అనుభవాలను వివరించారు. సుప్రీం 51వ న్యాయమూర్తిగా చంద్రచూడ్ స్థానంలో జస్టిస్ సంజీవ్‌ఖన్నా ఈనెల 11వ తేదీనుంచి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈసందర్భంగా ఖన్నా మాట్లాడుతూ జస్టిస్ చంద్రచూడ్‌కు సమోసాలు అంటే ఎంతో ఇష్టమని, ఎప్పుడు సమావేశం జరిగినా వాటినే అందరికీ అందించేవారని అయితే తాను మాత్రం తినడం చూడలేదని అన్నారు. తన రెండేళ్లకాలంలో జస్టిస్ చంద్రచూడ్ కీలకమైన తీర్పులు వెలువరించారు. రాజ్యాంగధర్మాసనానికి నేతృత్వం వహించిన చంద్రచూడ్ 370వ అధికరణం రద్దుపై పిటిషన్లను విచారించి జమ్ముకాశ్మీర్ రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇచ్చారని అన్నారు. సెప్టెంబరు నెలాఖరుకల్లా ఎన్నికలు నిర్వ హించి తీరాలని కీలకమైన తీర్పు వెలువరించారు. అలాగే సాధ్యమైనంత సత్వరమే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదాను కూడా ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా స్వలింగ సంపర్కుల వివాహాలకు ప్రత్యేక వివాహచట్టం వీలుకాదని కొట్టివేసారు. అలాగే ఎల్జీబిటిక్యూ జాతిని మాత్రం అత్యంత హుందాగాను, వివక్షరహితంగా చూడాలని ఆయన కోరుకున్నారని న్యాయవాదులు, న్యాయమూర్తులు ప్రశంసించారు. అలాగే వివాదాస్పదమైన ఎన్నికల బాండ్ల పథకాన్ని ఆయన రద్దుచేసేనిర్ణయం ప్రకటించారని, రాజకీయ పార్టీలకు నిధులు అందచేతలో పారదర్శకత అవసరమని ఆయన నిర్దేశించారు. అంతేకాకుండా భారతీయ స్టేట్‌బ్యాంకు ఈ బాండ్ల వివరాలను బహిరంగపరచాలని ఆయన ఆదేశించారు. 2022 నవంబరు 9వ తేదీ బాధ్యతలు స్వీకరించిన చంద్రచూడ్‌కు సుప్రీంకోర్టు ఆవరణలో ఘనంగా వీడ్కోలు పలికారు.

## ప్రత్యేక విద్యుత్ సబ్‌స్టేషన్లు

>> మండలాలకు లోవోల్టేజీ సమస్యల ఇబ్బందులు తొలగుతాయన్నారు.అనంతరం రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్తు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెడనలో గన్నవరంలో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు వల్ల రైల్వే లైను విద్యుత్ సరఫరాకు, రాబోయే బందరు పోర్టు విద్యుత్ అవసరాలకు, భవిష్యత్తులో ఎయిర్ పోర్టు అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు.

## సార్వత్రిక కేన్సర్ పరీక్షల కార్యక్రమం

>> సంత్సరంలో రూ.680 కోట్లకు పైగా ఖర్చు చేసింది. ప్రబలుతున్న క్యాన్సర్ వ్యాధిని అరికట్టడానికి కూటమి ప్రభుత్వం నడుంకట్టింది. ఈ మహమ్మారిని అదుపు చేయడానికి ఉద్దేశించిన "సార్వత్రిక క్యాన్సర్ పరీక్షల కార్యక్రమాన్ని" రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించామన్నారు. ఇందులో భాగంగా క్యాన్సర్ మృతికి ప్రధాన కారకాలైన నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ పరీక్షల్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడతారు. 18 ఏళ్ళ దాటిన ప్రతి ఒక్కరూ ఈ పరీక్ష చేయించుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు (సిహెచ్‌వో), ఎఎన్ ఎంలు ప్రతి ఇంటికి వెళ్లి ఈ మూడు రకాల క్యాన్సర్ పరీక్షలు చేస్తారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ సహాయంతో క్యాన్సర్ పరీక్ష ఫలితాల్ని ప్రభుత్వ బోధనాసుపత్రులు మరియు యస్టీఆర్ వైద్యసేవలో భాగస్వాములైన ఆసుపత్రులకు పంపి అక్కడ చికిత్స పొందే ఏర్పాటు కలిగిస్తారు. గుండెపోటు వల్ల గుండె కండరాలకు జరిగే నష్టాన్ని తగ్గించి బాధితుల్ని రక్షించడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు. 238 స్పోక్స్ (సామాజిక, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు) మరియు 37 హబ్ ఆసుపత్రులు (11 ప్రభుత్వ సర్వజనాసుపత్రులు, 26 యస్టీఆర్ వైద్య సేవ ప్రైవేట్ ఆసుపత్రులు) ద్వారా ఈ కార్యక్రమం అమలుకానుంది. ఈ కార్యక్రమం అమలుకు కూడా ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. గుండె నొప్పి వచ్చిన వ్యక్తి ఆ సమాచారాన్ని స్పోక్ ఆసుపత్రికి తెలియజేస్తే అక్కడ ఉన్న వైద్యాధికారి వెంటనే ఇసిజి తీసి మొబైల్ యాప్ ద్వారా హబ్ ఆసుపత్రికి పరిస్థితిని తెలియజేస్తారు. హబ్ ఆసుపత్రిలో ఉండే హృద్రోగ నిపుణుడు నివేదికను పరిశీలించి, గుండెకు రక్త ప్రసరణ సరిగా జరిగేందుకు అవసరం మేరకు టెనెక్టిప్లేజ్ ఇంజక్షన్ చేయడంపై సలహా ఇస్తారు. ఈ ఇంజక్షన్ అనంతరం రోగి పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిన వెంటనే రోగిని తగు చికిత్స కోసం హబ్ ఆసుపత్రికి పంపడం జరుగుతుంది. ఎంతో కీలకమైన ఈ ఇంజక్షన్ ఖరీదు రూ.45,000. ఈ విధంగా గుండె నొప్పి సంకేతం అందిన వెంటనే బాధితుని గుండెకు రక్త సరఫరాలో అడ్డంకుల్ని తొలగించి చికిత్సకు వీలు కలిగించడం వల్ల ప్రాణ రక్షణ వీలవుతుందని తెలిపారు.

## పర్యాటకంలో అగ్రస్థానానికి..

>> విధంగా వారికి సహకరించేటువంటి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరూ కలిసి అద్భుతంగా ఇవాళ పెన్షన్లు, రైతులకు బకాయిలు, నిరుద్యోగులు కలలుకంటున్న మెగా డీఎస్సీ.. వీటన్నింటిని వేగవంతంగా ముందుకు తీసుకొచ్చి తద్వారా నేడు పేద వర్గాల మనస్సుల్లో, ముఖ్యంగా చిరునవ్వు తీసుకొస్తున్నారు..చంద్రబాబు మాటలు, చూపించే దారి మార్గదర్శకంగా ఉంటాయని మంత్రి దుర్గేష్ అన్నారు.. రాజధాని అమరావతిని సంపూర్ణంగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా, అత్యుత్తమ రాజధానిగా తయారు చేయడానికి ఆయన ఎంతో తపన పడుతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు 2019లో ప్రభుత్వం మారిన తర్వాత రాజధాని విషయంలో ప్రతిష్టంభన ఏర్పడిందని వివరించారు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం ఇది భగవంతుడు ఆశీర్వదించిన ప్రత్యేకమైన కార్యక్రమం అని మంత్రి తెలిపారు.. ఇలా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబుకు మనం బలం చేకూర్చాల్సిన అవసరం ఉందని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్ కళాశాల యాజమాన్యాల ఖాతాల్లోకి

>> కింద విద్యార్థుల చదువుకోసం అందే నగదును నేరుగా తల్లుల ఖాతాల్లో జమ అయ్యేలా గత ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే ఈ ఏడాది నుంచి తల్లుల ఖాతాల్లో కాకుండా కళాశాలల యాజమాన్య ఖాతాల్లోకే వేయాలని తాజాగా ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధివిధానలను త్వరలోనే ప్రకటించనుంది. 2014 -19 మధ్య హయాంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటును కళాశాలల యాజమాన్య ఖాతాల్లోకే జమ చేసేవారు. అయితే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తల్లుల ఖాతాల్లోకి వేసే విధానం అమలులోకి తెచ్చారు.దాంతో యాజమాన్యాలకు తల్లులు ఫీజులు జమచేసేవారు కాదు.దీంతో కొన్ని ఇంజినీరింగ్ కళాశాలలు బోర్డులు తిప్పేసేవి. విద్యార్థులను పరీక్షలకు అనుమతించమని బెదిరించినా చట్టరీత్యా ఆ అవకాశం లేకపోవడంతో ఫీజులు చెల్లింపు విషయంలో తల్లుల నుంచి స్పందన ఉండేది కాదు. దీంతో ఈ ఏడాది కుడా నేరుగా తల్లుల ఖాతాల్లోకే జమ అవుతుందనే కారణంగా కళాశాలల యాజమాన్యాలు నిర్దేశిత గడువుకు ఫీజుల్ని చెల్లించాల్సిందేనని విద్యార్థులపై ఒత్తిడి తీసుకు వచ్చారు. కొంతమంది ఫీజులు కట్టలేక పరీక్షలకు దూరం అవ్వవల్సిన పరిస్థితి నెలకొంది. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు కలిపి మొత్తం రూ.3,840 కోట్లు బకాయిలు ఉన్నాయి. దీంతో ఇందులో ఉన్న ఇబ్బందులను గ్రహించిన కూటమి ప్రభుత్వం విద్యార్థుల తల్లుల ఖాతాల్లో కాకుండా కళాశాలల యాజమాన్య ఖాతాల్లోనే ఫీజురీయింబర్స్‌మెంటు ఫీజు వేయాలని భావిస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం కింద అందే నగదును నేరుగా తల్లుల ఖాతాల్లో జమ అయ్యేలా గత ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే ఈ ఏడాది నుంచి తల్లుల ఖాతాల్లో కాకుండా కళాశాలల యాజమాన్య ఖాతాల్లోకే వేయాలని తాజాగా కూటమి సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధివిధానలను త్వరలోనే ప్రకటించనుంది. 2014-19 మధ్య హయాంలో ఉన్న చంద్ర బాబు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటును కళాశాలల యాజమాన్య ఖాతాల్లోకే జమ చేసేవారు.



శుక్రవారం అద్వానీ ఇంటికివెళ్లి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

## అద్వానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు 8:** రాజకీయ కురువృద్ధుడు బిజెపి లోహపురుష్‌గాపేరుగాంచిన మాజీ మంత్రి లాల్‌కృష్ణ అద్వానికి ప్రధానిమోడీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. శుక్రవారం అద్వాని 97వ పుట్టినరోజు జరుపుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారాన్ని ముగించుకుని ఢిల్లీకి వెళ్లిన ప్రధానిమోడీ నేరుగా అద్వాని నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి అగ్రనేతలంతా అద్వాని ఇంటికివెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. హర్యానా సీఎం నాయబ్‌సింగ్ సైని కూడా అద్వానికి శుభాకాంక్షలు తెలిపి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. బిజెపిలో అత్యంత సీనియర్ నాయకుడు అయిన అద్వాని 1927 నవంబరు 8న సింధ్‌ప్రాంతంలోని కరాచిపట్టణం లోని సంపన్న కుటుంబంలో జన్మించారు. 15 ఏళ్ల వయసులోనే ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరారు. దేశ విభజన సమయంలో భారత దేశానికి వలసవచ్చి దేశ రాజకీయాలలో అంకితం అయ్యారు. భారతీయ జనసంఘ్‌పార్టీలో చేరి అనతికాలం లోనే కీలకపదవులు పొందారు. 1967లో ఢిల్లీమున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్ అయ్యారు. 1977లో మురార్జీదేశాయ్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేసారు. 1980లో బిజెపి ఏర్పడిన తర్వాత దేశ రాజకీయాల్లో ప్రముఖ పాత్రపోషించారు. వాజ్‌పేయి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంలో కీలకమైన హోంశాఖను నిర్వహించారు. 2009 ఎన్నికలకు ముందే భారతీయజనతా పార్టీ ప్రధాని అభ్యర్థిగా ఆయన్ను ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 3న కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించింది. రాష్ట్రపతిభవనలో మార్చి 30న జరిగిన అవార్డుల ప్రధానోత్సవానికి వయో భారం అనారోగ్యం కారణంగా ఆయన రాలేకపోవడంతో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మార్చి 31వ తేదీ స్వయంగా అద్వాని ఇంటికివెళ్లి అవార్డును అందచేసారు.

## అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడం లేదు

>> మరో నాలుగేళ్ల తరువాత ఎన్నికలు జరిగినా వైసిపి అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరిపైనా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అవినీతి, మద్యం, ఇసుక, వరద సాయంలో అక్రమాలపై ప్రశ్నించిన వారందరిపై ఎఫ్ఐఆర్ కడుతున్నారని పేర్కొన్నారు. వారి పోస్టు వల్ల ముఖ్యమంత్రి అనుచరుల మనోభావాలు దెబ్బతిన్నాయని, అందువల్లే కేసు నమోదు చేశామని ఎఫ్ఐఆర్‌లోనూ పేర్కొన్నారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని తెలిపారు. కృష్ణా జిల్లాలో ఒకే ఊరిలో వంద మందికి నోటీసులు ఇచ్చారని, ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వ్యక్తి ఇంట్లో లేకపోతే బంధువులను తీసుకెళ్లి స్టేషన్లలో కూర్చోబెడుతున్నారని వివరించారు. తన భార్య కడప ఎస్పికి ఫోన్ చేసినట్లు ప్రచారం చేసి అతన్ని బదిలీ చేశారని, అదంతా అసత్యమని పేర్కొన్నారు.

**సరస్వతి భూములన్నీ పట్టాదారుల నుండి కొన్నవే:** పల్నాడులోని సరస్వతి సిమెంటు ఫ్యాక్టరీ భూములన్నీ పట్టాదారుల నుండి కొనుగోలు చేసినవేనని, ఆ విషయాన్ని తహశీల్దార్ కూడా ధ్రువీకరించారని, కోర్టు కూడా తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఓనమాలు తెలియని డిప్యూటీ సిఎం వాటిల్లోకి వెళ్లి హడావుడి చేయడం ఎంతవరకు కరెక్టు అని ప్రశ్నించారు. వైసిపి కార్యకర్తలపై కేసులు పెడితే వాటిని న్యాయ పరంగా ఎదుర్కొనేందుకు వైసిపి అండగా ఉంటుందని పేర్కొన్నారు. న్యాయ సహాయం కోసం ఫోన్ నెంబర్లను విడుదల చేశారు.

**కృష్ణా, గుంటూరు, గోదావరి గ్రాడ్యుయేట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం:** కృష్ణా గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ రెండుచోట్ల పోటీ చేయాలనుకున్నామని అందుకు తగిన అవకాశం లేకుండా వైసిపిలో క్రియాశీలకంగా ఉన్నవా రందరినీ అరెస్టులు చేసి జైళ్లలో పెడుతున్నారని, అందువల్లఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.

## జగన్ పిటిషన్‌పై విచారణ వాయిదా

>> నేడు విచారణ చేపట్టింది. వాదనల సందర్భంగా కౌంటర్ దాఖలు చేసేందుకు కొంత సమయం కావాలని విజయమ్మ, షర్మిల తరఫు న్యాయవాది ఎన్సీఎల్టీని కోరారు. సరస్వతీ పవర్ కంపెనీలో షేర్ల బదిలీపై జగన్ ఎన్సీఎలీలో ఇటీవల పిటిషన్ వేసారు.తనకు తెలియకుండా తల్లి,సోదరి అక్రమంగా షేర్లు బదిలీ చేసుకున్నారని పిటిషన్‌లో స్పష్టం చేసారు.విజయమ్మ, షర్మిల, జనార్దన్‌రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు. షేర్లు బదిలీఫారాలు,ఇతర డాక్యుమెంట్లు ఏమీ సమర్పించకుండానే తమన పేర్ల మీద కుమార్చుకున్నారని జగన్ ఫిటిషన్‌లో స్పష్టం చేసారు.జగన్,క్లాసిక్ రియాల్టీ షేర్లు కొనసాగేలా ఆదేశించాలని కోరారు.51,01శాతం షేర్లున యథావిధిగా కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.

## విద్యార్థుల కోసం మరో కొత్త పథకం

>>పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోటు బుక్స్, బెల్ట్, బూట్లు, బ్యాగ్, డిక్షనరీ, మూడు జతల యూని ఫాంలు **ఒక్కో కిట్‌కు ఎంత ఖర్చు:** సగటున ఒక్కో కిట్ కు రూ.1,858 ఖర్చు కానుంది. యూనిఫాం తయారీకి సంబంధించి 8వ తరగతి వరకు రూ.120, తొమ్మిది, పదో తరగతి విద్యార్థుల యూని ఫాంలకు రూ.240 చొప్పున ప్రభుత్వం కుట్టుకూలీ చెల్లించనుంది.

## వచ్చేసింది సీ-ప్లేన్

>> లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఉండేందుకు గాను జిల్లా సర్వోన్నతాదికారి రాజకుమారి గణియా అయా శాఖల అధికారులకు తగు సూచనలు చేయడం జరుగుతుంది.ఈక్రమంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేటి రోజు సి ప్లేయిన్‌లో శ్రీశైలంకు బోటింగ్ పాయింటు వద్దకు చేరుకోని అక్కడి నుండి రోడ్డు మార్గాన మల్లన్న దర్శనానికి రానున్న నేపథ్యాంలో గట్టి పోలిస్ భద్రతను కట్టుదిట్టం చేసారు.రోఫ్‌వే బోటింగు పాయింటు వద్ద నుండి ముఖ్యమంత్రి రోడ్డు మార్గంన కాన్వయ్ కూడా ట్రయల్ రన్ వేయడం జరిగింది.అదే విధంగా ఆలయంలో దర్శనంకు సంబందించిన ఏర్పాట్లపై కూడా దేవస్థానం ఇన్‌చార్జ్ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డితో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అదే విధంగా భద్రత పరమైన అంశాలకు సంబందించి నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా సియం పర్యటించే ప్రాంతాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయడం జరిగింది.ఇప్పటికే శ్రీశైలం అడవులన్నింటిని గ్రేహౌండ్ మరియు స్పెషల్ పార్టి బలగాలు జల్లేడ పట్టడం జరిగింది.కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతూ సంబందిత అధికారులకు దిశా నిర్ధేశం చేయడం జరుగుతుంది.శ్రీశైలంలో సుమారు 523 మంది పోలిస్ అధికారులు,సిబ్బందితో మరియు 10 స్పెషల్ పార్టి బృందాలు,04గ్రేహౌండ్స్ బృందాలతో భద్రతపరమైన ఏర్పాట్లు నిర్వహించడం జరిగింది.ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను వివిద సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్‌కు ఇన్స్‌పేక్టర్ సా ్థయి అధికారిని ఆపై డి.ఎస్.పి స్థాయి అధికారులను నియమించడం జరుగుతుంది.ఈక్రమంలోనే సియం పర్యటించే ప్రాంతాలలో 34 మంది బి.డి టీంల సహాయంతో డిఎప్ యండిలు హెచ్‌ఎఫ్‌యండిలు మరియు ఇతర పూర్తి పరికారాలతో క్షుణంగా తనీఖీలు నిర్వహించడం జరుగుతుంది.పాతళగంగ,శ్రీశైలం డ్యాం పరిసర ప్రాంతాల్లో 04గ్రేహౌండ్స్ మరియు 10 స్పేషల్ పార్టి బలగాలతో శ్రీశైలం అడవులన్నింటిని జల్లేడ పట్టడం జరిగింది.

## సీ-ప్లేన్‌ను నేడు ప్రారంభించనున్న సిఎం

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నీటిపై ఎగిరే విమానాలు ఏపీలో చక్కర్లు కొట్టబోతున్నాయి. నీళ్లలో వాలి.. ప్రయాణికులను ఎక్కించుకుని, రెక్కలు విప్పి రివ్వుమని విహరించనున్నాయి. విజయవాడ,శ్రీశైలం నడుమ సీ ప్లేన్‌ను ప్రభుత్వం నిర్వహిస్తుంది.శుక్రవారం ఇందుకు సంబంధించి ట్రైయిల్ రన్ విజయవంతమైంది.మొదట సీప్లేన్ విజయవాడ బయలు దేరింది.శ్రీశైలం జలాశయం నీటిలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అనంతరం శ్రీశైలం టూరిజం బోటింగ్ జట్టీ వద్దకు సీ ప్లైన్ చేరుకుంది. ఎస్డీఆర్ఎఫ్,పోలీసు,టూరిజం,ఎయిర్‌పోర్స్ అధికారుల సమక్షంలో ట్రయన్‌రన్ నిర్వహించారు. ఏపీ ప్రజలతోపాటు.. టూరిస్టులకు కొత్త అనుభూతిని ఇచ్చే ఈ సీ ప్లేన్స్‌ను సీఎం చంద్రబాబు ఈ నెల 9న ప్రారంభించబోతున్నారు. ఇందులో భాగంగా..నంద్యాల జిల్లా శ్రీశైలంలో పర్యటించనున్న సీఎం చంద్రబాబు నూతన సీప్లేన్స్ లాంచ్ చేయనున్నారు. విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలం పాతాళగంగ వరకు సీ ప్లేన్స్‌లో పర్యటిస్తారు.

### వారం - వర్జ్యం

తేది : 09-11-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
అష్టమి రా.10.45
శ్రవణం ఉ.11.47
వర్జ్యం : మ.3.39-5.12
దు.ఉ.6.17-7.51
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. మాటల చాతుర్యంతో ముందుకు సాగుతారు.

**వృషభం:** ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**సింహం:** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కన్య :** సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుతాయి. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**తుల :** చాకచక్యంగా మాట్లాడి ముందుకు సాగుతారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేసారు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఆర్థిక వ్యవహారాలలో లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన పనులకు శ్రీకారం చుడతారు.

**మకరం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు. రాజకీయ రంగాల వారికి యోగదాయకంగా వుంటాయి.

**మీనం :** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. బాకీలు వసూలవుతాయి. ఇంటా బయటా అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 08/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 399577
2nd Prize Rs.7000/- 24750
3rd Prize Rs.3500/-
02243 05527 05890 06529 08126
09767 23103 37559 76543 96143
4th Prize Rs.200/-
0690 1545 1623 1827 4618
5204 5286 5309 7889 8904
5th Prize Rs.100/-
0985 3850 4369 6030 6221
6273 6289 6321 8660 9054
6th Prize Rs.50/-
0116 1524 2872 4854 6026 7722
0129 1696 2885 4915 6050 7769
0267 1806 3084 4951 6054 7785
0293 1907 3347 5030 6122 8056
0425 1925 3476 5222 6302 8125
0498 2015 3560 5230 6452 8182
0627 2139 3589 5306 6482 8243
0680 2253 3644 5341 6524 8597
0701 2367 3673 5367 6595 8996
0716 2446 3807 5380 6613 9007
0951 2528 3868 5497 6706 9061
1022 2541 3887 5586 6742 9177
1230 2601 4095 5642 7038 9325
1247 2709 4332 5814 7297 9523
1398 2715 4352 5924 7355 9973
1443 2822 4357 5985 7511
1499 2856 4674 6021 7538

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 323014
2nd Prize Rs.7000/- 50022
3rd Prize Rs.3500/-
04223 15571 16580 29420 37990
38921 40686 51937 63711 93824
4th Prize Rs.200/-
0191 0393 1218 1843 2066
2221 3386 3673 7321 7512
5th Prize Rs.100/-
2604 3101 3616 4656 4787
4832 5134 5721 6607 8971
6th Prize Rs.50/-
0085 1589 3254 4752 6083 8097
0312 1708 3258 4758 6278 8275
0346 1786 3276 4895 6407 8761
0350 1861 3494 5367 6518 8819
0476 1941 3513 5455 6581 8907
0516 2061 3557 5524 6621 8969
0607 2239 3626 5555 6852 9254
0631 2318 3901 5623 7207 9265
0676 2393 4206 5654 7505 9313
0824 2538 4272 5667 7529 9542
1022 2586 4537 5745 7597 9665
1195 2605 4645 5787 7616 9687
1348 2623 4651 5795 7641 9843
1394 2728 4667 5811 7735 9891
1464 2800 4712 6028 7799 9951
1494 2959 4718 6043 7829
1548 3214 4737 6074 7988

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 941526
2nd Prize Rs.7000/- 77508
3rd Prize Rs.3500/-
25717 28068 28812 66569 70042
74127 75397 76136 76140 88524
4th Prize Rs.200/-
2151 2812 3625 4462 5069
6270 6500 7754 8283 8873
5th Prize Rs.100/-
2834 3774 4474 4999 5457
6709 8510 8931 9146 9519
6th Prize Rs.50/-
0073 1099 2640 4459 6365 7965
0109 1180 2806 4476 6394 8200
0169 1352 2808 4713 7039 8204
0241 1422 3029 4785 7164 8240
0246 1544 3067 4910 7198 8300
0302 1584 3076 5126 7224 8307
0330 1606 3095 5156 7241 8431
0342 1665 3143 5335 7316 8579
0370 2001 3340 5359 7355 9265
0414 2156 3354 5361 7454 9381
0463 2215 3464 5445 7546 9502
0470 2317 3961 5501 7571 9527
0707 2322 4131 5585 7594 9612
0835 2338 4166 5767 7664 9684
0861 2535 4197 5852 7712 9997
0984 2538 4225 5870 7798
1077 2555 4241 5923 7891

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 237822
2nd Prize Rs.7000/- 91940
3rd Prize Rs.3500/-
06940 24821 39920 41702 59723
61778 62710 70774 84542 87841
4th Prize Rs.200/-
0013 1147 1544 1841 3034
3626 4593 6449 7294 7433
5th Prize Rs.100/-
0327 0899 0997 1270 2667
5337 5974 6311 9847 9908
6th Prize Rs.50/-
0081 2172 3518 4806 6517 8728
0112 2327 3549 4869 6553 8742
0353 2331 3673 5034 6618 8845
0502 2339 3704 5173 6972 8870
0550 2418 3825 5535 7099 8888
0625 2596 3877 5621 7273 9113
0754 2614 3890 5694 7288 9169
1052 2652 3968 5828 7727 9403
1211 2670 4110 5844 8040 9481
1224 2894 4143 5891 8099 9781
1264 2949 4252 5895 8176 9784
1394 3050 4265 5933 8229 9864
1498 3060 4556 6102 8277 9869
1511 3206 4602 6188 8345 9969
1574 3370 4683 6218 8348 9986
1640 3393 4736 6413 8508
1780 3421 4760 6434 8559

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 925835
2nd Prize Rs.7000/- 75666
3rd Prize Rs.3500/-
16488 22104 36977 40068 40987
43860 50377 59297 71432 89369
4th Prize Rs.200/-
1155 1601 3707 3794 4094
4660 4973 7957 7989 9145
5th Prize Rs.100/-
0313 1003 1721 2683 4719
5415 5571 7096 8617 8946
6th Prize Rs.50/-
0009 2074 3419 4859 6724 8479
0079 2078 3494 5034 6748 8528
0103 2118 3552 5253 6952 8633
0115 2175 3572 5311 6981 8896
0121 2214 3788 5396 7008 8898
0379 2253 3915 5505 7410 9017
0440 2255 4082 5749 7493 9030
0461 2324 4234 5761 7707 9256
0470 2384 4346 5828 7731 9451
0550 2411 4371 5889 7807 9471
0768 2502 4473 6137 7847 9501
0966 2727 4553 6289 7940 9694
1134 2797 4655 6314 8248 9811
1556 2866 4669 6335 8325 9958
1584 3045 4670 6376 8338 9977
1608 3081 4678 6679 8385
1660 3345 4758 6690 8462

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 375149
2nd Prize Rs.7000/- 08596
3rd Prize Rs.3500/-
02589 08215 26383 28853 30798
44070 91801 94442 94497 98714
4th Prize Rs.200/-
0217 0649 2041 2177 2663
6054 6489 8019 9203 9829
5th Prize Rs.100/-
1067 1962 2205 2891 4391
5309 5789 5900 6992 9714
6th Prize Rs.50/-
0040 2134 3919 5796 6953 8448
0170 2170 3957 5816 7008 8580
0432 2236 4048 5908 7098 8666
0626 2252 4069 5951 7119 8691
0656 2300 4135 6038 7141 8705
0825 2336 4327 6084 7226 8728
0891 2548 4344 6302 7376 8734
0934 2655 4389 6308 7553 8981
0953 2736 4676 6400 7614 9052
0975 2791 4788 6573 7633 9081
1153 2873 4872 6585 7642 9103
1213 2899 4957 6632 7699 9477
1318 2920 4974 6707 8021 9867
1401 3182 5516 6728 8085 9912
1445 3474 5521 6810 8239 9991
1492 3523 5677 6823 8314
1865 3528 5786 6917 8398

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 578587
2nd Prize Rs.7000/- 25489
3rd Prize Rs.3500/-
27716 29812 31819 35969 37398
47517 65153 72344 90411 98464
4th Prize Rs.200/-
0076 1183 2866 3807 5051
5077 5215 5854 6765 8181
5th Prize Rs.100/-
0546 2393 3592 4420 5535
7200 8364 9250 9506 9960
6th Prize Rs.50/-
0004 1425 4031 5391 7455 8826
0270 1600 4059 5407 7607 8844
0397 1847 4091 5457 7847 8879
0589 2427 4295 5548 7970 8970
0670 2499 4408 5604 7971 8988
0731 2630 4419 5754 8116 8999
0833 2664 4470 6013 8234 9019
0868 2702 4494 6039 8236 9066
0883 2861 4531 6101 8245 9311
0955 2985 4532 6103 8335 9346
0968 3010 4578 6419 8396 9454
1028 3320 4636 6617 8421 9630
1029 3453 4904 6646 8440 9708
1082 3650 4982 6766 8586 9951
1181 3719 5029 6803 8600 9996
1382 3835 5223 7126 8669
1388 3908 5251 7255 8732

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 356560
2nd Prize Rs.7000/- 98654
3rd Prize Rs.3500/-
07181 18365 21942 32385 63287
67525 68438 72022 83199 98649
4th Prize Rs.200/-
0165 0342 2021 2253 2654
2958 3829 6044 6829 8337
5th Prize Rs.100/-
0229 1144 2490 2813 3871
5233 8030 8170 9050 9973
6th Prize Rs.50/-
0007 2275 4152 5786 6707 8991
0077 2359 4263 5795 6809 9032
0394 2505 4321 5840 6826 9276
0440 2522 4452 5874 7072 9368
0546 2562 4477 5973 7302 9385
0653 2994 4599 6004 7357 9386
0934 3059 4629 6011 7410 9407
0983 3073 4695 6049 7592 9446
1051 3113 5117 6074 7717 9461
1097 3410 5118 6236 8114 9519
1257 3910 5430 6272 8426 9565
1404 3983 5433 6366 8489 9623
1444 4018 5455 6400 8512 9805
1521 4042 5524 6488 8524 9927
1593 4067 5573 6499 8572 9993
2042 4074 5650 6691 8810
2086 4096 5690 6700 8814

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 711418
2nd Prize Rs.7000/- 40630
3rd Prize Rs.3500/-
00682 16303 37240 41462 48614
58824 59748 75579 85430 92883
4th Prize Rs.200/-
0485 1939 1996 2888 3962
6008 7780 8116 9614 9698
5th Prize Rs.100/-
0520 2534 3038 3343 4882
5492 6009 7225 9161 9799
6th Prize Rs.50/-
0081 1731 3819 5054 6649 9135
0198 1765 3851 5070 6667 9170
0257 1814 3876 5278 6826 9213
0297 1935 3879 5286 6864 9215
0364 2170 3886 5432 7008 9227
0471 2198 3948 5574 7040 9278
0495 2251 4030 5589 7623 9371
0633 2588 4041 5684 7668 9452
0709 2778 4077 5844 7671 9465
0727 3227 4289 5863 7765 9680
0729 3239 4458 6204 7960 9712
0793 3323 4774 6268 8108 9753
0876 3347 4837 6342 8140 9797
0917 3367 4848 6391 8224 9866
0927 3460 4898 6490 8395 9905
1273 3468 4947 6586 8748
1476 3531 5034 6615 8818

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 144745
2nd Prize Rs.7000/- 30471
3rd Prize Rs.3500/-
02392 02540 13727 43551 55587
62554 65613 83364 93130 98074
4th Prize Rs.200/-
0191 0718 1336 5630 5944
6362 7361 7427 7518 9885
5th Prize Rs.100/-
3872 4455 4522 5086 5702
5769 6057 6674 8536 8839
6th Prize Rs.50/-
0007 1700 3359 4700 5655 7952
0068 1714 3434 4787 5824 8057
0189 1749 3480 4882 5967 8284
0211 1817 3573 4890 5975 8319
0290 2000 3724 4895 6530 8356
0496 2235 3756 4900 6790 8419
0540 2340 3768 5024 6904 8509
0556 2372 3898 5105 6925 8731
0806 2468 3920 5140 6990 8825
1073 2628 4004 5159 7232 8851
1087 2685 4034 5166 7266 8875
1115 3001 4038 5212 7468 8893
1487 3007 4058 5226 7547 9668
1538 3008 4151 5470 7585 9883
1553 3027 4292 5513 7709 9984
1585 3054 4314 5521 7803
1592 3194 4679 5595 7830

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 685599
2nd Prize Rs.7000/- 15562
3rd Prize Rs.3500/-
18563 25742 31258 46629 57676
69234 75580 84516 94588 99967
4th Prize Rs.200/-
0223 1665 2118 3300 6144
7161 8025 8220 8650 9346
5th Prize Rs.100/-
0119 1840 3120 5712 5953
6868 7267 7751 7811 8395
6th Prize Rs.50/-
0427 1793 3696 4983 7080 8915
0431 1898 3806 5035 7141 8959
0482 1914 3877 5110 7195 9083
0568 1946 4138 5246 7214 9088
0675 2021 4188 5289 7456 9223
0697 2075 4315 5420 7506 9371
0747 2812 4356 5718 7672 9393
1067 2832 4488 5813 7728 9401
1240 2930 4528 5853 7749 9573
1305 3018 4572 5886 7816 9575
1317 3096 4598 6297 7955 9596
1500 3131 4609 6344 8079 9764
1515 3160 4642 6510 8132 9782
1599 3342 4699 6561 8364 9923
1740 3528 4730 6614 8507 9972
1749 3535 4850 6648 8558
1790 3600 4891 7001 8747

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 449623
2nd Prize Rs.7000/- 84125
3rd Prize Rs.3500/-
15786 16589 22915 38781 41085
53908 61123 78516 85291 92567
4th Prize Rs.200/-
0388 1319 1676 2088 2979
5303 6983 7885 8717 9950
5th Prize Rs.100/-
0107 1999 3421 4189 5979
7023 7060 7288 7406 8810
6th Prize Rs.50/-
0464 1516 2812 4145 6160 8000
0480 1699 3003 4171 6293 8096
0514 1708 3026 4341 6404 8286
0563 1768 3109 4362 6472 8296
0683 1956 3152 4518 6492 8607
0729 2055 3235 4673 6630 8642
0822 2079 3266 5143 6946 8714
0949 2142 3278 5192 6967 9014
1104 2153 3382 5285 7041 9041
1163 2192 3418 5361 7046 9115
1172 2272 3582 5488 7195 9331
1256 2325 3628 5580 7230 9563
1278 2339 3746 5608 7427 9635
1384 2374 3895 5633 7434 9764
1385 2414 3947 5751 7448 9830
1412 2494 3995 5861 7800
1432 2634 4085 6022 7922

# సహకార పరిశోధన, సృజనాత్మక, నూతన ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి పునాది

## - కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



విఐటి విశ్వవిద్యాలయంలో ఇన్నోవేషన్ నాలెడ్జ్ అక్విజిషన్ సమ్మిట్‌లో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**విజయవాడ,నవంబరు 8,ప్రభాత వార్తప్రతినిధి,** సహకార పరిశోధన, సృజనాత్మక, నూతన ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి పునాది పడుతుందని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖా మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రాజధాని అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఇన్నోవేషన్ నాలెడ్జ్ అక్విజిషన్ సమ్మిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇన్నోవేషన్ నాలెడ్జ్ అక్విజిషన్ సమ్మిట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇన్నోవేషన్ నాలెడ్జ్ అక్వి జిషన్ సమ్మిట్ పరిశ్రమ ప్రతినిధులు, అధ్యాపకులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ఒక్కటి చేసి అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. నిరంతర కృషితో ఏదైనా సాధించవచ్చుని, నూతన ఆవిష్కరణలతో ఔత్సాహిక పారిశ్రామికులు ముందుకు రావాలన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రతిభావంతులను గుర్తించి పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. విఐటి ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ.. విఐటి విశ్వవిద్యాలయంతో ఒప్పందాలు చేసుకుంటున్న 17 మంది పరిశ్రమల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధన, పేటెంట్ పబ్లికేషన్స్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరమన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకతను పెంపొందించటానికి విఐటి విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. పేటెంట్స్ పబ్లికేషన్స్‌లలో దేశంలోనే ప్రథమ స్థానంలో విఐటి నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో శంకర్ విశ్వనాథన్ (వైస్ ప్రెసిడెంట్,), డాక్టర్ శేఖర్ విశ్వనాథన్ (వైస్ ప్రెసిడెంట్,), వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డాక్టర్ అమిత్ చవాన్ (కన్వీనర్ వికాస్ 2024, డైరెక్టర్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, ఇంట్రప్రెన్యూర్‌షిప్ సెల్), విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు, విశ్వవిద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



### అండర్20 జూనియర్ ఏషియన్ గేమ్స్‌లో కాంస్యపతకం సాధించిన హిమతేజను అభినందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, నవంబర్, 07. ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా గూడూరు కు చెందిన వి. హిమాతేజ దుబాయిలో జరిగిన అండర్20 జూనియర్ ఏషియన్ గేమ్స్ లో 4100 మీటర్ల రిలే పోటీలలో కాంస్య పతకం సాధించాడు. విజయవాడ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి కాంస్య పతాకాన్ని మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. కాగా హిమతేజ 100 మీటర్ల పరుగుపందెంలోను 4100 మీటర్ల రిలే పోటీలలో అంతర్జాతీయంగా రెండు పతకాలు, జాతీయంగా 5 పతకాలు, రాష్ట్ర స్థాయిలో 9 పతకాలు సాధించారని తెలిపారు. దేశం తరపున పోటీల్లో పాల్గొంటున్న ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి తనకు అన్ని విధాల సహకారం అందించి క్రీడలలో రాణించేందుకు ప్రోత్సాహం కల్పించాలని మంత్రికి విన్నవించారు. మంత్రి మాట్లాడుతూ నూతన క్రీడ పాలసీ ద్వారా క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని వారికి భరోసా ఇచ్చారు.

# రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూలంగా మార్చండి

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతనంగా యం యస్ యం ఈల ఏర్పాటును పెంచే దిశగా సత్వర చర్యలు తీసుకోవాలని,యం యస్ యం ఈలపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సచివాలయంలో ఎం ఎస్ ఎం ఈ శాఖ పనితీరుపై మంత్రి శ్రీనివాస్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను సరళతరం చేసి మరిన్ని సంస్థలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న ఎం ఎస్ ఎం ఈ పథకాలన్నిటిని వినియోగించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఔత్సాహికులకు అనుకూలమైన వాతావరణాన్ని తయారుచేసి, పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు తగిన పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ఒక ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సత్వర చర్యలు ఉండాలని మంత్రి శ్రీనివాస్ సూచించారు. పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్ ఎం డి నందని సలారియా తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో యం యస్ యం ఈల సంఖ్య పెరగాలి యువతకు మరిన్ని ఉద్యోగాలు సాధించాలన్నారు.

## ఫర్నీచర్‌ను తీసుకు వెళ్లమనండి

### కోర్టులో వైఎస్సార్సీ పిటిషన్

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా క్యాంపు కార్యాలయం నిమిత్తం వినియోగించిన ఫర్నీచర్‌ను తీసుకెళ్లాలని జిఎడి అధికారులను కోరితే తీసుకెళ్లడం లేదంటూ హైకోర్టులో వైసిపి పిటిషన్ దాఖలు చేసింది. ఫర్నీచర్‌ను వెనక్కి తీసుకెళ్లాలన్న తమ వినతిపై సాధారణ పరిపాలనశాఖ స్పందించడం లేదంటూ వైసిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. నాటి సిఎం క్యాంపు కార్యాలయం ఇప్పుడు వైసిపి ఆఫీసుగా మారిందని వివరించారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ న్యాయస్థానం విచారించే అవకాశం ఉంది.

## ఏడుగురు పోలీసు అధికారులకు ఐపిఎస్ క్యాడర్

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పోలీస్ సర్వీస్‌కు చెందిన ఏడుగురు అధికారులను ఐపీఎస్‌లుగా కన్వర్డ్ చేస్తూ కేంద్ర హోంశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. నాన్ కేడర్ ఎస్పీలుగా ఉన్న బి.ఉమామహేశ్వరరావు, జె.రామమోహనరావు, ఎన్.శ్రీదేవిరావు, ఇ. జి. అశోక్ కుమార్, ఎ. రమాదేవిలను 2022 బ్యాచ్‌లో ఐపీఎస్‌లుగా, కేజీవీ సరిత, కె.చక్రవర్తిలను 2023 బ్యాచ్‌లో ఐపీఎస్‌లుగా కేంద్ర హోంశాఖ కన్వర్డ్ చేసింది. ఈ వీరు డీజీపీని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిరుమల సమాచారం

## వేదవిద్యార్థులకు అందుబాటులో ఉంటా

### - సమస్యలుంటే పరిష్కరించడానికి కృషి

### - టిటిడి నూతన ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో వేదాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, వేదవిద్యనభ్యసించే విద్యార్థులు సనాతన ధర్మాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత శుక్రవారం సాయంత్రం ఆయన ధర్మగిరిలోని వేదపాఠశాలను సందర్శించారు. ఇక్కడ వేదపాఠశాల ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని, ధర్మగిరి ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదనప్రసాద్ పాల్గొన్నారు. తొలిసారిగా వచ్చిన ఛైర్మన్ వేదవిద్యార్థులు వేదాశీర్వచనంతో స్వాగతం పలికారు. విద్యార్థులకు అందుబాటులో ఉంటానని, సమస్యలు ఉంటే తనదృష్టికి తెస్తే పరిష్కరిస్తానని అన్నారు.

## భక్తులకు సేవచేసే భాగ్యం దేవుడిచ్చిన వరం

### - బోర్డుసభ్యులుగా అయిదుగురు ప్రమాణం



**తిరుమల,నవంబర్ 8ప్రభాత వార్త ప్రతినిధి:** గోవిందా గోవింద నామస్మ రణతో ఏడు కొండలకు వస్తున్న భక్తులకు తమవంతుగా సేవచేసే భాగ్యం కలగడం తమపూర్వజన్మ సుకృతమని, దేవుని వరంగా భావిస్తున్నామని టిటిడి బోర్డుసభ్యులు తెలిపారు. నూతన టిటిడి బోర్డులో సభ్యులుగా డాక్టర్ పనబాకలక్ష్మి, వైద్యనాథన్‌కృష్ణమూర్తి, సౌరభ్‌బోరా, సదాశివరావు, జ్యోతులనెహ్రూ చేత శుక్రవారం ఉదయం ఆలయంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనాంతరం బోర్డు సభ్యులకు ,కుటుంబసభ్యులకు రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు,చిత్రపటాన్ని అందించారు.

## భక్తులకు లోటులేకుండా సౌకర్యాలు

### - వేకువజామున క్యూలైన్ల ఆకస్మిక తనిఖీల్లో అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు పెరిగిన భక్తుల రద్దీకి తోడు వర్షం కురవడం, చలిగాలులు వీస్తుండటంతో వెలుపల క్యూలైన్లలో భక్తుల సౌకర్యాలపై శుక్రవారం వేకువజామున అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆకస్మిక తనిఖీలు చేశారు. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లతో బాటు వెలుపల క్యూలైన్లలో గంటలతరబడి నిరీక్షిస్తున్న చలికి వణుకుతున్న భక్తులకు సౌకర్యాలు పై ఆరా తీశారు. చలిలో ఉంటున్న భక్తులకు నిరంతరాయంగా వేడి పాలు అందించాలని, వైద్యసదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వైకుంఠమ్ 2లో ఉన్న భక్తులకు వీలైనంత త్వరగా దర్శనం చేయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు అందుతున్న సేవలను స్వయంగా పరిశీలించారు. కాగా యాత్రికుల వసతి సముదాయం పిఎసి 5 జనవరిలోపు పూర్తిచేయాలన్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ఇఒలు హరీంద్రనాథ్, సిఇ సత్యనారాయణ ఉన్నారు.

# అసభ్య, అనుచిత పోస్టులు పెట్టిన 15 వేల మంది గుర్తింపు

## సోషల్ మీడియా యాక్టివిస్టులకు నోటీసులు జారీ చేసిన పోలీసులు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో అసభ్య పోస్టులను సీరియస్‌గా తీసుకోవాలని సర్కార్ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడుతున్న వారిని వదిలిపెట్టవద్దని పోలీసులకు సూచించింది. సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటుచేసింది. అడ్డగోలుగా పోస్టులు పెట్టిన వారిని అరెస్ట్ చేసేందుకు సైతం వెనుకాడొద్దని ప్రభుత్వం పోలీస్ డిపార్టుమెంట్‌కు సూచించింది. దీంతో.. పోలీస్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల మంది సోషల్ మీడియా యాక్టివిస్టలను గుర్తించి వారిలో పలువురికి సెక్షన్ 179 కింద నోటీసులు జారీ చేశారు. దేశం దాటిపోతున్న వారి కోసం లుక్ అవుట్ నోటీసులు సైతం జారీ చేయాలనుకుంటున్నారు. సోషల్ మీడియాలో పోస్టులపై సీఎం చంద్రబాబు సీరియస్‌గా ఉన్నారు. ప్రజాస్వామ్యం అంటూ ఆడబిడ్డలను తిడతారా? యజ్ఞంలా అభివృద్ధి చేస్తుంటే మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారు. అన్ని చట్టాలు పరిశీలిస్తాం. మహిళల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే ఖబడ్దార్. హద్దులు మీరి ప్రవర్తిస్తే ఊరుకునేది లేదు. గత ప్రభుత్వం చేసిన దరిద్ర పనులతో ఎక్కడిక్కడ గంజాయి వచ్చింది. నాలుగేళ్ల ఆడబిడ్డలపై అత్యాచారాలు చేస్తున్నారు... వాళ్లు మనుషులేనా.? కొవ్వెక్కి ప్రవర్తిస్తే తాట తీస్తా. పోలీసులు కూడా ఆలోచించుకుని పని చేసి నేరస్తులపై పైచేయి సాధించాలని సీం చంద్రబాబు "ఎక్స్" వేదిక స్పందించారు. పోస్టులు పెట్టడం భావవ్యక్తీకరణ అని మాట్లాడుతున్నారు. ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేయడం భావవ్యక్తీకరణా.? అసభ్యకరమైన, అశ్లీల పోస్టులు పెట్టడమా.? ఏ చట్టం మీకు అధికారం ఇచ్చింది? జడ్జి కుటుంబ సభ్యులపైనా పోస్టులు పెడితే చెప్పుకోలేని పరిస్థితి. ప్రజాచైతన్యం లేకుంటే దుర్మార్గులు చెప్పే మాటలు కొంతమంది కూడా నమ్ముతారు. నేరస్తులకు ఆడబిడ్డలంటే గౌరవం లేదు...ఆ పార్టీలో ఉండే అర్హత ఆడబిడ్డలకు ఉందా.? ఏ ఆడబిడ్డపైనా అసభ్యకరమైన పోస్టు పెట్టొద్దని కూటమి పార్టీల కేడర్ కు కూడా చెప్తున్నా. వైసీపీ వాళ్లకు ఎక్కడ వాత పెట్టాలో అక్కడ పెట్టి బుద్ధి చెప్తా. రాజకీయంగా మాట్లాడితే తప్పులేదు...వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడితే ఊరుకునేది లేదు. పద్ధతి ప్రకారం మేం చేసే రాజకీయాన్ని ఎదుర్కోలేక రౌడీలతో బెదిరిస్తే పరిణామాలు వేరేలా ఉంటాయి. దుర్మార్గుల నుండి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది, అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో పోలీసులు తీవ్రంగానే స్పందిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టిన వారిని,వాటిని ఫార్వర్డ్‌పై చేసిన వారిసైన కేసులు నమోదవుతున్నాయి.

## రాష్ట్రంలో పలువురు డిఎస్పీల బదలీ

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా 20 మంది డీఎస్పీలను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. 20 మంది పేర్లతో కూడిన బదిలీల ఉత్తర్వులు డీజీపీ ద్వారకా తిరుమల రావు పేరిట శుక్రవారం విడుదల య్యింది. బదిలీ అయిన ప్రాంతాల్లో తక్షణమే రిపోర్టు చేయాలని డీజీపీ ఆర్డర్ కాపీల్లో ఆదేశించారు. బదిలీలు అయిన డీఎస్పీలలో జి. సీతారామారావు, వీవీ అప్పారావు, ఎన్. కాళిదాస్, చిట్టిబాబు, బి.రామకృష్ణ, సురేశ్ కుమార్ రెడ్డి, ఏబీజీ తిలక్, రవి కిరణ్, మల్లిఖార్జున రావు, శ్రీనివాస రెడ్డి, ఎండీ.మొయిన్, కే సీహెచ్ రామా రావు, విజయశేఖర్, కొంపల్లి వెంకటేశ్వర రావు, కే. రసూల్ సాహెబ్, సీహెచ్ వి రామా రావు, షన్ను షేక్, ఎన్. సురేశ్ బాబు, వాసుదేవన్, డి.లక్ష్మణరావు ఉన్నారు.



పట్టణ ప్రణాళిక సంచాలకులు విద్యుల్లతను అభినందిస్తున్న దృశ్యం

## టౌన్ ప్లానింగ్ సిబ్బంది గృహ నిర్మాణాలకు సహాయం చేయాలి

### రాష్ట్ర పట్టణ ప్రణాళికా సంచాలకులు విద్యుల్లత

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్త** పట్టణ ప్రణాళికా సిబ్బంది,పట్టణ ప్రణాళిక ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రణాళికా బద్ధంగా గృహ నిర్మాణాలు చేపట్టడానికి సహాయం చేయాలని రాష్ట్ర పట్టణ ప్రణాళిక సంచాలకులు ఇర్‌జె విద్యుల్లత కోరారు. శుక్రవారం ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పట్టణ ప్రణాళికా సంభ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు,

ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్,కార్యదర్శి మోహన్‌బాబు,రాష్ట్ర పట్టణ ప్రణాళిక సంచాలకులు ఆర్‌జె విద్యుల్లత, అదనపు సంచాలకులు శ్రీనివాసులును, ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావును,రాష్ట్ర పట్టణ,గ్రామ సంచాలకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుల్లత మాట్లాడుతూ ప్రస్తుతం దేశ,రాష్ట్ర అభివృద్ధిలో పట్టణ ప్రణాళికా శాఖ ప్రముఖ పాత్ర పోషిస్తుందని,పట్టణ ప్రణాళిక మౌలిక సదుపాయాల కల్పనలో పట్టణాలు ,ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందటానికి భాధ్యతగా వ్యవహిస్తూ ఉందన్నారు. కార్యక్రమంలో టిపిఒ జోనల్ ప్రెసిడెంట్ వసీంబేగ్,టిపిఒ శైలజ,ట్రెజరర్ కృష్ణ,ప్లానింగ్ ఆఫీసర్ నాయుడు,పట్టణ ప్రణాళికాధికారులు పాల్గొన్నారు.

# నూతన ఏడుగంగమ్మల ఆలయ కుంభాభిషేకం

**శ్రీకాళహస్తి,నవంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఏడుగంగమ్మల నూతన ఆలయం కుంబాభిషేకం భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా హాజరై అమ్మవారికి పూజలు జరిపారు. పురాతన కాలం నాటి ఏడుగంగమ్మల ఆలయానికి గత పాలకమండలిలో ఛైర్మెన్‌గా ఉన్న అంజూరు తారక శ్రీనివాసులు నూతన ఆలయ నిర్మాణానికి రూ.40లక్షలు మంజూరు చేసారు. ఈ పనుల నిర్వహణకు సంబంధించిన టెండర్ల దరఖాస్తులు, పరిశీలన సుమారు నాలుగు నెలల పాటు వాయిదా పడింది. ఈ పనులను ఫిబ్రవరిలో ప్రారంభించారు. అయితే వచ్చే నెల (డిసెంబర్ 8న) శ్రీకాళహస్తి ఏడుగంగమ్మల జాతర నిర్వహించాల్సి ఉంది. ఈ జాతరను దేవస్థానం నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ ద్వారా యుద్ధ ప్రాతిపదికపై పనులు పూర్తి చేసారు.

**సంప్రదాయబద్ధంగా పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నూతనంగా నిర్మించిన ఏడుగంగమ్మల ఆలయ కుంబాభిషేకానికి సంబంధించి ఆలయ అర్చకులు తేదీ ఖరారు చేసారు. మూడు రోజుల పాటు స్థానిక ఆచారాల మేరకు కలశ స్థాపన,అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, కలశస్థాపన ఏర్పాటు చేసారు. ఇక్కడ ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి సారధ్యంలో హోమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి ఆలయంలో సంప్రదాయబద్ధంగా ఇక్కడి ఆచారాల మేరకు హోమాలుల నిర్వహించారు. మూడు రోజుల పాటు వేద మంత్రా లతో పునీతమైన కలశాలను ఉద్వాసన గావించారు. వేద పండితులు వేద మంత్రాలను చదువు తుండగా ఆలయం పై భాగంలో ఏర్పాటు చేసిన కలశాలకు అభిషేకించారు. తరువాత అమ్మవారి మూలవిరాట్టుకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి,చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్యయ్యల సారధ్యంలో భక్తి భావంతో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు బొజ్జల వెంటకసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి హాజరయ్యారు. కాగా మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ వైకాపా నేత అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. అమ్మవారి ఆలయం కుంబాభిషేకం కన్నుల పండువగా సాగింది. పూజలను ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్ గురుకుల్, వేదపండితులు మారుతీశర్మ, దక్షిణామూర్తి గొవింద శర్మ, మహేష్‌లు నిర్వహించారు. కాగా తెలుగుదేశం పార్టీ నాయకుల పట్టణ అధ్యక్షుడు జి.విజయ కుమార్‌నాయుడు, కంఠారమేష్, కాసరం రమేష్,ఖాదర్‌బాషా,షాకిర్ అలి, వాకచర్ల గుర్రప్పశెట్టి,సిద్దులయ్య,వజ్రం కిషోర్ పాల్గొన్నారు.



## రెండు, మూడు రోజుల్లో నామినేటెడ్ పోస్టులు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నామినేటెడ్ పోస్టుల జాబితా వెల్లడికి ముఖ్యమంత్రి చంద్రబాబు సన్నద్ధమవుతున్నారు.ఇప్పటికే ఆయన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతో సమావేశమయ్యారు.కూటమిలోని జనసేన,బిజెపి నేతల అభిప్రాయాలు తీసుకున్నారు.వారి ప్రతిపాదనలు పరిశీలిచి ఏయే పోస్టు వారికి ఇచ్చేది వివరించారు.ఇందుకు బిజెపి, జెఎస్పీ కుడా అంగీకరించినట్లు కీలక సమాచారం చంద్రబాకూటమి ప్రభుత్వం కీలక ప్రకటనకు సిద్ధమైంది. మూడు పార్టీల్లోని నేతలు నిరీక్షిస్తున్న నామి నేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ తుది దశకు చేరింది. రెండో విడత జాబితా పైన సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. పార్టీ ముఖ్యులతో సమావేశమయ్యారు. ఇప్పటికే పవన్ నుంచి రెండో జాబితా లో జనసేన నుంచి అవకాశం ఇచ్చే వారి పేర్లను సేకరించారు. బీజేపీ ముఖ్యుల పేర్లు ఖరారు అయినట్లు తెలుస్తోంది. దీంతో, ఒకటి రెండు రోజుల్లోనే రెండో జాబితా విడుదల కానుంది. టీడీపీ ముఖ్య నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఎన్నికల సమయంలో సీట్లు త్యాగం చేసిన వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. తొలి జాబితాలో పేర్ల ప్రకటన తరువాత కొందరు నేతలు తమకు అవకాశం ఇవ్వకపోవటం పైన కినుక వహించారు. దీంతో, పార్టీ కోసం పని చేసి నాటి అధికార పార్టీ వేధింపులు ఎదుర్కొని.. జైలుకు వెళ్లిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు. పార్టీ కోసం పోరాటం చేసి నష్టపోయిన వారికి పదవుల్లో తగిన గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించారు. సామాజిక సమతుల్యత పాటిస్తూ పలు సంఘాలకు కార్పోరేషన్లు .. డైరెక్టర్ల నియామకం పైన ప్రస్తుతం కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రెండో జాబితాలో దాదాపు 100 పోస్టుల వరకు ఉంటాయని భావిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో టీడీపీ లో పలువురు నేతలు పదవులు ఆశిస్తున్నారు. వారిలో ఎక్కువ మంది రాష్ట్ర స్థాయి పదవులు కోరుకుంటున్నారు. తొలి జాబితాల డైరెక్టర్ల పదవులు కేటాయించిన వారిలో కొందరు తమకు ఆ పదవులు అవసరం లేదని.. పార్టీలో పని చేస్తామని ప్రకటించారు. దీంతో, ఈ సారి జాబితాను అన్ని కోణాల్లోనూ ఆచి తూచి ఎంపిక చేస్తున్నారు. సీట్లు దక్కని సీనియర్లకు ఈ లిస్టులో అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సమయంలో అంత కంటే ముందుగానే ఈ జాబితా విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

## విజయవాడలో 10న భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవం

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల నాయి బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీన తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భగవాన్ ధన్వంతరి జయంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నాయకులు వణుకూరు సురేష్ , అవనిగడ్డ ఆంజనేయులు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి బి రామారావు అధ్యక్షతన జరిగే ఈ ఉత్సవంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి , కొల్లు రవీంద్ర , శ్రీమతి ఎస్ . సవిత లతోపాటుగా ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వారు తెలిపారు . అంతేకాకుండా పూర్వపు కృష్ణాజిల్లా శాసన సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వారు వివరించారు . భారతీయ వైద్యానికి మూలపురుషుడైన భగవన్ ధన్వంతరి జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని , ఇదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించాలని తాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ, ఎస్టీల రక్షణ కోసమే అట్రాసిటీ యాక్ట్ :కలెక్టర్ అంబేడ్కర్



**లక్కవరపుకోట (విజయనగరం జిల్లా) నవంబరు 8 ప్రభాతవార్త :** వివక్షత, వేధింపుల నుంచి రక్షణ పొందేందుకే ఎస్.సి, ఎస్.టి అత్యాచార నిరోధక చట్టాన్ని రూపొందించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నేర పరిధోధనా విభాగం (సీఐడీ) విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో మండలంలోని గోల్డ్‌స్టార్ జంక్షన్ వద్ద గల కళ్యాణ మండపంలో శుక్రవారం ఎస్.టి, ఎస్.టి అత్యాచార నిరోధక చట్టం 1989పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ అంబేడ్కర్ మాట్లాడుతూ ఈ చట్టంపై విస్తృతంగా అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు 35 ఏళ్ళ క్రితం ఈ చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ, దీనిపై చాలా మందికి ఇప్పటికీ అవగాహన లేదని ఆయన వాఖ్యానించారు. ఎస్.సి, ఎస్.టిల సంరక్షణ కోసం చేసిన ఈ చట్టాల పట్ల ఎంతో మందికి ప్రయోజనం చేకూరిందని చెప్పారు.

కొన్ని ఇతర చట్టాల మాదిరిగానే అప్పుడప్పుడు ఈ చట్టం కూడా సద్వినియోగం అవుతున్న సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

భారతరత్న బాబాసాహెబ్ అంబేడ్కర్ కులాన్ని వ్యతిరేకించలేదని, కుల తత్వాన్ని, అంటరాని తనాన్ని మాత్రమే ఆయన వ్యతిరేకించారని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ఎస్.సి, ఎస్.టిల రక్షణ కోసం రూపొందించిన ఈ చట్టంపై ఉన్న అపోహలను తొలగించాలని, దీనిని సక్రమంగా వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

వార్త

చేయకుండానే చేశాననేవాడు అధముడు, కొద్దిగా చేసి కొండంత చేశానని చెప్పేవాడు గర్వపోతు. ఎంతో చేసి కొంచెమే చేశానని చెప్పేవాడు సజ్జనుడు.

-ఆది శంకరాచార్యులు

# ఈ 'వెట్టి'కి విముక్తి ఇంకెప్పుడు?

**బ్రిటీష్ వారు ఆనాడు ఏమిచేయించారేమో కానీ కొందరు అధికారులు కానిస్టేబుళ్లతో చేయిస్తున్న పనులు వారి నోటి నుంచే వింటుంటే ఆవేదనే కాదు ఆందోళన కూడా కలుగుతుంది. కానిస్టేబుల్స్‌గా శిక్షణ ఇవ్వడానికి దాదాపు లక్షలాది రూపాయలకుపైగా వెచ్చిస్తున్నారు. నెలలపాటు ఆయుధాల వినియోగం, శాంతిభద్రతల పర్యవేక్షణ తదితర అంశాలపై పూర్తి తర్ఫీదునిస్తున్నారు. లక్షలు వెచ్చించి నెలలపాటు శిక్షణ ఇచ్చి సంఘ విద్రోహశక్తులు, అరాచక శక్తులపై తుపాకులు ఎక్కుపెట్టాల్సిన చేతులతో ఇసుక మోయించడం, గడ్డి పీకించడంలాంటి పనులు చేయించడం ఎంతవరకూ సమంజసమో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి.**

**దామెర్ల సాయిబాబ**

వెట్టిచాకిరీ ఎక్కడ ఏరూపంలో ఉన్నా పెకిలించి వేస్తామని పెద్దపెద్ద ప్రకటనలిచ్చే పాలకులు ప్రభుత్వ విభాగంలోనే దశాబ్దాల తరబడి కొనసాగుతున్న వెట్టిని నిర్మూలించలేకపోతున్నారంటే ఎవరికి చెప్పుకోవాలి?ఏమని చెప్పుకోవాలి? స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ పోలీస్‌శాఖలో వెట్టిచాకిరీ కొనసాగుతున్నదంటే ఆవేదన కలుగక తప్పదు. గత నెల చివరివారంలో టిఎస్పీ బెటాలియన్లకు చెందిన కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు రోడ్ల పైకి వచ్చారు. ఒకే రాష్ట్రం, ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ వరంగల్, అదిలాబాద్, మంచిర్యాల తదితర జిల్లాల్లో ప్రత్యేక పోలీస్ కానిస్టేబుళ్లు కూడా వేరుగా నిరసన కార్యక్రమంలో దిగారు. బెటాలియన్ కమాండెంట్ తమ కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మరికొందరు ప్రత్యేక కానిస్టేబుళ్లు రోడ్లెక్కారు. ఇష్టానుసారంగా డ్యూటీలు వేసి కుటుంబాలకు నెలలతరబడి దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. అసలు తాము పోలీసులమా? పనివాళ్లమా తెలియడంలేదని, వాగులోఇసుక, మిషన్ భగీరథ పైపులు తీసుకురావాలని కొందరు అధికారులు, గడ్డి శుభ్రం చేయాలని ఇంకొందరు ఇలా ఆదేశాలు జారీ చేస్తున్నారని వాపోయారు. తమకు కుటుంబాలను దూరం చేయవద్దని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న పోలీసు విధానాన్ని తెలంగాణలో అమలు చేయాలని అభ్యర్థిస్తూ బహిరంగంగానే ఒక కానిస్టేబుల్ కన్నీటితో ఉన్నతాధికారి కాళ్లపై పడివేడుకున్నాడు. ప్రత్యేక కానిస్టేబుళ్లే కాదు, సివిల్, ఎఆర్ తదితర విభాగాల్లో కొందరు కానిస్టేబుళ్లు, హోంగార్డులు పడుతున్న ఇక్కట్లు అన్నీఇన్నీకావు. బయటకు చెప్పుకో లేని పరిస్థితి. ఆనాటి బ్రిటిష్ పాలకులు ప్రవేశపెట్టిన ఆర్డర్లీ వ్యవస్థలో మగ్గిపోతున్న కానిస్టేబుల్స్ ఎందరో ఉన్నారు. గత యేడాది సెప్టెంబరులో ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న ఒక హోంగార్డు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా టిపిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హోంగార్డుల సమస్యలకు పరిష్కారచర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. వెట్టికి మారుపేరుగా కొనసాగుతున్న ఈ విష సంస్కృతిని కొందరు కానిస్టేబుల్స్ వారి కుటుంబాలు జీర్ణించుకోలేకపోతున్నారు. క్రమశిక్షణ పేరుతో నోటికి కుట్లువేసుకొంటున్నారు. మరొకపక్క చాలీచాలని జీతాలతో పనిభారంతో అవమానాలతో కృంగిపోతున్న హోంగార్డులు కూడా నిరసనలకు సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. గతంలో కూడా హోంగార్డులు రోడ్లెక్కిన సంఘటనలున్నాయి. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న పోలీస్ శాఖలో కానిస్టేబుళ్లు ప్రత్యక్ష ఆందోళనకు దిగారంటే వారు ఎంతటి మానసిక సంక్షోభానికి గురై ఉంటారోఊహించుకోవచ్చు. ఈ సంస్కృతి పోలీస్ శాఖలో ఇప్పటికిప్పుడు మొదలైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అప్పుడప్పుడూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు కమిటీలు వేయడం విచారణ చేయించడం, చర్యలు తీసుకుంటామని చెప్పడం ఈ విషసంస్కృతిని రద్దుచేస్తున్నట్లు ప్రకటించడం సర్వసాధారణమైపోయింది. ఆర్డర్లీ వ్యవస్థ అన్నా మరే పేరుతో పిలిచినా బ్రిటిష్ కాలం నుండి ఒక్క పోలీస్ శాఖలోనే కాదు మరికొన్నిశాఖల్లో కూడా ఈ దుస్సాంప్రదాయం కొనసాగుతున్నది. ఎన్నోసార్లు పాలకుల దృష్టికి వచ్చింది. 1979లో ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దుచేస్తూ సెప్టెంబరు 19వ తేదీన (జి.ఒ.నెం.612) ఉత్తర్వులు జారీ చేసారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సేటరీ అలవెన్సు కింద అదనంగా కొంత డబ్బు ప్రభుత్వం చెల్లించే విధంగా నిబంధనలు రూపొందించారు. తాత్కాలికంగా రెండుమూడు నెలలపాటు ఆ వ్యవస్థ ఆగిపోయినా ఆతర్వాత యధాతథంగా కొనసాగింది. కొందరు అధికారులైతే అదనంగా మంజూరు చేసిన అలవెన్సు తీసుకుంటూనే ఆర్డర్లీని ఉపయోగించుకోవడం కూడా ప్రారంభించారు. దీనితో అటు డబ్బు పోతున్నది, ఇటు ఆ వ్యవస్థను నియంత్రించలేకపోవడంతో 1988 అక్టోబరు 31న కాంపెన్సేటరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీచేసారు. ఆ అలవెన్సును నిలిపివేయడంతో ఆర్డర్లీలను నియమించుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీనితో వ్యవస్థ విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఎన్నిసార్లు పాలకులు పదేపదే హెచ్చరించినా ఆర్డర్లీ వ్యవస్థను మాత్రం రూపుమాపలేకపోయారు. గతంలో అంతగా చదువుకున్నవారు ఈ పోలీస్ కానిస్టేబుల్ వ్యవస్థకు రావడానికి ఇష్టపడేవారు కాదు. కానీ ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి మరో జీవనాధారంలేక ఇదే పదివేలు అనుకుంటూ హోంగార్డు ఉద్యోగాలకు కూడా డిగ్రీ చదివినవారే కాదు పోస్టుగ్రాడ్యుయేషన్ చదివిన వారు కూడా వస్తున్నారు. అలాంటి వారితో ఇలాంటి పనులు చేయించడం ఎంతవరకూ సమంజసమో ఒక్కసారి ఆలోచించాలి. బ్రిటిష్‌వారు ఆనాడు ఏమిచేయించారో ఏమో కానీ కొందరు అధికారులు కానిస్టేబుళ్ల తో చేయిస్తున్న పనులు వారినోటి నుంచే వింటుంటే ఆవేదనే కాదు ఆందోళన కూడా కలుగుతుంది. కానిస్టేబుల్స్‌గా శిక్షణ ఇవ్వడానికి లక్షలాది రూపాయలకుపైగా వెచ్చిస్తున్నారు. నెలలపాటు ఆయుధాల వినియోగం శాంతిభద్రతల పర్యవేక్షణ తదితర అంశాలపై పూర్తి తర్ఫీదునిస్తున్నారు. లక్షలు వెచ్చించి నెలలపాటు శిక్షణ ఇచ్చి సంఘ విద్రోహశక్తులు, అరాచక శక్తులపై తుపాకులు ఎక్కుపెట్టాల్సిన చేతులతో ఇసుక మోయించడం, గడ్డి పీకించడంలాంటి పనులు చేయించడం ఎంతవరకూ సమంజసమో ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించాలి. అంతచదువు చదివి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నవారు ఆత్మాభిమానం చంపుకుని ఇలాంటి పనులు చేయాల్సిరావడంతో వారు పడుతున్న మనోవేదన అంతా ఇంతా కాదు. పై అధికారులను చూసి సిఐ,ఎస్‌ఐలు లాంటి కిందిస్థాయి అధికారులు కూడా కానిస్టేబుళ్లు, హోంగార్డులతో ఇంటిపనులు చేయిస్తున్నారు. అధికారులందరూ ఇలాగే ఉన్నారని చెప్పడంలేదు. కుటుంబ సభ్యులు మాదిరిగా చూసుకుంటున్న అధికారులు కూడా లేకపోలేదు.కానీ అటువంటి అధికారుల సంఖ్య తక్కువే. అంగరక్షకుల వ్యవస్థ కూడా అలాగే తయారవుతున్నదేమోననిపిస్తున్నది. పోలీస్ ప్రతిష్టను మరింత దిగజారుస్తున్నదేమోనన్న ఆవేదన కలుగుతున్నది. కొందరు అంగరక్షకులు తాముచేయాల్సిన విధులను పక్కనపెట్టి, కాఫీ, టీలు అందించే సేవకులుగా మారిపోయారు. నాయకుల వ్యక్తిగత పనులకు పరిమితం అవుతున్నారు. నాయకులకు కూడా గన్‌మెన్ పెట్టుకోవడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది.కొన్నిచోట్ల గన్‌మెన్‌ల రక్షణలోనే చతుర్ముఖ పారాయణం కూడా జరుగుతున్నట్లు సమాచారం.అసలు ఈ గన్‌మెన్‌లను మూడునెలలకోసారి మార్చాలన్న నిబంధనలున్నా ఏళ్ల తరబడి ఒకేచోట పాతుకుపోతున్నారు. కొందరు గన్‌మెన్‌లకు శిక్షణ లేకపోవడంతో తుపాకీ పేల్చడం కూడా మరిచిపోయుంటారేమోననిపిస్తున్నది. ఒక సిఐనో, డిఎస్పీనో చివరికి ఎస్పీనో బదిలీ చేయించగలుగుతారేమోకానీ గన్‌మెన్‌ను ఆ నాయకుడి నుంచి బదిలీ చేయడం అంత సులభం కాదు. కొందరు గన్‌మెన్‌లు పైరవీకారులుగా మారిపోయారనే ఆరోపణలను కొట్టివేయలేం. ఆ నాయకుడితో పనులుంటే గన్‌మెన్ ద్వారా సంప్రదించే ఒరవడి పెరిగిపోతుండడం కూడా ఆందోళన కలిగిస్తున్నది. గన్‌మెన్‌ల వ్యవస్థపైకూడా సమగ్రమైన అధ్యయనం చేయించి అవసరమున్న చోట భద్రత కల్పించాలి. నిబంధనల ప్రకారం ఎంతటి వారినైనా మారుస్తుండాలి. నాయకుల రక్షణకు అంగరక్షకులను నియమించే విషయంలో నాయకుల అభీష్టం మేరకు కాకుండా నిబంధనలమేరకు జరగాలి. అయితే గన్‌మెన్ చేస్తున్నది వెట్టిచాకిరీ కింద జమ కట్టకపోయినా బయటకు కనిపించేది అలాగే ఉంది.అయితే వారు ఇష్టపడి చేస్తుండొచ్చు.కానీ అది పోలీస్ ప్రతిష్టను మంటగలుపుతున్నది. ఇకపోతే పోలీస్ శాఖలోనే కాదు ఇతర ప్రభుత్వ విభాగాల్లో కూడా ఈ ఆర్డర్లీ వ్యవస్థ ఏదోఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నది. కొందరుఐఎఎస్ అధికారులు అటవీశాఖ అధికారులు, ఎక్సైజ్ అధికారుల్లో కూడా ఈ జాడ్యం పెద్దఎత్తునే ఉన్నది. ఇంజి నీరింగ్ విభాగంలో ఉన్నతాధికారుల ఇళ్లల్లో ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుని ఇంటి పని, వంటపని సేవలందిం చేవారు కూడా ఉన్నారు. ఈ ఆర్డర్లీ అనే పేరు అన్నిశాఖల్లో లేకపోయినా ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉంది. దీన్ని కూకటివేళ్లతో ఎత్తివేయాలి. వారు సాటి మానవులే అన్న విషయాన్ని ఎప్పుడూ విస్మరించ రాదు. అందరిలాగే వారికి ఆత్మ గౌరవం ఉంటుంది.దానికి భంగం కలగకుండా కాపాడుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం. ●

ఒక్క మాట

# పౌష్టికాహారలేమిలో భారతావని

మానవ వికాసానికే కాదు, రోగాలబారిన పడకుండా ఉండడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే ఆహారమే ఔషధంగా ఉండాలని ఎందరో పెద్దలు ఎంతోకాలం క్రితం సెలవిచ్చారు. ఆరోగ్యవంతమైన బలమైన ఉత్పాదక శక్తినిచ్చే ఆహారం మానవులకే కాదు దేశ ప్రగతికి కూడా అత్యంత కీలకమనే విషయం అందరికి తెలిసిందే. కానీ దేశవ్యాప్తంగా డెబ్బైశాతంపైగా జనాభా ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారు. దాదాపు పదిహేను శాతం మంది ప్రజలు భారత్‌లో పౌష్టికాహారలోపంతో బాధపడుతున్నారని ఇటీవల ఆహార వ్యవసాయ సంస్థ ఒక నివేదికలో స్పష్టం చేసింది. అందుకే దేశంలో కోట్లాది మంది కేవలం పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. ఐదు సంవత్సరాల్లోపు పిల్లలు దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలోఆరేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపు మరణిస్తున్నారని ఎన్నో అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టినవారికి ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలక పెద్దలే. తల్లీబిడ్డకు పౌష్టికాహారం అందివ్వలేకపోవడం కూడా పాలకుల బాధ్యతారాహిత్యం కిందకే వస్తుంది. పర్యవేక్షణలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసినా నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతుంది. ఈ పథకం కింద అందాల్సిన పౌష్టికాహారం పశువుల దాణాగా మారి ప్రైవేట్ డైయిరీలకు చేరుతుందనే ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పౌష్టికాహారలోపం పెచ్చరిల్లిపోతుందనే చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య ప్రపంచవ్యాప్తంగా ఎనభైకోట్లకు పైగా ఉందని అంచనా. 2014తో పోలిస్తే ముప్ఫైశాతం అధికం. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషక ఆహార సమస్య అధికంగా ఉంది. 2019-20 మధ్య కాలంలో ముప్ఫైశాతం, భారత్‌లో పదహారు శాతం, పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ప్రపంచంలో పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిస్తున్నది. భారత్‌లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ఉద్యోగులు నిరంతరం కృషిచేస్తున్నారు.1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆనాటి కేంద్రప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసిడిసి) ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన,పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పథకంలాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి కొనసాగిస్తున్నారు. పౌష్టికాహారలోపాన్ని అధిగమించేందు కు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తున్నారు.స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు పౌష్టికాహార లోపాన్ని తుడిచిపెట్టేందుకు ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో లెక్కలకే అందవు. అయినా భారత్‌లో పౌష్టికాహారలోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. భారత్ 121దేశాల్లో 107వ స్థానంలో ఉందని రెండేళ్లక్రితం ప్రపంచ ఆకలి సూచీలో వెల్లడయింది. ఈ పౌష్టికాహారలోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్ఫైశాతానికిపైగా వయసుకు తగినఎత్తుకు పెరగడంలేదు.మరో పంతొమ్మిది శాతం ఎత్తుకు తగినబరువు ఉండడంలేదు. ముప్ఫైరెండు శాతం పిల్లల ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం,గుజరాత్,తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగాఉన్నాయి.ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్లలోపు ఉన్న మహిళల్లో దాదాపు యాభైఏడు శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు.ఎనభైశాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరత ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు ప్రధానిప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు మూడువేల మూడువందల యాభై నాలుగు కోట్లవ్యయంతో ప్రత్యేక పథకం తేవాలని ఒడిశా ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది.మరికొన్నిరాష్ట్రాలుకూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు అన్నిసక్రమంగా ఉన్నా సంతృప్తి కల్పించే విధంగాకనిపిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలా వరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి.దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. ఆహారోత్పత్తులు, దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నా అందరికి రెండుపూటల ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. సమగ్రశిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటినుంచోహెచ్చరిస్తూనేఉన్నది. ఇవి పాలకులకు తెలియందికాదు.ఇలాంటి పరిస్థితుల్లో కొత్తపథకాల గురించి ఆలోచించకపోయినా ఉన్న పథకాల్లోని లోపాలను సరిదిద్ది పర్యవేక్షణ పటిష్టం చేస్తే కొంతవరకైనా లక్ష్యానికి చేరుకోగలుగుతాం.



విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్దఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించే వాడు మూర్ఖుడు.

డబ్ల్యు ఎమర్సన్



అంధుని చేతికి ఆసరాగా ఊతకర్ర ఎంత అవసరమో ఆపదలో ఉన్న వారికి ధైర్యం అంత అవసరం.

రామకృష్ణ పరమహంస

# లీగల్ లిటరసీని పెంపొందించుకోలేమా!

**బి.మధుపాళి**

భారత దేశవ్యాప్తంగా బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చేసిన లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆక్ట్ 1987 తీసుకురావడం జరిగింది. ఈ చట్టం 09 నవంబర్ 1995 నుంచి అమలులోకి రావడంతో ఆరోజు ప్రత్యేకతను గుర్తించిన ప్రభుత్వం ప్రతి యేటా 09 నవంబర్‌న జాతీయ న్యాయ సేవల దినం లేదా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ చట్టం ద్వారా జాతీయ స్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ లేదా జాతీయ న్యాయ సేవల అథారిటీ,రాష్ట్ర స్థాయిలో హైకోర్టు ప్రధానన్యాయమూర్తి నాయకత్వంలో రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ(స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)', జిల్లా స్థాయిలోజిల్లా న్యాయ సేవల అథారిటీ(డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)' ఆయా ప్రాంతాల బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తూనే అవగాహన కార్యక్రమాలను నిర్వహించుట జరుగుతున్నది. న్యాయ దేవత, చట్టం ముందు అందరూ సమానమే.ఉన్నవారికి ఒకన్యాయం, లేని వారికి మరో న్యాయం అందుకున్న అకాలమిది. చేసే వారికి తగు శిక్షలు తక్షణమే పడాలి. న్యాయం కావాలని కోర్టులో కేసులు పట్టడం చాలా ఖర్చుతో కూడుకున్న అంశం అని మనందరికీ తెలుసు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కలేదని నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా న్యాయం అందించడం, న్యాయ సంబంధ అవగాహనలు నిర్వహించడం, మైనారిటీ/ఎస్‌సి/ఎస్టీ/మహిళలు/పిల్లలు/మానవ అక్రమ రవాణా విషయలలో చిక్కిన వారికి ఉచితంగా న్యాయ



సేవలు లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా అందించడం జరుగుతోంది. న్యాయ హక్కుల పట్ల సరైన అవగాహన లేని సమాజంలో మనం ఉన్నాం. పేదలకు సైతం న్యాయమైన హక్కులు అనుభవించే అవకాశం ఇవ్వడమే న్యాయ సేవల అథారిటీ లక్ష్యంగా తీసుకోబడింది. క్షేత్రస్థాయిలో లోక్ అదాలత్‌లను నిర్వహిస్తూ, సమస్యలకు పరిష్కారాలు అక్కడికక్కడే అందించే ప్రయత్నాలు ఈ అథారిటీల ద్వారాజరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా సుప్రీం కోర్టు స్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైకోర్టుల పరిధిలో 39 హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 37 స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 673 డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలు, 2465 తాలూకా స్థాయి లీగల్ సర్వీసెస్ అథారిటీలు ఉచిత న్యాయ సేవలను బలహీన వర్గాలకు అందిస్తున్నాయి. లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా ఉచిత న్యాయ సేవలు, లీగల్ రైట్స్ పట్ల అవగాహనలు, న్యాయన్ని వేగంగా అందించడం, పేదలకు న్యాయ సేవలు అందుబాటులోకి రావడం, కోర్టుమెట్లు ఎక్కకుండానే న్యాయం పొందగలగడం, లోక్ అదాలత్‌లను నిర్వహించి సత్వరమే కేసులను పరిష్కరించడం లాంటి మహత్తర కార్యాలనున్యాయ సేవల అథారిటీలు నిర్వహిస్తున్నాయి. ఆర్థికంగా చితికిన బడుగుల చెంతకు న్యాయ సేవలు ఉచితంగా అందించబడాలి. చట్టం ముందు తరతమ భేదాలు ఉండకూడదు. కోర్టుల్లోకి చేరి దశాబ్దాలుగా కోర్టుల్లో కేసులు పొడిగించబడి కుటుంబాలు చితికి పోకూడదు. న్యాయం అందడానికి సమయం పట్టకూడదు. ఆలస్యంగా న్యాయం అందినా అది అన్యాయమే అవుతుందని గమనించి ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న లీగల్ సర్వీసెస్ అథారిటీలను ఆశ్రయించి సత్వర న్యాయం పొందాలని ఆశిద్దాం,కోర్టు మెట్లెక్కని రోజులు రావాలి. ●

# ప్రజావాక్కు



## హడలెత్తిస్తున్న మైనర్ల డ్రైవింగ్

ఈ మధ్య కాలంలో స్కూల్ పిల్లలు, మైనారిటీ తీరని ఇంటర్మీడియట్ చదివే పిల్లలు సైతం ఎస్. యూవీ వంటి అత్యంత వేగవంతమైన బైకులు, కార్లు నడుపుతున్నారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల పట్ల ఎలాంటి అవగాహన లేని పిల్లలు వాహనాలు తీసుకుని రోడ్డు ఎక్కితే చాలా నష్టం జరుగుతుంది. ఈనష్టంతో ఆ పిల్లల కుటుంబాలే కాకుండా సమాజంకూడా ఆ నష్టాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. తల్లిదండ్రులు,పెద్దలు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి.ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు.అలాగే మోటారు వాహనచట్టాలకు రవాణా శాఖ గట్టి పదునుపెట్టాలి. ముఖ్యంగా మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 199ఏను సమర్థంగా అమలు చేసేలా అన్ని జిల్లాల ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం అధికారులకు దిశానిర్దేశంచేస్తే మునుముందు మైనర్ల డ్రైవింగ్‌ను అరికట్టేందుకు వీలు అవుతుంది.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## బంగారం ధరను నియంత్రించాలి

**బంగారం** ధర రోజు రోజు కూ పైకి ఎగబ్రాకుతోందే కాని కిందకు దిగనంటోంది.గ్రాము ధరఎనిమిది వేల రూపాయలు దాటిపోయింది. రాబోయే సంక్రాంతి నాటికి పదివేలకు చేరుకుంటుందని అంటున్నారు.బీద,మధ్యతరగతి కుటుంబాల వారికి ఈ పసిడి అందని ద్రాక్షే అవుతుందేమో. కనీసం వివాహాలలో ముఖ్యమైన తాళిబొట్టు కూడా చేయించలేని దుస్తితి దాపురిస్తుందా?మన దేశంలో నున్న బంగారం మన భూభాగాన్నంతా తాపడం చేసేంత ఉన్నదట. మరెందుకు ఇంతగా దీని విలువ కొండలా పెరిగిపోతోంది? బహుశా ఈ పసిడి ముద్దలన్నీ కొందరిధనికుల భండాగారాల్లో నిక్షిప్తమై ఉన్నాయి!బంగారంధరను నియంత్రించే ఆలోచన చేయాలి.

-ఎన్. రామలక్ష్మి, సికిందరాబాద్

## సాంకేతిక దూర విద్య

**ఇటీవల** ఏపి రాష్ట్రప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ ఐటీఐ, పాలిటెక్నిక్ కోర్సులను ప్రముఖ ప్రభుత్వ పాల్‌టెక్నిక్‌లో ప్రైవేటుగావిద్యబోధనకు నిర్ణయించడంసముచితం. ఇదే విధంగా కొన్నిప్రముఖ కోర్సులను కూడా విశ్వవిద్యాలయాల్లో సాయంత్రం బోధన ఉండేట్లు ఏర్పాటుకు ప్రయత్నిస్తే ఉదయం ప్రైవేటు విధులు చేసే నిరుద్యోగులకు వారవుతారు. కేటాయించడం ద్వారా సాధ్యమవుతుంది.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి!

**రాష్ట్ర** ఉన్నత విద్యామండలిలో రికార్డులు మాయమైనట్లు తాజాగా పత్రికల్లో వార్తలు వచ్చాయి.రాష్ట్రంలో అధికారం మారిన నేపథ్యంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులు దగ్ధం చేశారు. కేసులు నమోదు చేసినా బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు! ఇలాంటి సందర్భాల్లో అప్పుడు పనిచేసిన అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది.ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టి సారించి తప్పు చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి. బిల్లులు లేకుండా లక్షల రూపాయలు డ్రా చేసుకుని రికార్డులు మాయం చేస్తే ప్రభుత్వం ఉదాసీనంగా ఉండకూడదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## సద్వినియోగం చేసుకోవాలి

**హైదరాబాద్** నగరంలో ప్రస్తుతంనాంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లు ఉన్న సంగతి తెలిసిందే. కొత్తగా నగర శివార్లలోని చర్లపల్లి వద్ద రూ.415 కోట్ల పెట్టుబడితో కేంద్రం కొత్త రైల్వే టెర్మినల్ నిర్మించింది. సికింద్రాబాద్, కాచిగూడ, హైదరాబాద్ స్టేషన్లపై పెరుగుతున్న రైళ్ల సంఖ్యను, ప్రయాణికుల రద్దీని నియంత్రించడానికి దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను ప్రత్యామ్నాయ ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేసింది. త్వరలో ప్రారంభం కానున్న ఈ రైల్వే స్టేషన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకొని రైలు ప్రయాణాన్ని మరింత ఆనందమయంగా చేసుకోవాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## కులగణన ఇలా చేయాలి

**ఒకప్పుడు** సమాజంలో వ్యక్తుల వృత్తుల ఆధారంగా చేసుకుని జీవించేవారు.అలాజీవించేవారిని ఆ కులస్తులుగా పేర్కొనేవారు. ప్రస్తుతం కాలం మారింది. పల్లెల్లో పట్టణాలలో విద్యా వ్యవస్థ పెంపొంది కుల వృత్తులు క్షీణించాయి. చదువుకుని ఉద్యోగం చేసుకుంటున్నా వారి తరువాత తరం వారు కూడా చదువుకుని ఉద్యోగ వ్యాపారాలలో స్థిరపడుతున్నారు. కేవలం కొందరు మాత్రమే ఇంకా కులవృత్తులు చేసుకుని జీవిస్తున్నారు. మరి అటువంటి తరుణంలో ఏ విధంగా కులగణన చేస్తారు. కుల వృత్తుల ఆధారంగా కులాలు పుట్టాయి. ఇప్పుడు కుల మతాలకు అతీతంగా నేడు అందరూ అన్ని రకాల వృత్తి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.కావునా ప్రభుత్వంకేవలం కులవృత్తులు చేస్తున్నవారిని గుర్తించివారికి తగిన ప్రోత్సాహాన్ని అందివ్వాలి.


-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

# 'సంగీత కళానిధి' కళాప్రపూర్ణుడు ఫిడేలు నాయుడు



**యనమండ్ర వేంకట కృష్ణయ్య**

పద్దెనిమిది వందల తొంభై మూడులో బెంగుళూరులో ఫిడేలు నాయుడుగారు ఒక జ్యోతి ఆవిర్భవించి మానవ గంధర్వుడుగా జన్మించాడు. బాల్యం విద్యాభ్యాసం ఇత్యాది విషయాలు కూడా ఆ వ్యక్తి విషయంలో చాలా సామాన్యం గా ఉన్నట్లు చరిత్ర ధృవీకరించింది.కానీ ఆవ్యక్తి ఒక నివురు గప్పిన నిప్పు అప్పుడు. సూర్యుడై ప్రతాపం చూపినాడు,చంద్రుడై అమృతాన్ని పంచిపెట్టినాడు. ఆ వామనుడే ద్వారం వెంకటస్వామినాయుడు గారు. వీరితండ్రి, తాతగారు వృత్తిరీత్యా మిలిటరీ వృత్తిలో ఉన్నప్పటికీ వాయులీన విద్వాంసులు, రామభక్తి, సంగీతాసక్తి కలిగినవారు. అటు వంటి కుటుంబములో జన్మించిన నాయుడుగారికి ఖచ్చితమైన లయ జ్ఞానము, గతితప్పని క్రమశిక్షణ జన్మతః సంక్రమించాయి. అయన ఒకటవ ఫారం చదువుతున్న రోజులలో కొన్నిసంఘటనలు జరిగాయి. దృష్టి లోపంవల్ల క్లాసులో బ్లాక్ బోర్డు మీద వ్రాసినది చూసి చదవలేక పోయినందుకు ఆయనను ఉపాధ్యాయుడు కఠినంగా శిక్షించారు. నాయుడుగారు ఆ విషయాన్ని అమ్మగారి దగ్గర మొరపెట్టుకొన్నారు. అదివిన్న తాతగారు బడిమాన్పిస్తే అన్నవెంకటకృష్ణయ్య ఇంటివద్ద సంగీత పాఠాలుచెప్పడం మొదలుపెట్టారు. తండ్రి గారితో పాటు చిన్నప్పటినుంచీ భజన పాటలుపాడుతూ, అన్నగారి ఫిడేలువాద్యం ఆసక్తితో వింటూ సంగీతంలో అభిరుచి పెంచుకున్న నాయుడుగారు ప్రాథమిక శిక్షణ ప్రమేయం లేకుండానే అద్వితీయమైన కఠోర సాధనతో కృషిని మొదలుపెట్టారు. దీపావళి నాడు పుట్టిన నాయుడుగారు తమ విద్యను దేదీప్యమానంగా ప్రకాశింపచేసుకొని, తమ కంటికీ ఇంటికీ వెలుగు తెచ్చి వారుకూడా వెలుగులోనికి వచ్చారు.యుక్త వయస్సులో ఉన్న నాయుడుగారు సుమారు 1914 సంవత్సరం ప్రాంతంలో విశాఖపట్నంలో ఒక కార్యక్రమములో శ్రావ్యమైన వాయులీన కచేరీ చేస్తుంటే వారి సంగీత వైదుష్యాన్ని మెచ్చుకొని మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు అనే రసజ్ఞుడు, కవి ఒక బంగారపు ఉంగ రాన్ని నాయుడుగారి వేలికి తొడుగుతూ "ఫిడేలు నాయుడు" అని నామకరణంచేశారు. నాటి నుండి ఆ పేరు చరిత్రలో స్థిరంగా ఉండిపోయింది. పాశ్చాత్యులతో పాటు వారిసంగీతం కూడా మన దేశంలో ప్రవేశించింది. వారిబ్యాండు మెట్లూ,జంత్రవాద్యాలూ మన సంగీత వేత్తలని ఆకర్షించా యి. కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరైన ముత్తు స్వామి దీక్షితులవారు ఇంగ్లీష్ నొట్లులతో కృతులు రచిస్తే వారి సోదరుడు బాలుస్వామి దీక్షితులవారు ప్రప్రథమంగా మన సంగీతానికి ఫిడేలు వాయిద్యాన్ని ఉపయోగించారు. నాటినుండి నేటిదాకా శాస్త్రీయ సంగీతంలో ఎందరెందరు ఆ ఫిడేలు వాయిద్యాన్ని చేతపట్టినా భారతదేశమంతటికి ఒకే ఒక్కరికి' ఫిడేలు నాయుడు గారు' అనే పేరు లభించడటం ఆంధ్రులకు గర్వ కారణం.తాను నేర్చి, ఏర్పరచుకొన్న బాణీ



ఫిడేలు నాయుడుగారు

సుస్థిరమయ్యేటందుకు ప్రతీరోజు సుమారు ఏడు గంటల పాటు పదకొండు సంవత్సరాలు కఠోరమైన క్రమశిక్షణ, దీక్షతో గతి తప్పకుండా సాధకం చేసి ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసుడుగా కచేరీలు చేస్తుండేవారు. వంశపారంపర్యంగా వచ్చిన మిలిటరీ మనస్తత్వపు లక్షణాలు కావలసిన మానసిక ధైర్యాన్ని, పట్టుదలను ఇచ్చాయి. అప్పటికి దక్షిణ దేశంలో సంగీత కళాశాలలు లేవు.విద్యలకు నిలయమైన విజయనగరంలో 1919లో ప్రప్రథమ సంగీతకళాశాలను మహారాజా వారు స్థాపించి 'హరికథా పితామహ' శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు మొదటిప్రిన్సి పాల్‌గా నియమించారు. అప్పటికే నాయుడుగారు చాలాప్రాంతములలో తమ వాయులీన్ విద్యను ప్రదర్శించిశ్రోతల మన్ననలు పొందుతూ ఉన్నారు. అయినప్పటికీ సంగీత కళాశాలలో చేరి మరింత ఉన్నత విద్యను అభ్యసించాలనేది వారి అభిలాష.కళాశాల ప్రారంభోత్సవం నాడు మహారాజావారి, నారాయణదాసు ఇతర ప్రముఖుల సమక్షంలో నాయుడుగారు కచేరి చేయడంతోపాటు రాజావారి కోటలో కూడా రెండు మూడు కచ్చేరీలుచేసి తన కళను ప్రదర్శించారు. వీరిప్రతిభను గుర్తించిన రాజావారు, దాసుగారు నాయుడు గారిని విద్యార్థిగా గాక నేరుగా వయోలిన్ అధ్యాపకులుగా నియమించారు. నారాయణదాసుగారు ప్రిన్సిపాల్‌గా పదవీవిరమణచేసిన అనంతరం ప్రధానాచార్యుడుగా బాధ్యతలు చేపట్టి మరోపద్దెనిమిది సంవత్సరములు వారి సేవలను అందించారు. వయోలిన్ వాయిద్యం కూడా టైపు,షార్ట్‌హ్యాండ్ లాంటిదని వారి అభిప్రాయం. నాలుగు రోజులుమానేస్తే ఆ రెండూ స్వాధీనంలో ఉండవు అందుకే నిత్యసాధన అనేవారు.ఒకానొక సందర్భంలో అన్న వెంకట కృష్ణయ్య తమ్ముడిని అమృత్సర్‌లో ఉన్న ప్రఖ్యాత నేత్ర వైద్యుని వద్దకు తీసుకువెళ్లాలని తలపెట్టారు. కానీ నాయుడుగారు దానికి అంగీకరించలేదు. కారణమేమని ప్రశ్నించగా "సంగీతానికి మనోనేత్రం అవసరం.బాహ్యనేత్రాలు నాకు లేకపోవడం నుంచి నా మనోనేత్రాన్ని నేను వికసించేటట్లుగా చేసుకోగలిగాను.నా సంగీతం కూడా పరిపక్వ దశకువస్తోంది. మన సంగీతం ఏకత్వాన్ని సూచిస్తుంది. అందుకే ఇది ఏకస్వర సంగీతం.దీనికి తప్పస్సు అవసరం. కన్నులు ఉండడంవల్ల చూపులు బుద్ధికి చంచల్యాన్నికలిగిస్తాయి. ఏ వైద్యుడైన నాకిప్పుడు కన్నులు ప్రసాదిస్తే నా మనోనేత్రం భగ్నమైనా సంగీతానికి ముప్పురావచ్చు. అందుచేత నా సంగీతంకోసం నేనునా బాహ్యనేత్రాలను సమర్పించుకో దలచుకున్నాను" అని అన్నారు నాయుడుగారు.ఆంధ్ర, తమిళ,కన్నడ సంగీత ప్రియులను ఒక్కటిగా కలిపినకర్ణాటక సంగీతంలాగ కన్నడనాడులో పుట్టి,తెలుగునాట మనుగడగడిపి, తమిళ నాడులో స్థిరపడి సుమారు అర్ధశతాబ్దిపాటు సంగీత ప్రియు లకు వయోలిన్ వాదనలో వరప్రసాదిత నిపుణతో, అందచందాల పరిశీలనతో అపాకృతం, అనిర్వచనీయం అయిన ఆత్మానందం చేకూర్చి అనేకానేకబిరుదులూ, అఖండ సన్మానాలు పొందిన నాయుడుగారు 1964 నవంబర్ 25వతేదీన తుదిశ్వాస వీడి వైకుంఠనాథుని ఒడికి చేరుకున్న సంగీత ప్రియ హృదయాలలో సదాచిరస్మరణీయుడు. మహోన్నత వ్యక్తికి జాతిఏమిస్తే ఋణం తీర్చుకోగలదు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఇంకా వెలువడని రెండు రాష్ట్రాల ఫలితాలు

## అరిజోనా, నెవడా ఫలితాలతో ఆధిక్యతలు మారే అవకాశం





**వాషింగ్టన్, నవంబరు 8:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రెండు రాష్ట్రాలు తప్ప అన్నింటి ఫలితాలు తెలిశాయి. అరిజోనా, నెవడాలో మాత్రం ఇంకా తుది ప్రకటన వెలువడలేదు. ఇక్కడ కూడా ట్రంప్ స్పష్టమైన ఆధిక్యం చాటుకొన్నా ఇంకా చిక్కుముడి మాత్రం వీడటం లేదు. నెవడాలో ఆరు ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి. ఇక్కడ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత రిపబ్లికన్ల గాలి వీస్తోంది. అరిజోనాలో 11 ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి. ఇది గత రెండు ఎన్నికల్లో విభిన్న ఫలితాలను ఇచ్చింది. నెవడాలో 94 శాతం ఓట్ల కౌంటింగ్ పూర్తయింది. వీటిల్లో 51 శాతం రిపబ్లికన్లకు వచ్చాయి. ఇక కమలా హారిస్‌కు ఇక్కడ 47.2శాతం ఓట్లు లభించాయి. అరిజోనాలో 70 శాతం లెక్కింపులో ట్రంప్‌నకు 52.3, కమలకు 46.8 శాతం ఓట్లు వచ్చాయి.

**కౌంటింగ్‌లో జాప్యం ఎందుకు?:** ఇక్కడ ఫలితాలు వెలువడేందుకు ఇంకా మరికొన్ని రోజులు పట్టొచ్చని అమెరికా మీడియా వర్గాలు వెల్లడించాయి. అరిజోనాలో చాలామంది మెయిల్ బ్యాలట్ ద్వారా ఓట్లు వేశారని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. వీటి కౌంటింగ్‌కు ఎంత లేదన్నా 10 నుంచి 13 రోజుల సమయం పడుతుందని అధికారులు చెప్పారు. 2020లో ఇక్కడ 90శాతం ఓటర్లు ముందుగానే మెయిల్ బ్యాలట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొన్నారు. దీంతో తమకు అందిన వెంటనే అధికారులు వాటిని లెక్కించినా ఫలితాలు మాత్రం పోలింగ్ సమయం ముగిసిన గంట తర్వాత వరకు వెల్లడించలేదు. ఇక ఓటింగ్ రోజు వచ్చిన వాటిని వెంటనే లెక్కించడానికి వీల్లేదు. పోలింగ్ ముగిసేవరకు ఆగాల్సిందే.

ఇక నెవడా విషయానికి వస్తే ఇక్కడ పోస్టల్ బ్యాలట్లు కౌంటింగ్ కేంద్రాలకు చేరడానికి కనీసం ఈ నెల 9 వరకు సమయం పడుతుంది. దీనికి తోడు ఓటర్లు పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ నెల 12 వరకు తుది గడువు ఉందని టైమ్స్ పత్రిక పేర్కొంది. ఇక్కడ కౌంటింగ్ ప్రక్రియ కూడా చాలా నెమ్మదిగా జరుగుతుంది. 2020లో ఎన్నికలు పూర్తయిన ఐదు రోజుల తర్వాత కానీ ఫలితాలను వెల్లడించలేదు. ఇక్కడ మెయిల్ బ్యాలెట్లను 12వ తేదీ కంటే ముందు లెక్కించడానికి కౌంటీలకు అనుమతి ఉంది.

అమెరికా ఎన్నికల్లో విజయం సాధించడానికి 270 ఓట్లు అవసరం. ట్రంప్ ఇప్పటికే 295 సాధించారు. కమల పక్షాన 226 ఓట్లు వచ్చాయి. దీంతో ట్రంప్ విజేతగా ఇప్పటికే అమెరికా మీడియా ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో ఫలితాలు కేవలం ఆధిక్యం మాత్రమే మార్చగలవు. అంతేకానీ తుది ఫలితాన్ని ప్రభావితం చేయలేవు.



భారత్ మాకు సహజ భాగస్వామి..

# గొప్ప దేశం

## మరోసారి రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు

**మాస్కో, నవంబరు 8:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌పై మరోసారి ప్రశంసలు కురిపించారు. తమ దేశానికి భారత్ సహజ భాగస్వామి అని పేర్కొన్నారు. భారత్–రష్యాల మధ్య సంబంధాలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ మేరకు సోచిలోని వాల్దాయిలో జరిగిన విలేకరుల సమావేశంలో వ్యాఖ్యానించినట్లు అక్కడి అధికారిక వార్తా సంస్థలు వెల్లడించాయి. 'భారత్ ఓ గొప్ప దేశం. ఆ దేశంతో మా సంబంధాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నాం. పెద్ద ఆర్థిక వ్యవస్థలతో ఆర్థికవృద్ధిలో అగ్రగామిగా ఉంది. యేడాదికి 7.4 శాతం వృద్ధి రేటు నమోదు చేస్తుంది. మా సంబంధాలు ఎక్కడ, ఎంత వేగంతా అభివృద్ధి చెందుతాయనేది నేటి వాస్తవాలపై ఆధారపడి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలతో అత్యంత వేగంగా వృద్ధి చెందడంతోపాటు ప్రాచీన సంస్కృతికి నిలయమైన భారత్‌కు ప్రపంచంలోని అగ్రరాజ్యాల జాబితాలో చేర్చడానికి అర్హత ఉంది. భద్రత, రక్షణరంగాలలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత అభివృద్ధి చెందుతాయి. యేడాదికి ఇరుదేశాల మధ్య వాణిజ్యం 60 బిలియన్ డాలర్లుగాఉంది' అని పుతిన్ పేర్కొన్నారు. ఇక, ఇరు దేశాల మధ్య ఉమ్మడి సహకారానికి బ్రహ్మోస్‌ను ఉదాహరణగా పేర్కొన్నారు. ఇది భారత్–రష్యాల మధ్య విశ్వాసానికి, భవిష్యత్తులో భాగస్వామ్యానికి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి కరెన్సీని సృష్టించే లక్ష్యాలు లేవని వెల్లడించారు. ఈ సందర్భంగా భారతదేశానికి స్వాతంత్ర్యం ఆవిర్భవించడంలో సోవియెట్ యూనియన్ పాత్రను పుతిన్ గుర్తు చేసుకున్నారు. ఇటీవల రష్యాలోని కజన్ వేదికగా జరిగిన 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని మోడీ పాల్గొన్న విషయం విదితమే. ఆ సమయంలో భారత ఆర్థికవృద్ధి విజయవంతంగా ముందుకెళ్తుందంటూ ప్రశంసించారు.

# విదేశాల్లో ఉన్న భారత్ దౌత్యవేత్తలకు సీక్రెట్ మెమో

## అది నకిలీదని తేల్చిన విదేశాంగశాఖ

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ఖలిస్థానీ సానుభూతి పరుడు నిజ్జర్ హత్య అంశంలో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ సామాజిక మాధ్యమాల్లో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారత దౌత్యవేత్తలకు కేంద్ర ప్రభుత్వం సీక్రెట్‌గా ఓ మెమో ఇచ్చారన్నది దాని సారాంశం. దీనిపై విదేశాంగశాఖ స్పందించింది. వైరల్ అవుతున్న ఆ మెమో నకిలీదని వెల్లడించింది. భారత విదేశాంగ పేరుతో ఇటీవల నెట్టింట ఓ మెమో చక్కర్లు కొడుతోంది. 2023 ఏప్రిల్ తేదీతో ఉన్న ఆ మెమోను మాజీ విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వత్రా జారీ చేసినట్లుగా ఉంది. కెనడాలోని ఖలిస్తానీ వేర్పాటువాదులను అడ్డుకునేందుకు భారతీయ మూలాలున్న గ్రూప్‌లతో ఓ బలమైన దళాన్ని ఏర్పాటు చేయాలని భారత దౌత్యవేత్తలను ఆదేశించినట్లు అందులో ఉంది. దీంతో ఇది కాస్త వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. అది నకిలీది. అలాంటి మెమో ఏదీ కేంద్ర ప్రభుత్వం జారీ చేయలేదు అని విదేశీ వ్యవహారాలకు చెందిన ఎక్స్‌టర్నల్ పబ్లిసిటీ అండ్ పబ్లిక్ డిప్లొమసీ విభాగం వెల్లడించింది. భారత దౌత్యవేత్తలకు హింసాత్మక నేరాలకు అంటగడుతూ తప్పుడు ప్రచారం జరుగుతోందని తెలిపింది.

అయితే భారత్, కెనడా మధ్య దౌత్య పరమైన ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ ఈ మెమో వార్తలు చర్చనీయాంశమయ్యాయి. ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో గతేడాది చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సం బంధాలు భగ్గుమన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల నిజ్జర్ హత్య కేసు అను మానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్ వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో ఢిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవల బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయంపై ఖలిస్తానీ సానుభూతి పరులు దాడి చేయగా భారత్ తీవ్రంగా ఖండించింది.

బీహార్‌లో ఛాత్ పూజ..

# చెరువులో పడవ బోల్తా: ఇద్దరు యువకులు మృతి



**పాట్నా, నవంబరు 8:** ఛత్ పూజ సందర్భంగా కొందరు యువకులు చెరువులోకి పడవలో వెళ్లారు. అయితే ఎక్కువ మంది యువకులు ఉండటంతో ఆ పడవ బోల్తా పడింది. దాంతో ఇద్దరు యువకులు ఆ చెరువులో మునిగి మరణించారు. మరో యువకుడు గల్లంతయ్యాడు. బీహార్‌లోని ఛాప్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఛత్ పూజ చివరిరోజు కావడంతో శుక్రవారం ఉదయం పది మందికిపైగా యువకులు బోటులో చెరువులోకి వెళ్లారు. అయితే ఓవర్‌లోడ్ కారణంగా ఆ పడవ మునిగిపోయింది. ఎనిమిదిమంది యువకులను స్థానికులు రక్షించారు. కాగా, పంచబింద గ్రామానికి చెందిన బిట్టు కుమార్ (20), సూరజ్‌కుమార్ (18) ఆ చెరువులో మునిగిపోయారు. స్థానికులు వారిని బయటకు తీసుకురాగా అప్పటికే మరణించారు. గల్లంతయిన యువకుడి కోసం ఆ చెరువులో గాలిస్తున్నారు. మరోవైపు ఒక్కొక్కరి నుంచి రూ.30 వసూలు చేసి పడవలో ఎక్కువ మందిని ఎక్కించిన వ్యక్తి ఈ ప్రమాదం తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సమాచారం తెలిసిన తర్వాత చాలా ఆలస్యంగా పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో ఇద్దరు యువకుల ప్రాణాలను కాపాడలేకపోవడంపై గ్రామస్థులు వాగ్వాదానికి దిగారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# వయనాడ్‌లో ఫుడ్‌కిట్స్ స్వాధీనం

**వయనాడ్, నవంబరు 8:** వాయనాడు ఉపఎన్నికల్లో తాయిలాల పంపకాన్ని ఎన్నికల సంఘం అడ్డుకుంది. ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీచేసేందుకుగాను ఫుడ్‌కిట్‌లు సిద్ధంచేసారు. కాంగ్రెస్ పార్టీ నాయకులఫోటోలతో ఉన్న ఈ ఫుడ్‌కిట్లు వాయనాడులో పంపిణీకి సిద్ధంచేసారు. రానున్న ఉప ఎన్నికల కోసం ఈ కిట్లను సిద్ధంచేసినట్లు ఎన్నికల అధికారులు సందేహం వ్యక్తంచేసారు. ఇది కేవలం వరదసాయం కోసం సిద్ధంచేసిన సామగ్రి అని కాంగ్రెస్ పార్టీ తన పంపిణీని సమర్థించుకుంటున్నదని ప్రతిపక్షాలు దుమ్మెత్తిపోసున్నాయి. ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ 30 ఫుట్‌కిట్లను స్వాధీనంచేసుకుంది. వీటిని వాయనాడులో పంపిణీచేసేందుకు సిద్ధంచేసారని తేలింది. అయితే ప్రముఖ కాంగ్రెస్ నాయకుల ఫోటోలు ఈ ఫుట్‌కిట్లపై ఉన్నాయి. వాటిపై రాహుల్, ప్రియాంకల ఫోటోలను కూడా ముద్రించారు. కాంగ్రెస్ నేత ఎ శశికుమార్‌కు చెందిన రైస్‌మిల్లులో వీటిని భద్రపరిచారని అధికారులు గుర్తించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లోని నివాసితులకు వీటిని పంపిణీచేస్తామని కాంగ్రెస్ నేతలు చెపుతున్నారు. మెప్పాడి, ముండాక్కై, చూరల్‌మల ప్రాంతాల్లో పంపిణీకోసం సిద్ధంచేసారు. కల్పెట్ట ఎమ్మెల్యే కెపిసిసి చీఫ్ టి.సిద్ధికీ మాట్లాడుతూ కొన్ని నెలలుగా మేం వరద సాయం అందిస్తున్నామని, ఎన్నికల కోడ్ రావడంతో వాటిని నిలిపివేసామని, అలాంటివే కర్ణాటక కాంగ్రెస్, వాయనాడు కాంగ్రెస్‌లు బ్రాండింగ్‌తో కూడా పంపిణీచేసామని వీటిలో బియ్యం, టీపొండి, చక్కెర వంటివి మాత్రమే ఉన్నాయని, ఎన్నికల తర్వాత వీటిని పంపిణీచేసేందుకు నిర్ణయించామని చెప్పారు. ఒక్క కిట్ అయినా ఎన్నికల సందర్భంగా పంపిణీచేసినట్లు వామపక్షాలు రుజువుచేయాలని ఆయన పట్టుబట్టారు.





కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లోనే వీటిలో కొన్ని పంపిణీచేసామని కోడ్‌కారణంగా నిలిపివేసామన్నారు. వీటిని ఎన్నికలు ముగిసిన తర్వాత పంపిణీచేస్తామని, పంపిణీ నిలిపి వేసి వాటన్నింటినీ మళ్లీ పంపిణీచేస్తామని అంత వరకూ వాటిని రైస్‌మిల్లులో భద్రపరిచినట్లు చెప్పారు. సిపిఎం నేతలు మాత్రం వీటిని ప్రియాంక గాంధీకి ఓటువేయాలంటూ కాంగ్రెస్ నాయకులు వాయనాడులో పంపిణీచేస్తున్నారని ఆరోపించారు. ఇపుడు ఈ ఫుడ్‌కిట్ల స్వాధీనం సంఘటన వాయనాడులో ఉద్రిక్తతలు పెంచింది. మెప్పాడిలో ప్రత్యర్థులు కూడా పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. సిపిఎం, కాంగ్రెస్ పరస్పర వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహించారు. ఎన్నికల అధికారులు మాత్రం కిట్లను స్థానిక అధికారులకు అందచేసారు. ఎన్నికల సంఘం వాటిపై చర్యలను మాత్రం ప్రస్తుతం పెండింగ్‌లో ఉంచింది.

# మణిపూర్‌లో మిలిటెంట్ల దాడి

## ఆరు ఇళ్లు దగ్ధం..గ్రామం వదిలి వెళ్లిన ప్రజలు



**ఇంఫాల్, నవంబరు 8:** సాయుధ మిలిటెంట్లు గిరిజన గ్రామాలపై దాడులకు దిగడంతో కనీసం ఆరు ఇళ్లు ధ్వంసం కాగా కుటుంబీకులందరూ తీవ్ర గాయాలపాలయ్యారు. మణిపూర్‌లోని జాతులవైరం రానురాను తీవ్రతరం అవుతున్నదే కానీ తగ్గేపరిస్థితులు కనిపించడంలేదని ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఒక గ్రూపు మిలిటెంట్లు దూసుకువచ్చి ఇళ్లను దగ్ధంచేసారని తేలింది. మిలిటెంట్ల ఆరాచకంతో అనేక మంది గ్రామస్తులు ఇప్పటికే గ్రామాన్ని వీడి వెళ్లిపోయారని తేలింది. తర్వాత మిలిటెంట్లు గ్రామంలో విచ్చలవిడిగా రెచ్చిపోయారు. ఆరుఇళ్లను దగ్ధంచేసారనిఅధికారులు తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతున్నదన్నారు. కుకిజో సంఘాలు ఈ దాడుల్లో గ్రామంలోని ఒక మహిళను హత్యచేసారని ఆరోపిస్తే జిల్లా పోలీసులు మాత్రం ధృవీకరించడంలేదు. గత ఏడాది మేనెలలో ప్రజ్వరిల్లిన జాతులవైరం ఇప్పటికీ మండుతూనే ఉంది. సుమారు 200 మందికిపైగా చనిపోగా వేలాదిమంది గ్రామాలను వదిలి వెళ్లిపోతున్నారు. గత ఏడాది మే 3వ తేదీ గిరిజన సాలిడారిటీ మార్చి నిర్వహించిన రోజునుంచి జాతుల వైరం రగలిలిపోయింది. మైయిటీ కులస్తులకు ఎస్టీ హోదా కల్పించడానికి వ్యతిరేకంగా జరిగిన ఈ ర్యాలీ జరిగినప్పటినుంచి హింస చెలరేగింది. మణిపూర్‌లోని మైయిటీ తెగ జనాభా 53శాతంగా ఉంది. ఇంఫాల్ లోయలో ఎక్కువ మంది ఉంటారు. ఇక నాగాలు, కుకీలు 40 శాతంగా ఉన్నారు. వీరంతా కొండప్రాంత జిల్లాల్లోనే ఉంటారు. జాతులవైరం తగ్గించేందుకు సాయుధ దళాలు అక్కడే మకాం వేసినప్పటికీ సాయుధ మిలిటెంట్లు ఇప్పటికీ అడపా దడపా రెచ్చిపోతున్నారు. ఇళ్లను తగులబెట్టడం, గ్రామాలపై సామూహిక దాడులకు పాల్పడటం వంటివి చేస్తుండటంతో మణిపూర్ మొత్తం ఇపుడు అల్లకల్లోలంగా మారిపోయింది.



# హిమాచల్‌ప్రదేశ్ రాజకీయాల్లో సమోసా వివాదం

## స్పందించిన సిఎం

**సిమ్లా, నవంబరు 8:** హిమాచల్‌ప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు సమోసా పేరు బాగా వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలకు ఇది కారణమైంది. దీంతో ఈ వివాదంపై స్వయంగా సిఎం సుఖ్విందర్‌సింగ్ సుఖు స్పందించాల్సిన పరిస్థితి తలెత్తింది. అక్టోబర్ 21న ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు సిఐడి కార్యాలయానికి వెళ్లారు. అక్కడ జరిగిన కార్యక్రమం కోసం ప్రముఖ హోటల్ నుంచి సమోసాలు తెప్పించారని, అయితే వాటిని సెక్యూరిటీ స్టాఫ్ ఆరగించారని వార్తలు వచ్చాయి. సిఎం వద్దకు చేరాల్సిన అవి ఎవరి వల్లో మధ్యలో మిస్ అయ్యాయో గుర్తించేందుకు సిఐడి విచారణకు ఆదేశించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నారు. దాంతో ప్రతిపక్ష బిజెపి నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి.


ఇదంతా హాస్యాస్పదమైన వ్యవహారమని దుయ్యబట్టింది. వాటిని ఇతరులు తింటే ఏమవుతుందని ప్రశ్నించింది. సిఎం తినాల్సిన సమోసాలను తీసుకెళ్లిందెవరు? సిఐడి తేల్చనుంది? అని బిజెపి నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

ఈ వ్యవహారం రాజకీయంగా దుమారం రేపుతుండటంతో సుఖు స్పందిం చారు. అసలు అలాంటిది ఏమీ లేదు. సిఐడి విచారణ జరుపుతున్న అంశం వేరు. మీరు మాత్రం సమోసా ప్రచారం నడుపుతున్నారు అని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోపక్క సిఐడి కూడా స్పందించింది. ఇదంతా సిఐడి అంతర్గత వ్యవహారం. దీనిని రాజకీం చేయొద్దు. ముఖ్యమంత్రి సమోసాలు తినరు. మేం ఎవరికీ నోటీసులు ఇవ్వలేదు. అసలు ఏం జరిగిందో తెలుసుకోవాలని ఆదేశించాం. ఈ విషయంతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. ఈ సమాచారం ఎలా లీక్ అయిందో తెలుసు కుంటాం అని సిఐడి డిజి సంజీవ్ రంజన్ మీడియాతో మాట్లాడారు.

# మహిళల దుస్తుల కొలతలు పురుషులు తీసుకోవద్దు

## యుపి మహిళా కమిషన్

**లక్నో, నవంబరు 8:** పురుషుల దురుద్దేశాలను నిరోధించడంతో పాటు 'బ్యాడ్‌టచ్' నుంచి మహిళలను రక్షించేందుకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కీలక ప్రతిపాదనలు చేసింది. మహిళల దుస్తుల కొలతలను పురుష దర్జీలు తీసుకోకూడదని పేర్కొంది. అమ్మాయిల శిరోజాలను కత్తిరించే పనులు కూడా చేయకూడదని ప్రతిపాదించింది. ఈ మేరకు మహిళా కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కమిషన్ ఈ ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. ఇలాంటి వృత్తుల్లో ఉన్న పురుషులు అమ్మాయిలను అసభ్యంగా తాకుతూ వేధించేందుకు ప్రయత్నించే అవకాశాలున్నాయి. అలాంటి వాటి నుంచి మహిళలను రక్షించేందుకు ఈ ప్రతిపాదనలు చేశాం అని హిమానీ అగర్వాల్ వెల్లడించారు. అమ్మాయిల దుస్తుల కొలతలు మహిళలు మాత్రమే తీసుకోవాలి. ఈ ప్రాంతాల్లో సిసి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఇక సెలూన్‌లలో మహిళా కస్టమర్లకు అమ్మాయిలే సేవలందించాలి. జిమ్, యోగా సెంటర్లలో అమ్మాయిలను మహిళా ట్రైనర్లే ఉండాలి. అలాంటి జిమ్‌లను తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయాలి. స్కూల్ బస్సుల్లో తప్పనిసరిగా మహిళా ఆయా లేదా ఉపాధ్యాయిని ఉండాలి. డ్రామా ఆర్ట్ సెంటర్లలో అమ్మాయిలకు మహిళా డ్యాన్స్ టీచర్లను ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం తాము ప్రతిపాదనలు మాత్రమే చేశామని, త్వరలోనే వీటిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు చట్టం తీసుకొచ్చేలా యుపి ప్రభుత్వాన్ని కోరనున్నట్లు పేర్కొన్నారు.



# అలీగఢ్ యూనివర్సిటీని మైనారిటీ విద్యాసంస్థగా పరిగణించలేం



## కీలక తీర్పు వెల్లడించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనారిటీ హోదా విషయంలో సుప్రీం కోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. దీనిని మైనార్టీ విద్యాసంస్థగా పరిగణించలేమంటూ 1967లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తాజాగా ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తోసిపుచ్చింది. అయితే దీనికి మైనారిటీ హోదా ఉండాలా? వద్దా? అన్న అంశాన్ని తేల్చేందుకు ఈ పిటిషన్లను కొత్త బెంచ్‌కు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు 4.3 మెజారిటీతో తీర్పు వెలువరించింది. 1967లో అజీజ్ బాషా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో భాగంగా అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని కేంద్ర వర్సిటీగా పేర్కొంటూ అప్పటి అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెలువరించింది. అందువల్ల దాన్ని మైనారిటీ విద్యాసంస్థగా పరిగణించలేమని నాడు వెల్లడించింది. కానీ, 1981లో ఎఎంయూ సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించడంతో ఈ విద్యాసంస్థకు మళ్లీ మైనారిటీ హోదా లభించింది. అయితే, ఈ చట్ట సవరణను సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం ఎఎంయుకు మైనారిటీ హోదా కల్పించే 1981 చట్టనిబంధనను కొట్టివేస్తూ 2006 జనవరిలో తీర్పు వెలువరించింది. అనంతరం ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం 1967 నాటి అయిదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును తోసి పుచ్చింది. అదే సమయంలో 2006 నాటి అలహాబాద్ హైకోర్టు తీర్పు చెల్లుబాటుపై నిర్ణయంతీసుకునేందుకు కొత్త బెంచ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. 1875లో మహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీగా ఈ విద్యాసంస్థ ప్రారంభమైంది. ఆ తర్వాత 1920లో యూనిర్సిటీగా మార్చారు.

# పదివేలమంది సర్పంచ్‌లతో ఒకేవేదికపై ప్రమాణ స్వీకారం



**చండీఘర్, నవంబరు 8:** పంజాబ్‌చరిత్రలోనే ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సరికొత్త నిర్ణయాన్ని అమలుచేసారు. కొత్తగా రాష్ట్రంలో ఎన్నికైన పదివేల మంది సర్పంచ్‌లచేత ప్రమాణ స్వీకారంచేయించాలని నిర్ణయించారు. లూథియానాలోని ధనన్‌సు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సైకిల్ ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామంలోజరిగే కార్యక్రమంలోనే ఈ ప్రమాణస్వీకారాలు నిర్వహించారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్‌కూడా హాజరయ్యారు. ఇటీవల రాష్ట్రంలో 23 జిల్లాల్లో జరిగినపంచాయతీ ఎన్నికల్లో మొత్తం 13,147 మంది సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. వారిలో 10,031 మంది సర్పంచ్‌లు 19 జిల్లాలనుంచి ఎన్నికైనవారు ప్రమాణ స్వీకారాలుచేసారు. మిగిలిన నాలుగు జిల్లాలు ముక్తసర్ సాహిబ్, హోషియార్‌పూర్, బర్నాలా, గురుదాస్‌పూర్‌గ్రామాలకు సంబంధించి ప్రమాణ స్వీకారాలు చేయాల్సి ఉంది. 23 జిల్లాలనుంచి ఎన్నికైన మొత్తం 81,808 మంది వార్డుసభ్యులకు కూడా ఇదే కార్యక్రమాన్ని అన్వయింపచేసారు. ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయినుంచి పటిష్టంచేసేందుకు ఇలాంటి చర్యలు ప్రాణం పోసాయని ఆప్ నేతలు పేర్కొంటున్నారు. పంచాయతీలే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలని భావించే ఆప్ తొలిసారి ఈ పవిత్ర కార్యక్రమం చేపట్టిందని సిఎం మాన్ అన్నారు. గ్రామపంచాయతీలకు అత్యంతభద్రత మధ్య పోలింగ్ నిర్వహించారు. గతనెల 15వ తేదీ జరిగిన పోలింగ్‌లో 77శాతం పోల్ అయింది. రాష్ట్రంలో 1.33 కోట్లమంది ఓటర్లు ఉంటే వారిలో 70.51 లక్షలమంది పురుషులు, 63.46 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన గుర్తులు వాడకూడదని అభ్యర్థులకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. విధానసభలో కూడా ఈ బిల్లును ఆమోదించి చట్టరూపంలోకి తెచ్చారు.

# బిజెపి ఎంపి తేజస్వి సూర్యపై కేసు నమోదు

**బెంగళూరు, నవంబరు 8:** బిజెపి ఎంపి తేజస్వి సూర్యపై పోలీసు కేసు నమోదయింది. వక్ఫ్ భూముల సమస్యతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తుండటం వల్ల ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన ప్రకారం కర్ణాటకలోని హావేరి జిల్లాలకు చెందిన రైతు రుద్రప్ప చన్నప్ప బాలికై తన భూమిని వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడని కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, మంత్రి జమీర్ అహ్మద్ చర్యల వల్ల రైతులు కుంగిపోతున్నారని ఎంపి సూర్య ఇటీవల సోషల్‌మీడియా వేదికగా ఆరోపించారు. అయితే 2022 జనవరిలో రైతు రుద్రప్ప పంట నష్టం, రుణ భారం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని, భూ సమస్యల వల్ల కాదని హావేరీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్పష్టం చేశారు. రైతు ఆత్మహత్యను వక్ఫ్ భూములకు ముడిపెడుతూ పోస్టు పెట్టి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారనే ఆరోపణలతో ఎంపితో పాటు రెండు కన్నడ పత్రికల ఎడిటర్‌లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వక్ఫ్ నోటీసులకు వ్యతిరేకంగా హావేరీలో రైతులు నిరసన తెలియచేస్తున్నారని, ఈ ఘటనతో రైతు రుద్రప్ప మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్నారని వార్తాపత్రికలు పేర్కొన్నాయి. కాగా ఆ పోస్టును ప్రస్తుతం సూర్య డిలీట్ చేశారు. కర్ణాటక అంతటా వక్ఫ్ భూముల సమస్యలపై ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఎంపి తేజస్వి సూర్య, జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ ఆందోళన చేపడుతున్న రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. వక్ఫ్ ఆస్తులపై నిజనిర్ధారణ నివేదికను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అందచేస్తామని పాల్ ప్రకటించారు. ఇదిలా ఉండగా రైతులకు కొత్త వక్ఫ్ నోటీసులుజారీని నిలిపివేయాలని, ఇప్పటికే ఉన్న నోటీసులను ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులను ఆదేశించారు.




# రెండోరోజూ అసెంబ్లీలో అదేతీరు..



**శ్రీనగర్, నవంబరు 8:** జమ్ముకాశ్మీర్ శాసనసభ సమావేశాల్లో శుక్రవారం మళ్లీ అదే ఉద్రిక్తత కొనసాగింది. రాష్ట్రానికి ప్రత్యేకప్రతిపత్తిని పునరుద్ధరించాలంటూ అసెంబ్లీలోచేసిన తీర్మానంపై బిజెపినుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురయింది. ఈ క్రమంలోప్రాంతీయ పార్టీలు బిజెపి అనుసరిస్తున్న భిన్నవైఖరి సభలో గందరగోళానికి దారి తీసింది. దాంతో అరుపులు తోపులాటలు, వాకౌట్లతో కార్యకలాపాలు స్తంభించాయి. అసెంబ్లీలోప్రతిపక్ష నేత సునీల్‌శర్మ మాట్లాడుతుండగా బారాముల్లా ఎంపి ఇంజినీర్ రషీద్ సోదరుడు అవామీ ఇత్తేహాద్‌పార్టీ ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్ స్పీకర్ ఎల్‌వద్దకు దూసుకొచ్చి అధికరణం పునరుద్ధరించాలని బ్యానర్ ప్రదర్శించారు. దాంతో బిజెపి నేతలు జోక్యం చేసుకున్నారు. ఆబ్యానర్‌ను లాగి చించివేయడంతో తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగాయి. ఖుర్షీద్ తోపాటు బిజెపి ఎమ్మెల్యేలను మార్షల్స్ బయటకు పంపివేసారు. తమ నేతలను మార్షల్స్‌తో బయటకు పంపించడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి వాకౌట్‌చేసింది. ఈ పరిణామాల మధ్య సభ 15 నిమిషాలు వాయిదాపడింది. ఆ తర్వాత కూడా సభలో నిరసనలు కొనసాగాయి. అధికరణాలు 370, 35ఎలను పునరుద్ధరించాలంటూ ఒమర్ అబ్దుల్లానేతృత్వంలోని ప్రభుత్వం తీసుకువచ్చిన తీర్మానాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాన్ని ఉపసంహరించుకోవాలని చేస్తున్న డిమాండ్‌ను స్పీకర్ తోసిపుచ్చారు.

## మహిళలపై జరుగుతున్న సోషల్ మీడియా దాడులను అరికట్టేందుకు కఠినమైన చట్టం కావాలి: వాసిరెడ్డి పద్మ

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా కమీషన్ పూర్వపు చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఇవాళ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న సోషల్ మీడియా దాడులపై కీలక అడుగు వేశారు. సోషల్ మీడియాలో మహిళల పట్ల సాగుతున్న వికృత దాడిపై కఠిన చట్టం కోసం సుప్రీం కోర్టులో పిల్ వేయాలని జాతీయ మహిళా కమిషన్‌ను వాసిరెడ్డి పద్మ కోరారు. ఏపీలో ఒకప్పుడు వైకాంగ్రెస్ పార్టీ హయాంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా పనిచేసి ఆ తర్వాత స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకుని ఎన్నికల్లో పోటీ కోసం వైకాంగ్రెస్ అభ్యర్థిత్వాని ప్రయత్నించి విఫలమైన వాసిరెడ్డి పద్మ ఆ తర్వాత వైకాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పారు. ఇప్పుడు ఆమె కూటమి పార్టీలైన టీడీపీ. జనసేనకు దగ్గరయ్యే ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలోరాష్ట్రంలో సీఎం,

డిప్యూటీ సీఎం కుటుంబాలపై ,మహిళా హోంమంత్రి, రాజకీయ పార్టీల మహిళా నేతలపై సోషల్ మీడియాలో విషం చిమ్ముతున్నారని అందులో పేర్కొన్నారు. పసలేని చట్టాలతో ఈ సైకోల దాడి నుండి మహిళలను కాపాడలేమన్నారు. సోషల్ మీడియాపై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను సమీక్షించాలని జాతీయ మహిళా కమిషన్‌కు రాసిన లేఖలో వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు.

## సంప్రదాయ విద్యలపై దృష్టి సారించాలి!

### మౌలానా పిఎం ముజమిల్ రాషిది



**శ్రీకాళహస్తి,నవంబర్ 8 ప్రభాతవార్త** ఇస్లాం మతం ఏకాపాసనను బోధిస్తుందని,అలాగే పొరుగువారికి సహాయం చేయాలని,సంప్రదాయ విద్యలపై దృష్టి సారించి ఆచరించాలని ఏకాగ్రతతో కూడిన ప్రార్థనలతో భగవంతుని మెప్పించవచ్చునని బెంగుళూరుకు చెందిన ఇస్లాం మత పెద్ద మౌలానా పిఎం ముజమిల్ రాషిది అన్నారు. శ్రీకాళహస్తిలో మూడు నెలలకొక మారు దూర ప్రాంతాల్లోని మత పెద్దలతో చైతన్య సదస్సులు నిర్వహించటం ఆనవాయితి. ఈనేపథ్యంలో ఈ సారి బెంగుళూరుకుచెందిన మత పెద్దను ఆహ్వానించారు. శుక్రవారం ఆయన మసీదులో పురుషులను మహిళలు విద్యనభ్యసించే మద్రసాలో ఆలోచనాత్మక సందేశాలను దివ్య గ్రంథం ఖుర్ ఆన్‌లోని అంశాలను వివరిస్తూ మనం ఎటు వెళుతున్నామో ఒక్క సారి ఆలోచించాలన్నారు. కలియుగం అంతం అయ్యే రోజులు దగ్గర పడ్డాయని అందుకే పలు సూచనలు సంఘటనలు సంభవిస్తున్నాయని వివరించారు. మనల్ని పుట్టించిన అతీతమైన శక్తి అల్లాహ్ అని ఆయన ఆదేశాలను,దివ్యఖుర్ ఆన్ సందేశాలను మన ప్రవక్త మహమ్మద్ సొల్లె అలా సొల్లం జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆచరించిన విధానాలను ఆచరిస్తూ భగవంతుని కృపను పొందాలని ముజ్జమిల్ సూచించారు. ఒక్కొక్క చోట సుమారు గంటన్నర పాటు చైతన్య సమావేశాల్లో మత గురువు సూచనలు చేసారు.నేడు పరదేశ మోజుల్లో మన యువతీ,యువకులు ఎటు వెళుతున్నారో అంతుపట్టని పరిస్థితి చోటు చేసుకుందన్నారు. ముఖ్యంగా సంప్రదాయ విద్య వల్ల ప్రయోజనం ఏమిటనే విధంగా సంతతి మారిందన్నారు. మన కుటుంబాల్లో తల్లిదండ్రుల అదుపులో పిల్లలు ఉండటం లేదు. సెల్‌ఫోన్లు యువతను తప్పు దారి పట్టిస్తుందన్నారు. పసి తనం నుంచే తల్లిదండ్రులు తమ బిడ్డలను దివ్యఖుర్ ఆన్ గురించి బోధించాలని సూచించారు.నేడు పరిస్థితి చేయిదాటిపోతుందన్నారు. కాబట్టి మన బిడ్డలు సెల్ ఫోన్లో ఏం చూస్తున్నారనే అంశాన్ని గుర్తించాలన్నారు.ఇహలోకంలో మనం చేసే మంచి పనులే మనల్ని కాపాడుతాయన్నారు. నేడు సమాజంలో యువతలో సత్యసంధతతో అల్లాహ్‌ను ఆరాధించాలి. పొరుగువారికి సహాయపడాల్సిన అవసరం ఉందన్నారు.

## చంద్రన్న పాలన చేనేతలకు స్వర్ణయుగం

### - ప్రైవేటుకు దీటుగా ఆప్కో: చేనేత జౌళి శాఖ మంత్రి సవిత



చేనేత చీరలు కొనుగోలు చేస్తున్న మంత్రి సవిత

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 08, ప్రభాతవార్త ప్రతినిధి:** 2014-19 చంద్రబాబు ప్రభుత్వ పాలన చేనేతకు స్వర్ణయుగమని, ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి, చేనేత కార్మికులకు ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తిలోని ఆప్కో షోరూమ్ ను మంత్రి సవిత శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, పుట్టపర్తిలో ఆప్కో షోరూమ్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్...చేనేత రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేసిన పథకాలను నిలిపేశారన్నారు. ప్రభుత్వం నుంచి చేయూత అందకపోవడంతో, గడిచిన అయిదేళ్లలో ఎందరో నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. మరోసారి సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటు కావడంతో చేనేత రంగానికి మంచిరోజులు వచ్చాయని, నేతన్నలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారన్నారు. 2014-19లో అమలు చేసిన పథకాలన్నింటినీ అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని, అదే సమయంలో కొత్త పథకాలను కూడా అమలు చేయడానికి ప్రణాళికలు సైతం సిద్ధం చేశారన్నారు. ఇందులో భాగంలో చేనేత వస్త్రాల తయారీకి సబ్సిడీలు అందజేస్తున్నారన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ప్రస్తుత ఏడాదిలో కొత్తగా 10 ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా ఇప్పటికే రెండు షోరూమ్ లు ప్రారంభించామని, ప్రస్తుతం పుట్టపర్తిలో మూడో షోరూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇవే కాకుండా త్వరలో మరో 7 షో రూమ్ లను ప్రారంభించబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. నేతన్నలు తయారు చేసే వస్త్రాలను కేవలం ఆప్కోలోనే కాకుండా అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ లోనూ విక్రయిస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రంతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో చేనేత బజార్లు ఏర్పాటు చేస్తూ, నేతన్నలకు ఆర్థిక వృద్ధి కలిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విజయవాడ, గుంటూరులో చేనేత బజార్లు ఏర్పాటు చేశామన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్ ను స్వయంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించి, చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు కులగణనను జరపాలి: పిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ.నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** గత ముఖ్యమంత్రి జగన్, ఇప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబులు ఇద్దరూ కులగణన జరుపుతామన్న మాటను తప్పారని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. నేడు ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా శౌంఠి నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి షర్మిల్ హాజరయ్యారు,. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ లో కూడా కులగణన చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని ఏపీసీసీ డిమాండ్ చేస్తుంది అని షర్మలా అన్నారు. గత ముఖ్యమంత్రి జగన్, ఇప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబులు ఇద్దరూ కులగణన జరుపుతాం అని హామీ ఇచ్చారు. కానీ చేపట్టలేదు. కుల గణన జరిగితే బిసిలకు న్యాయం జరుగుతుంది. మన దేశ ప్రధాని మోడీ ఒక బిసి. బీసీ బిడ్డ ప్రధాని అవ్వడం మనకు గర్వకారణమే. ఆయన బీసీ అయ్యి ఉండి..ఆయన మాత్రమే గర్వంగా ఉన్నారు. బీసీలు మాత్రం గర్వంగా లేరు (బీసీ ప్రధాని ఫాయిదా కుచ్ నహీ). 2017 లో బీసీల కులగణన చేస్తాం అని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. మళ్ళీ అధికారంలో వచ్చి మాట మార్చారు. కుల గణన కు బీజేపీ వ్యతిరేకం. బీజేపీ కి బీసీ ల పట్ల ప్రేమ లేదు. బీసీలు అంటే అట్టడుగున ఉన్న పేదవాళ్ళు. బీజేపీ అగ్రకుల పార్టీ. అదానీ, అంబానీ లకు, కార్పొరేట్ వాళ్లకు కొమ్ముగాసే పార్టీ. బీసీలు అంటే మోడీకి ఓట్లు వేసే



ఎచిలీపట్టణంలో ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా శౌంఠి నాగరాజు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రసంగిస్తున్న షర్మిల

యంత్రాల్లు అని ఆమె అన్నారు. రాష్ట్రంలో కూడా చంద్రబాబు కి ప్రేమ లేదు. బీసీల గురించి ఆలోచన చేసిన ఏకైక నాయకుడు వైఎస్ఆర్. వైఎస్ఆర్ హయాంలో బీసీ జాబితా 143 కి పెంచారు. బీసీలు అందరు బాగుపడాలని కోరుకున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పెట్టీ బీసీ బిడ్డలను అగ్రస్థానం లో నిలబెట్టారు. స్కాలర్ షిప్ లు వైఎస్ఆర్ ఇచ్చారు. బీసీలు వైఎస్ఆర్ ను ఓన్ చేసుకున్నారు. ఆ రోజుల్లో నాకు గుర్తు ఉంది. బీసీ సంఘ నాయకుడు ఆర్ కృష్ణయ్య అల్టిమేటం ఇచ్చారు. బీసీల హక్కుల కోసం ఆమరణ దీక్షకు పిలుపు నిచ్చాడు. బీసీల మీద గౌరవం తో ఆర్. కృష్ణయ్య ఒక్క నిమిషం కూడా దీక్ష చేయించలేదు. దీక్ష చేస్తే బీసీలను అగౌరవ పరిచి నట్లు అనుకున్నాకె. కృష్ణయ్య పెట్టిన 17 డిమాండ్ లు ఒప్పుకున్నాడు. అసెంబ్లీ లో రిజర్వేషన్లు 50 శాతం పెంచాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. వైఎస్ఆర్ బీసీల మనిషి అయితే .. చంద్రబాబు బీసీల ద్రోహి. 10 సూత్రాలతో బీసీల మాస్టర్ ప్లాన్ అన్నారు. టీడీపీ బీసీ ల పార్టీ అన్నారు. 40 ఏళ్ల నుంచి టీడీపీ నీ మోసేది టీడీపీ అన్నారు. బీసీలకు పెద్ద ఎత్తున నిధులు ఇస్తాం అన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం అన్నారు.. మోసం చేశారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తా అన్నారు. పరిశ్రమలకు ప్రోత్సా హం అన్నారు ఇప్పటివరకు బీసీల అభివృద్ధి కి ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ సూపర్ మోసం చేస్తున్నారు. వచ్చిన 5 నెలల్లో విద్యుత్ బిల్లులను 17 వేల కోట్లు జనాలపై మోపారు. ఇప్పటికే ఇల్లు గడవని స్థాయిలో చాలా కుటుంబాలు ఉన్నాయి. ఇప్పుడు 40 శాతం అదనంగా పడుతున్న బిల్లులు భారమే కదా. బీజేపీ సైతం రాష్ట్రానికి ఇచ్చేది గుండు సున్నా. ఇచ్చిన హామీలు అన్ని పక్కన పెట్టారు. హోదా లేదు.. నిధులు లేవు. కనీసం ప్రజల మీద విద్యుత్ చార్జీల భారం పడకుండా నిధులు కూడా ఇవ్వలేదు. అయినా చంద్రబాబు పొత్తు పెట్టు కోవడం దారుణం. బీజేపీ కి గత 10 ఏళ్లుగా బాబు, జగన్ లు ఊడిగం చేస్తున్నారు.

## సామాన్యుడికి 'సంతోష'దర్శనం నిజమయ్యేనా?

### - అల్లంతదూరంలో జయవిజయుల వరకే పరిమితం! - స్వామి భక్తుడైన ఛైర్మన్ బిఆర్‌నాయుడు నిర్ణయాలు భక్తులకు ఆనందం కలిగించేనా..



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజుకు లక్షమంది వరకు తిరుమలకు చేరుకుంటున్న భక్తులు.. ఉన్న పరిస్థితుల్లో సరాసరి 80వేలమందికి మాత్రమే ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం చేయించ గలుగుతున్నారు. అదీ ఆలయంలోపల జయవిజయుల వరకే (మహాలఘు దర్శనం) భక్తులను పరిమితం చేసి అల్లంతదూరం నుండే ఇష్టదైవం తిరుమలేశుని దివ్యమంగళ రూపాన్ని భక్తులు దర్శించుకోవాల్సి వస్తోంది. ఇక్కడా సామాన్యభక్తులను అటు టిటిడి సిబ్బంది ఇటు శ్రీవారిసేవకులు చేయిపట్టి లాగేస్తుండటం మరీ అసంతృప్తి కలిగిస్తోంది. ఆలయంలోపల దర్శన విధానాలను, భక్తులను అనుమతినిస్తున్న తీరును స్వామివారి ప్రియభక్తుడు,ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి నూతన ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బిఆర్‌నాయుడు) అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. అంతేగాక గతంలో సామాన్యభక్తుడిగా తిరుమలకు వచ్చి అధిక రద్దీ సమయంలో అఖిలాండం వద్దే కొబ్బరికాయ కొట్టి ఆలయానికి ఎదురుగా 'దణ్ణం'పెట్టుకుని వెళ్ళిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిరోజూ తిరుమలకు వస్తున్న అశేష సంఖ్య భక్తులకు వీలైనంత వరకు సంతోషకరమైన స్వామివారి దర్శనం చేయించాలనేది ప్రస్తుత ధర్మకర్తలమండలి ఆలోచన. మరీ దర్శనాల సమయం కూడా కుదించి త్వరగా భక్తులకు వెంకన్న దర్శనం చేయించడంపై కూడా దృష్టి సారిస్తున్నారు.సామాన్యభక్తులకు తక్కువ సమయంలో స్వామివారి దర్శనం చేయించడం, సౌకర్యాలు మెరుగుపరచడం వంటివాటికి ప్రాధాన్యతనిచ్చే దిశగా ఛైర్మన్ నాయుడు ఆలోచనతో ముందుకు సాగనున్నారు. ఇదే విషయంగా ప్రమాణస్వీకారం చేసిన తొలిరోజే (బుధవారం)టిటిడి ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించడం ఆయనకు భక్తుల పట్ల ఉన్న గౌరవం వెల్లడిస్తుంది. భక్తులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు నిర్దేశం చేయడం విశేషం. తొలిధర్మకర్తలమండలి సమావేశంలోనే కీలకమైన నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. దేవదేవుడు తిరుమలేశుని ఆలయ ప్రతిష్టను, పుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడటంపై తొలిప్రాధాన్యతగా వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు తమకు ఏదేని కష్టం వచ్చినా...ఆపద కలిగినా వెంటనే కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మొక్కుకుని ముడుపు కడతారు. తమకు తోచిన రీతిలో మొక్కులు చెల్లించుకుంటామని వేడుకుంటారు.

ఆపదనుండి రక్షించి భక్తులకు ఊరటకలుగుతుంది. అంతటి మహిమాన్వితమైన ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రతి భక్తుడు "ఆపద మొక్కులవాడ అనాధరక్షకా... వడ్డీకాసులవాడా గోవిందా"అంటూ రోడ్డుమార్గాన,కాలినడకన తిరుమల కొండకు చేరుకుంటున్నారు. ఈ సంఖ్య రోజురోజుకూ అనూహ్యంగా రెట్టింపవుతోంది.



నిందితులను జైలుకు తరలిస్తున్న పోలీసులు

## వైఎస్సార్సీ కార్యకర్తల్ని అక్రమంగా నిర్బంధించారంటూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్లపై విచారణ

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** పీలో పదుల సంఖ్యలో వైసీపీ కార్యకర్తల్ని పోలీసులు అక్రమంగా నిర్బంధించారంటూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా కార్యకర్తల అక్రమ నిర్బంధంపై దాఖలైన 6 హెబియస్ కార్పస్ పిటిషన్లను విచారణకు స్వీకరించింది. నిర్బంధంలో ఉన్న సోషల్ మీడియా కార్యకర్తల హక్కులు, చట్టాన్ని అమలు చేసే చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

సోషల్ మీడియా కార్యకర్తలను పోలీసులు వేధింపులకు, భౌతిక దాడులకు గురి చేస్తున్నట్లు, ఆహారం కూడా పెట్టలేదంటూ కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రాష్ట్రంలో చట్టాన్ని అమలు చేసే పరిస్థితి ఉందా అని ప్రశ్నించింది. ఇంత తక్కువ వ్యవధిలో ఇన్ని హెబియస్ కార్పస్ పిటిషన్లు దాఖలవడంపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఈ కేసులపై కోర్టు ఇవాళ మధ్యాహ్నం 2:15 గంటలకు విచారణను షెడ్యూల్ చేసింది. అలాగే విచారణకు కోర్టుకు హాజరు కావాలని అడ్వకేట్ జనరల్‌కు సమన్లు సోషల్ మీడియా కార్యకర్తలు జింకల రామాంజనేయులు, తిరుపతి లోకేశ్, మునగాల హరీశ్వర్ రెడ్డి, నక్కిన శ్యామ్, దంపతులు పెద్దిరెడ్డి సుధారాణి, వెంకటరెడ్డి, మహ్మద్ ఖాజాబాషా తదితరులపై కేసులతో సహా అదుపులోకి తీసుకున్న వారి కుటుంబ సభ్యులు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. వీరు తమ కుటుంబ సభ్యుల్ని మూడు నుండి నాలుగు రోజుల వరకు కోర్టు ముందు హాజరు పరచకుండా ఉంచారని కోర్టుకు తెలిపారు.

## 5 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం!

### - నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లాలో ఇటీవల చోరికి పాల్పడిన పాత నేరసుడు బత్తుల లక్ష్మణరావును అరెస్టు చేసి నిందితుడి వద్ద సుమారు 5 లక్షల విలువ చేసే చోరీ సొత్తును రికవరీ చేశామని రూరల్ సిఐ చైతన్య కృష్ణ తెలిపారు. శుక్రవారం ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిఐ విలేఖరులతో మాట్లాడారు. ప్రజలు ఇళ్లు వదిలి బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా తాళం కప్పలు బయటకు కనిపించకుండా వెయ్యాలని ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు దొంగతనాలు జరగకుండా పటిష్టమైన నిఘా పెట్టామన్నారు. ఇటీవల కాలంలో దొంగతనానికి పాల్పడుతున్న పాత నేరస్థుడు బత్తుల లక్ష్మణరావును తూరంగి రోడ్డు బాలయోగి సెంటర్ వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు 5 లక్షలు విలువ చేసే 59 గ్రాముల బంగారం, 1189 గ్రాములు వెండిని ముద్దాయి దగ్గర నుండి రికవరీ చేసామని తెలిపారు. ముద్దాయిని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో ఇంద్రపాలెం ఎస్సై కె.వీరబాబు, క్రైం పోలీసులు పాల్గొన్నారు.

## విఆర్‌ఓలకు ఇతర డిపార్ట్‌మెంట్ పనులు కేటాయించవద్దు: భూపతిరాజు విజ్ఞప్తి

**విజయవాడ, నవంబర్ 8, ప్రభాత'వార్త' :** గ్రామ రెవెన్యూ అధికారులకు ఇతర డిపార్ట్‌మెంట్ వర్కులు కేటాయించవద్దని ఇతర శాఖలకు సిసిఎల్‌ఏ, సిఐఆర్ నెం.ఆర్ఇవి02-34021/14/2022 -ఎస్ఇఆర్ ఐవి- ఎస్ఇసి ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 15వేల మంది గ్రామ రెవెన్యూ అధికారులు ప్రతినెల 1వ తేదీ పెన్షన్ల పంపిణీ, రైసుమిల్లులు దగ్గర కస్టోడియన్ ఆఫీసర్లుగా, కొన్నిచోట్ల ఇసుక రీచ్‌ల వద్ద రాత్రులు పగళ్ళు డ్యూటీలు, మరోపక్క రెవెన్యూ వర్క్, క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు, ఎఫ్ఎంసిలు, కోర్టు వాయిదాలు, ప్రస్తుతం నీటి సంఘంఎన్నికలకు సంబంధించిన ఓటర్‌లిస్టుల తయారీ, మరోపక్క రీసర్వే రెవెన్యూ గ్రామసభలు, నీటితీరువా వసూలు పనులు చేస్తున్నారని, కొన్ని జిల్లాలో జమాబంది రికార్డులు తయారీ చేయాలనే ఒత్తిడి చేస్తున్నారని, మరోపక్క గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు, జనరల్ ఓట్‌లిస్టు డోర్‌టు డోర్ సర్వే, శని, ఆదివారం సెలవు రోజుల్లో స్పెషల్ క్యాంపస్‌డేస్, బిఎల్‌ఓ విధులు, రైతుల మ్యూటేషన్స్ ఇలా ఇప్పటికే గ్రామస్థాయిలో వివిధ రకాల రెవెన్యూ విధులు నిర్వహిస్తూ పనిభారం మోస్తు సతమతమవుతుంటే, ఇపుడు సచివాలయంలో హౌస్‌హోల్డ్ కి సంబంధించి ప్రతి హౌస్‌కి వెళ్ళి జియో ట్యాగ్ చేయాలని డ్యూటీలు వేస్తున్నారని, వెంటనే హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ విధులు నుండి విఆర్‌ఓలను తొలగించాలని డిమాండ్ చేశారు.

ఇలా ప్రతి విషయంలో రెవెన్యూ కి సంబంధం లేని విధుల్లో కూడా విఆర్‌ఓలను భాగస్వాములు చేస్తున్నారని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పంచాయితీకి సంబంధించి ఇతరత్రా విధులు, మున్సిపాలిటీల్లో హౌస్‌టాక్స్‌లు వసూలు చేయాలని అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, దీనిపై ఉన్నతాధికారులు సిసిఎల్‌ఏ ఇచ్చిన ఆదేశాలను క్రిందిస్థాయిలో అమలు చేయాలని, ఇతర డిపార్ట్‌మెంట్ వర్కుల నుండి విఆర్‌ఓలను తొలగించాలని అన్నిడిపార్ట్‌మెంట్లకు స్పష్టమైన ఆదేశాలు అన్ని జిల్లాల కలెక్టర్లు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామరెవెన్యూ అధికారులసంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజురవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు డిమాండ్ చేశారు.

## మహిళా భక్తులకు దుర్గమ్మగాజులు పంపిణీ




**ఇంద్రకీలాద్రి, నవంబర్ 8, ప్రభాత'వార్త' :** పవిత్ర కార్తీకమాసంలో దుర్గమ్మవారికి నిర్వహించిన గాజుల అలంకారం చేసిన గాజులను మహిళా భక్తులకు ఇఓ కెఎస్ రామారావు పంపిణీ చేశారు. ఈ గాజులతో పాటు ప్రముఖ ఆధ్యాత్మిక రచయిత పురాణపండ శ్రీనివాస్ రచించిన సౌభాగ్య స్తోత్ర పుస్తక ప్రసాదాన్ని శుక్రవారం పంపిణీ చేశారు.

**- నిత్యాన్నదానానికి రు.1లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116ల విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన కె రామకృష్ణ శుక్రవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మవారి చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ సన్నిధిలో సంకీర్తనార్చన:** దుర్గమ్మ ఆలయంలో విజయవాడకు చెందిన అన్నమయ్య సంకీర్తన గాన ప్రచార భక్తబృందం ఆచార్యులు చావాలి కృష్ణమోహన్ అందించిన సంకీర్తనార్చన అలరించింది. సంగీత సామ్రాజ్య సంచారిణి, పంచాశత్ పీఠరూపిణి, మామవ సదా జనని, అంబాశరణం, హిమగిరి తనయే, వినరోభాగ్యము విష్ణుకథ, బ్రహ్మకడిగిన పాదము, రామకోదండ రామ, అమ్మమ్మ ఏమమ్మ, అలరులు కురియగ అంటూ అన్నమయ్య కీర్తనలను హృద్యంగా ఆలపించి భక్తుల మన్ననలందుకున్నారు. కార్యక్రమం అనంతరం ఇఓ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు ఆయనకు దుర్గమ్మ వారి చిత్రపటం, ప్రసాదాలను ప్రశంసాపత్రాలను అందించి సత్కరించారు.

**- వేదోక్తంగా శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు శుక్రవారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న యువకుడు అరెస్ట్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త:** 21 కిలోల గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న యువకుడిని ప్రత్తిపాడు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐ బి.సూర్య అప్పారావు తెలిపిన వివరాలు ప్రకారం.. నల్గొండ జిల్లా సూర్యపేట మండలం గ్రామానికి చెందిన కోలా మణికంఠ అలియాస్ మణిదీప్ గంజాయికి బానిస అయ్యాడు. గంజాయి త్రాగుతూ మిగిలిన గంజాయిని అక్రమ రవాణా చేస్తూ ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ డబ్బులు సంపాదిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముద్దాయి ఈ గంజాయిని ఒడిస్సా అటవీ ప్రాంతం నుండి తెచ్చి హైదరాబాద్‌కు తరలిస్తూ శుక్రవారం జాతీయ రహదారి రాచపల్లి జంక్షన్ వద్ద గంజాయితో ఉండగా అదుపులో తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కి పంపినట్లు ప్రత్తిపాడు ఎస్సై ఎస్.లక్ష్మీకాంతం తెలియజేశారు.



## అసెంబ్లీకి వెళ్లకపోతే జగన్ పదవికి రాజీనామా చేయాలి: వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో త్వరలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగబోతున్నాయి. వీటికి హాజరయ్యేది లేదని వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ ఎమ్మెల్యేలు ఇప్పటికే తేల్చిచెప్పేశారు. దీనిపై ఇవాళ అనూహ్యంగా పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల స్పందించారు. మిగతా అంశాలన్నీ వదిలిపెట్టి కేవలం అన్నను టార్గెట్ చేసేలా సంచలన డిమాండ్ తెరపైకి తెచ్చారు.అంతగా శాసనసభలోకి అడుగుపెట్టడం భయమైతే పదవేందుకున్నారు. అసెంబ్లీకి వెళ్లకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేయాలని జగన్ ను షర్మిల కోరారు. అసెంబ్లీకి వెళ్ళి ప్రశ్నించలేని మాజీ సీఎం జగన్ బయట ఉండి ప్రభుత్వాని ప్రశ్నించేదిమిటన్నారు.సామాజిక మాధ్యమాల్లో కుటుంబసభ్యులను దుర్మార్గం చిత్రీకరించి నీచ సంస్కృతి వైకాంగ్రెస్‌దన్నారు.తన పట్ల సామాజిక మాధ్యమాల్లో అత్యంత నీచంగా ట్రోలింగ్స్ వచ్చాయన్నారు. జగన్ పార్టీ దుర్మార్గాలపై చర్యలు తీసుకోవాలన్నారు.

## వరకట్న వేధింపుల కేసులో నలుగురికి జైలు శిక్ష

**నగరి, నవంబరు 8 ప్రభాతవార్త: వరకట్నం** తేవాలని వేధించిన కేసులో నలుగురికిస్థానిక జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టులో శిక్ష పడింది. సీఐ మహేశ్వర్ తెలిపిన వివరాల మేరకు నాగలాపురం మండలం వెల్లూరు దళితవాడకు చెందిన బద్రి నింద్ర మండలం ఆరూరు వడ్డిండ్లు చెందిన గ్రేసిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వివాహానంతరం అతనితో పాటు అతని తల్లిదండ్రులు వరకట్నం కోసం గ్రేసిని వేధించడం ప్రారంభించారు. దీంతో గ్రేసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు కోర్టులో హాజరు పరచగా ఏపీపీ రమాశాంతి వాదనలు విన్న జడ్జి గోపాలకృష్ణ నిందితులైన పి.బద్రి తల్లిదండ్రులు ఆర్.పురుషోత్తం, అంజలి, అక్క ఎస్.సంగీలకు రెండున్నరేళ్ళ జైలు శిక్ష రూ.2 వేలు చొప్పున జరిమానా విధించారు. కోర్టు పీసీ చిరంజీవి వారిని జైలుకు తరలించారు.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 09 - నవంబర్ - 2024





# ఐదు లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం

## : ముద్దాయి అరెస్టు, రిమాండ్ కు తరలింపు

**కాకినాడ రూరల్, నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లాలో ఇటీవల చోరీకి పాల్పడిన పాత నేరస్తుడు బత్తుల లక్ష్మణరావును అరెస్టు చేసి నిందితుడి వద్ద సుమారు ఐదు లక్షల విలువచేసే చోరీ సొత్తును రికవరీ చేశామని రూరల్ సీఐ చైతన్య కృష్ణ తెలిపారు. శుక్రవారం ఇంద్ర పాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిఐ విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు ఇల్లు వదలి బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా తాళం కప్పలు బయటకు కనిపించకుండా వెయ్యాలని ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలమేరకు దొంగతనాలు జరగకుండా పటిష్ట మైన నిఘా పెట్టామన్నారు. ఇటీవల కాలంలో దొంగతనానికి పాల్ప డుతున్న పాత నేరస్తుడు బత్తుల లక్ష్మణరావును తూరంగి రోడ్డు బాలయోగి సెంటర్ వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు ఐదు లక్షలు విలువ చేసే 59 గ్రాములు బంగారం,1189 గ్రాము లు వెండిని ముద్దాయి దగ్గర నుండి రికవరీ చేసామని తెలిపారు. ముద్దాయిని రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ సమావే శంలో ఇంద్రపాలెం ఎస్సై కే వీరబాబు, క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.



# సామూహిక మంత్ర పారాయణ

**అమలాపురం, నవంబరు 8, ( ప్రభాతవార్త ) :**

శ్రవణానక్షత్రం కోటి సోమవార వ్రతం పురస్కరించుకుని కూనవరం గ్రామంలో వ్రే దుర్గా సతీష్,దుర్గా భవాని దంపతులచే గాయత్రీ సహిత శ్రీమహాలక్ష్మీ సాధన,సామూహిక మంత్ర పారాయణ,హెూమం నిర్వహించారు.శ్రీ విద్యారణ్య మహర్షి శృంగేరి పీఠాధిపత్యం వహించి,హరిహర బుక్కరాయల చే శ్రీ మహాలక్ష్మీ సాధన చేయించి, విజయనగర సామ్రాజ్యాన్ని నిర్మించారని, కార్తీకమాస శుద్ధ సప్తమి దక్షిణాదిన చాలా ప్రధాన మైనదని శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర వ్యవస్థాపకురాలు నాగ కనకదుర్గ తెలిపారు. కార్యక్రమంలో వ్రే నారాయణ రావు,లక్ష్మీ,గుర్లింక నరసింహా రావు,సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుని అరెస్టు

**ప్రత్తిపాడు నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**

మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడుపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ సూర్య అప్పారావు తెలిపారు.మండలంలో రాచపల్లి గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న బాలిక కిడ్నాప్ కేసులో అదే గ్రామానికి చెందిన పెదిరెడ్డి కృపా రాజు ఆటో డ్రైవర్ గా బాలిక ఇంటి దగ్గరలో నివాసం ఉంటూ బాలికను, తన కూతురు, తన కొడుకుతోపాటు రోజు స్కూల్ కి ఆటోలో తీసుకు వెళుతూ ఆ బాలికను మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేశాడని సిఐ సూర్య అప్పారావు అన్నారు. నిందితుడు పై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామన్నారు.



# ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించాలి : ఎమ్.పి.డి.ఓ నాతి బుజ్జి

**గండేపల్లి నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాదిహామి పథకం సిబ్బంది ప్రతీ ఒక్కరూ పనులను సక్రమంగా నిర్వహించాలని ఎం.పి.డి.ఓ నాతి బుజ్జి సూచించారు.స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బంది తో నిర్వహించిన సమావేశం లో వంద రోజుల పనిదినాల కల్పన,హౌసింగ్ 90 పనిదినాలు కల్పన,సిసి రోడ్లు,పశువుల షేడ్స్ యాప్ లో అప్లోడ్ చేయడము,ఇంకుడు గుంతలు గురించి సమీక్ష నిర్వహించారు. మండల ప్రగతిని మెరుగు పరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఓ చంద్రరావు,ఎ.పి.ఓ గంగాభవాని,టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం




**రౌతులపూడి, నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**

మండలంలో 2023 -24 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహణ పై సమన్వయ సమావేశాన్ని ఎస్ ఆర్ పి సింహాద్రి నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మెటీరియల్ పనులతో కలిపి 9 కోట్ల 65 లక్షల 67 వేల 903 రూపాయల ఖర్చు చేశారన్నారు. వీటిపై ప్రణాళికా ప్రకారం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తనిఖీ చేస్తామని ఆయన అన్నారు.ఉపాధి సిబ్బంది ప్రతి ఒక్కరు డిఆర్పి లకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ పి లు, ఏపీవోలు,టి.ఏ లు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.


# అభయ ఆంజనేయస్వామి సుధామయ విగ్రహావిష్కరణ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్మికశాఖ మంత్రి సుభాష్

**అంబాజీపేట, నవంబరు 8 ( ప్రభాతవార్త ) :**



అభయం ఇచ్చే వాయు పుత్రుడి విగ్రహావిష్కరణతో పుల్లేటికుర్రు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తి పారవశ్యంతో మునిగితేలారు. పుల్లేటికుర్రు సెంటర్లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ క్రతువులు శుక్రవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 27 అడుగుల శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సుధామయ విగ్రహావిష్కరణ భక్తుల కోలాహలం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి 27 అడుగుల ఆవిష్కరణ, శిలామయ విగ్రహ ప్రతిష్టా మహెూత్సవాన్ని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కన్నుల పండువగా ప్రతిష్టించారు. వైఖానస మహధాచార్య,జ్యోతిష్య, దేవాలయ, గృహవాస్తు ముహూర్త పండితులు శ్రీనివాసుల విజయ్ గోపాలాచార్యులు బ్రహ్మత్వంలో వైఖానస ఆగమ పండితుల సమక్షం లో ప్రతిష్ట యజ్ఞ మహెూత్సవం జరిగింది. అంతకుముందు శిలా మయ శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ఆవిష్కరణ, మహాశాంతి హెూమం, పూర్ణాహుతి, కళావాహన, పండిత సత్కారం తదితర కార్యక్రమాలు జరిపించారు. అనంతరం భారీ అన్నసమారాధన



నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పం చి జల్లి బాల రాజు,ఉపసర్పంచి వీరా రవి, నాయ కులు కాంగ్రేగుల గోపాలకృష్ణ, అందే వెంకట ముక్తేశ్వరరావు,బొంతు పెదబాబు, దాసరి వీర వెంకట సత్య నారాయణ, పబ్బి నీడి రాంబాబు,వాసంశెట్టి చినబాబు, శిరిగి నీడి వెంకటేశ్వరరావు, నూకపెయ్యి చిన్న, వాసంశెట్టి పల్లంశెట్టి, అయ్యగారి సూరి బాబు, దొమ్మేటి రామారావు, రాయుడు కృష్ణ మహేష్, దొమ్మేటి సురేష్ తదితరులు దర్శించుకున్నారు.

# ప్రగతిలో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు "స్ట్రైడ్స్ 2025" పోస్టర్ ఆవిష్కరణ

**గండేపల్లి నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**



ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రగతి టెక్నికల్ క్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజుల జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక సదస్సు "స్ట్రైడ్స్ 2025 పోస్టర్'ను కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సాంకేతిక సదస్సును 2025 జనవరి 8, 9 మరియు 10 తేదీలలో నిర్వహిస్తున్నామని సివిల్ విభాగం వారి "ఎలెవెర్ 2024", ఇ.ఇ.ఇ విభాగం వారి "ఎక్స్ 2024", మెకానికల్ విభాగం వారి "ఎరుడైట్ 2024", ఇ.సి.ఇ విభాగం వారి "ఇజైవ్ 2024", సి.ఎస్.ఇ విభాగం వారి "ఎప్రోజైన్ 2024", సి.ఎస్.ఎమ్ విభాగం వారి "ఇ-ఆర్టిఫ్యాక్ట్ 2024", సి.ఎస్.డి విభాగం వారి "ఇ-డాటమ్ 2024", సి.ఎ.ఐ విభాగం వారి "ఇ-బిగ్నా 2024", ఐ.టి విభాగం వారి "ఎమిట్రిక్స్ 2024" లు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సాంకేతిక సరిహద్దులను అన్వేషించడం స్ట్రైడ్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థుల యొక్క సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని తమ ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని ఇతర విద్యార్థులతో పంచుకుంటూ మరింత పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరక్టర్ మేనేజ్మెంట్ ఎం. వి. హరనాథబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్. సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డాక్టర్ కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరేష్,స్ట్రైడ్స్ 2025 కన్వీనర్ డాక్టర్ ఎ.రాధాకృష్ణ,డీన్-ఆర్. డి. డాక్టర్ పి. మాచిరాజు,డీన్-కెరీర్ డెవలప్మెంట్ సెల్ డాక్టర్ ఎం.రాధికామణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వై. జయబాబు, వివిధ విభాగాధిపతులు, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్లోర్టిఫైడ్ రైస్‌లో ఎన్నో పోషకాలు లభిస్తాయి

*- రేషన్ బియ్యం అమ్ముకోకండి*
*- 10 రూ కోసం అమ్ముకుంటే పోషకాహారాం కోల్పోతారు*
*- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సబ్యులు*
*- పాలూరి సత్యానందం*

**కోనసీమ బ్యూరో, నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**



ప్రదానమంత్రి నరేంద్రమోదీ గరీబా కల్యాణ్ యోజన పథకం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా ఒక్కొక్కరికి 5 కేజీల ఉచిత బియ్యం ఇస్తుంది.దేశవ్యాప్తంగా బిపిఎల్ కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడం కోసం ప్రతినెల ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నారని పాలూరి తెలిపారు.అర్హులందరూ బియ్యం తీసుకొంటున్నా చాలామంది ఒండుకోవడం లేదని,ఈబియ్యం అన్నం మెత్తగా ఉంటుందని, పురుగులుంటాయని అపోహతో ఇష్ట పడథం లేదన్నారు .అలాం టివార్కి తాజాగా నిపుణులు ఈ బియ్యం ప్రయోజనాలు వెల్లడించారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారుల కు అందించే ఫ్లోర్టిఫైడ్ రైస్ లో ఎన్నో పోషకాలు ఉంటాయని ఇటీవలే ఇన్స్టి ట్యూట్ అప్ న్యూట్రిషన్ తెలిపింది. ఈబియ్యంలో అదనంగా జింక్, విటమిన్,ఏ దయమిన్ ,రీబోఫ్లావిన్, నియాసిన్, విటమిన్ బి6 పోషకాలు కలుపుతారని ఇలా ప్రోసెస్ చేసిన బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం ద్వారా మహిళల్లో రక్తహీనత సమస్య అధికమిం చవచ్చని, చిన్నపిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ని ప్రయోజనాలున్న రేషన్ బియ్యాన్ని ఒండుకో కుండా బయటకు తక్కువ ధరకే అమ్ముకొంటారు. పోషకాలున్న ఈబియ్యం తినడం మాని అమ్ముకుంటే ఆరోగ్య పరంగా నష్టపోతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పోషక విలువలను పెంచేందుకు ఆహారానికి కృత్రిమ విటమిన్లు కలిపి బలవర్ధకం చేయడాన్ని ఫోర్టిఫైడ్ అంటారు. ఈవిదానంలో బియ్యాన్ని పిండిగా మార్చి దానికి ఐరన్,ఫోలిక్ యాసిడ్ విటమిన్ బి12 వంటి విటమిన్లు, ,పోషకాలు కలిపి ఆపిండిని తిరిగి బియ్యం రూపంలో మార్చుతారు.ప్రతి 99కిలోల బియ్యానికి ఒక కిలో పోర్టిఫైడ్ బియ్యం కెన్నెల్స్ మిక్స్ చేస్తారు.బియ్యం కడిగేటప్పుడు బియ్యం తేలతాయి అవి ప్లాస్టిక్ బియ్యం కాదు విటమిన్లు కూడిన బియ్యం ఆబియ్యం పారేయవద్దని పాలూరి కోరారు .



# ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన భాజపా నేతలు

**ప్రత్తిపాడు నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**

భారతీయ జనతా పార్టీ కార్యాలయం ఓపెనింగ్ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ప్రత్తిపాడు నియోజకవర్గ బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు . కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్,కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు మరియు నియోజకవర్గ నాలుగు మండలాల అధ్యక్షులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.. నియోజకవర్గంలో పలు విషయాలను గూర్చి ఆయనతో చర్చించడం జరిగింది. కార్యక్రమంలో ఉమ్మిడి వెంకట్రావు మండల కేంద్ర మైన ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నిర్మాణంలో ఉన్న ఆసుపత్రికి నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని, శవ పరీక్ష గదిలో ఒకటే ఫ్రీజర్ ఉండటం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని అదనంగా మరొక ఫ్రీజర్ను ఏర్పాటు చేయాలని,దానితోపాటు ఈ ఆరోగ్య కేంద్రం నేషనల్ హైవేను అనుకొని ఉండటంవల్ల, తరచూ ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. ఏ ప్రమాదం జరిగినా ముందుగా వచ్చేది ఈ ఆసుపత్రికే అని, ప్రమాదం జరిగిన వెంటనే వారికి మెరుగైన వైద్యం అందడం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా ఒక ఆర్థోపెడిక్ డాక్టర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై ఆరోగ్య శాఖ మంత్రి అనుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారని ఉమ్మిడి మీడియాకు తెలిపారు.

# ఆంధ్ర క్రికెట్ జట్టుకు ఎంపికైన సాహితీ శ్రీ

**దేవరపల్లి , నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**



అంబటి సత్యనారాయణ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ లో 9 వ తరగతి చదువుతున్న ఓరుగంటి సాహితీ శ్రీ విజయ నగరం లో జరిగిన రాష్ట్ర ప్రాబబుల్ లో ప్రతిభ కనబరచి అండర్ 15 మహిళ ఆంధ్ర క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు, నవంబర్ 21 నుంచి 29 వరకు కటక్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీ లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని సాహితీ శ్రీ ని పీఎంసీ చైర్మన్ వేముల రాజు ,ఉపాద్యాయులు ,గ్రామస్తు లు అభినందించారు. ఈమె గత సంవత్సరం డిసెంబర్ లో వడొదరలో జరిగిన రాష్ట్ర జట్టుకు, ఎంపిక అయ్యిందని, పల్లంట్ల లో జరిగిన అండర్ 17 పశ్చిమ గోదావరి జట్టుకు కెప్టెన్ గా చేసి మూడవ స్థానం సాధించి పెట్టింది.

# ప్రభుత్వం నిబంధనల మేరకే ఉచిత గ్యాస్ సిలెండర్ : తహసిల్దార్ వెంకటేశ్వరి

**అంబాజీపేట, నవంబరు 8, ( ప్రభాతవార్త ) :**

దీపం పథకంలో భాగంగా ప్రభుత్వ నిబంధనల మేరకే ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఉచిత గ్యాస్ వర్తిస్తుందని తహసీల్దార్ జె. వెంకటేశ్వరి అన్నారు. ఏడాదికి మూడు సిలండర్లు మాత్రమే ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందన్నారు. ఆధార్, ఈకేవైసీ చేయించుకోని వారు తక్షణమే దగ్గరలో ఉన్న గ్యాస్ కంపెనీల వద్దగాని,డెలివరీబాయ్స్ వద్దగాని చేయించుకోవాలని సూచించారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న యువకుడు అరెస్టు

**ప్రత్తిపాడు నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**

21 కేజీల గంజాయి అక్రమ రవాణా చేస్తున్న యువకుడుని ప్రత్తిపాడు పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీఐ బి సూర్య అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా సూర్యపేట మండలం గ్రామానికి చెందిన కోలా మణికంఠ అలియాస్ మణిదీప్, గంజాయి కి బానిస అయ్యి, గంజాయి త్రాగుతూ మిగిలిన గంజాయిని అక్రమ రవాణా చేస్తూ ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ డబ్బులు సంపాదిస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు. ముద్దాయి ఈ గంజాయినిఒడిస్సా అటవీ ప్రాంతం నుండి తెచ్చి హైదరాబాదు కి తరలిస్తూ శుక్రవారం జాతీయ రహదారి రాచపల్లి జంక్షన్ వద్ద గంజాయితో ఉండగా అదుపులో తీసుకుని అరెస్టు చేసి రిమాండ్ కి పంపినట్లు ప్రత్తిపాడు ఎస్సై ఎస్. లక్ష్మీకాంతం తెలియజేశారు



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సిఐ సూర్య అప్పారావు

## సీతారామ జూనియర్ కళాశాలలో చట్టాలపై అవగాహన సదస్సు



**శంఖవరం నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**

సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాడు సిఐ నాగ అప్పారావు పేర్కొన్నారు. మండలంలోని కత్తిపూడి లో గల సీతారామ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ చట్టాలు నియమ నిబంధనలు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా సిఐ నాగ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులకు చదివే ముఖ్యమని ప్రేమ పేరిట విలువైన జీవితం నాశనం చేసుకోవద్దు అన్నారు. ప్రమాద సమయాల్లో అధైర్య పడకుండా ధైర్యంగా ముందు కు సాగుతూ ఇతరులకు సహాయం చేయాల న్నారు .ప్రభుత్వం దిశ ఫోక్సు చట్టం ద్వారా కఠినంగా శిక్షిస్తుందని, విద్యార్థులంతా చదువుతో పాటు చట్టాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఎస్సై శ్రీ హరి బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి అని వ్యక్తిగత విషయాలు సోషల్ మీడియాలో పంచుకోవడం సైబర్ నేరగాళ్లకు మనమే అవకాశం ఇచ్చిన వాళ్ళు అవుతున్నామన్నారు. మనమందరము సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. సులభతర సంపాదన కొరకు నేరగాళ్లు ప్రయత్నిస్తూ ఉంటారని, ఆన్లైన్లో బలమైన పాస్వర్డ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ర్యాగింగ్ పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరబాబు ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అక్క రావు అధ్యాప కులు సుబ్రమణ్యం ,చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

# భర్త కోసం భార్య మౌన పోరాటం

## - వేరే మహిళతో భర్త సహజీవనం చేస్తున్నాడని ఆవేదన
## - పవన్ కళ్యాణ్ స్పందించి తనకు న్యాయం చేయాలని వినతి

**పిఠాపురం, నవంబర్ 8, ( ప్రభాతవార్త ) :**

పిఠాపురం పట్టణంలో భర్త తనకు కావాలంటూ ఇద్దరు ఆడపిల్లలతో కలిసి భర్త అద్దెకు ఉంటున్న ఇంటి ఎదుట భార్య మౌన పోరాటానికి దిగిన సంఘటన చోటుచేసుకుంది. మహిళ తల్లిదండ్రులు పెంకె త్రిమూర్తులు, సరస్వతి తెలిపిన వివరాల ప్రకారం తమ కుమార్తె సౌమ్య లక్ష్మికి 2017 మార్చి 5న రాజమండ్రి లలిత నగర్ కు చెందిన



విత్తనాల రామలక్ష్మణ్ కుమార్ తో అన్నవరంలో వివాహం జరిపించామన్నారు. వీరి కొద్దికాలం బాంధవ్యంలో వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. పెళ్లయిన నాటి నుండి భర్త, అత్తింటి వారు కలిసి తీవ్రం వేధింపులకు గురి చేస్తూ వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ అదనపు కట్నం తేవాలని వేధిస్తుండడంతో అప్పట్లో స్థానిక అంగర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆ ఫిర్యాదుపై అంగర పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యిందన్నారు. పిల్లలకు తనకు అన్యాయం చేయవద్దని కలిసి ఉందామని తమ కుమార్తె ఎంత వేడుకున్నా రామలక్ష్మణ్ కుమార్ ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. తమ కుమార్తెను, మనవరాళ్లను పట్టించుకోకుండా వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని సహజీవనం చేస్తున్నా విషయాన్ని తెలుసుకుని నీకు తెల్చేందుకు వచ్చామన్నారు. ఒకపక్క కూతురు అల్లుడు వివాదం కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ ఎంత మాత్రం భయం లేకుండా సభ్య సమాజం తలదించుకునేలా కాపురాలు పెట్టడం అనేది ఎంతవరకు సమంజసం అన్నారు. తమ కుమార్తె, ఐదు, ఆరు సంవత్సరాల వయసు కలిగిన తమ మనవరాళ్లు ఎలాంటి ఆధారం లేకుండా జీవిస్తున్నారని, వారికి




న్యాయం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను వేడుకుంటు న్నామని అన్నారు.ఇప్పటికైనా తమ కుమార్తె మనవరాళ్లు, అల్లుడు కలిసి జీవించాలని కోరుకుంటున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. పిఠాపురం పట్టణంలో మౌన పోరాటం చేస్తున్న మహిళకు అండగా నిలిచేందుకు కాకినాడ టిడిపి మహిళా అధ్యక్షురాలు సత్యభామ, జనసేన వీర మహిళ వెంకట లక్ష్మి లు బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తా మని, చట్టాలలో మార్పులు తెచ్చి మహిళలకు అండదండగా నిలవాలని కోర్టులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నా మన్నారు, ఐద్వా పిఠాపురం పట్టణ అధ్యక్షురాలు కుంచే మణి, కుటుంబ సభ్యులు తదితరులు సంఘీభావం తెలియజేశారు.

# టీటీడీ పాలకమండలి సభ్యులుగా ఎమ్మెల్యే నెహ్రూ ప్రమాణస్వీకారం

## - భక్తుల సేవకు పునరంకితం జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట / గండేపల్లి నవంబర్ 8 ( ప్రభాతవార్త )**

టీటీడీ ధర్మకర్త మండలి సభ్యుడిగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి జ్యోతుల నెహ్రూతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకుని రంగనాయక మండపంలో జేఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు శ్రీవారి చిత్రపటాన్ని అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు అంతా కలిసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ ఉచిత భోజనశాలలో అన్న ప్రసాదం స్వీకరించి భక్తులను స్వయంగా భోజనం ఎలా ఉందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల వెంకటేశ్వర స్వామి సేవకులుగా సేవ చేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నా నని తిరుమలకు వచ్చే భక్తుల సేవకు పునరంకితం అవ్వడం ఆనందంగా ఉందని టీటీడీ బోర్డు సభ్యులందరం కలిసి తిరుమల పవిత్రత కాపాడడంతో పాటు తిరుమలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు, నియోజక వర్గం లోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తూతూ మంత్రంగా జిల్లా పరిషత్ సమావేశం




**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు స్థాయీ సంఘంల సమావేశములు 1,2,4, 7 స్థాయి సంఘములకు జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు. 3 వ స్థాయీ సంఘ సమావేశమునకు జిల్లా ప్రజా పరిషత్ గౌరవ వైస్ ఛైర్ పర్సన్ బుర్రా అనుబాబు అధ్యక్షత వహించారు,5 వ స్థాయీ సంఘము సమావేశమునకు స్థాయీ సంఘ ఛైర్మన్ గౌరవ జెడ్.పి.టి.సి. సభ్యురాలు రొంగల పద్మావతి అధ్యక్షత వహించారు. 6 వ స్థాయీ సంఘ సమావేశమునకు స్థాయీ సంఘ ఛైర్ పర్సన్, జిల్లా ప్రజా పరిషత్ వైస్ ఛైర్ పర్సన్ మేరుగు పద్మలత అధ్యక్షత వహించారు. అనంతరం అధ్యక్షులు విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ సభను కేవలము పంచాయతీరాజ్ చట్ట పరిధి మేరకు మాత్రమే ఏర్పాటు చేశామని . ప్రస్తుతం మన ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈ సమావేశము నందు ఏ విధమైన తీర్మానములు ఆమోదించకుండాను ఎటువంటి రివ్యూలను నిర్వహించకుండా సమావేశమును ముగిస్తున్నామని సభ్యులు సహకరించాలని కోరారు.తదుపరి నిర్వహించు సమావేశం నందు అన్ని అంశములను కూలంకశముగా చర్చించగలమని తెలిపారు. అనంతరం ముఖ్య కార్యనిర్వహణ అధికారి వివిఎస్. లక్ష్మణరావు సభకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మీడియా మిత్రులకు పరిచయం చేసుకుని, ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధ్యక్షుల వారు తెలియజేసిన వివరములను తిరిగి సభ్యులకు వివరించి ఈ సభను ముగించి, ఎన్నికల కోడ్ అనంతరముఉ నిర్వహించు సమావేశమునందు పూర్తిస్థాయి సమావేశమును ఏర్పాటు చేసి రివ్యూలు సభ్యుల ప్రశ్నలకు ఆయా శాఖల నుండి వివరములు సమర్పించగలమని తెలిపారు. సమావేశానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు,ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి, జడ్పిటిసి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దాపురంలో ఏరియా హాస్పిటల్ కల సహకారమెప్పుడు





**పెద్దాపురం, నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏరియా హాస్పిటల్ గా మారుతుంది అన్న కల ఎప్పుడు సహకారం అవుతుందోనని సిపిఐ పార్టీ నాయకులు విస్మయం వ్యక్తం చేశారు, పీహెచ్సీగా ఉన్న దానిలో వంద పడకల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి శుక్రవారం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం సూపర్డెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి క్రాంతి కుమార్ మాట్లాడుతూ 15 ఏళ్ళ క్రితం ఏరియా హాస్పట్లగా వంద పడకల హాస్పటల్గా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతిపాదనతోనే ఆగిపోయిందన్నారు. డివిజన్లో కేంద్రం లో రోజుకు 5 వందల మంది వరకు ఒపీ ఉంటున్నా పెద్దాపురం హాస్పటల్ ని మాత్రం ఏరియా హాస్పట్లగా మార్చలేదన్నారు. గతంలో ఉపముఖ్య మంత్రిగా పనిచేసిన ఇప్పటి ఎమ్మెల్యే చిన రాజప్ప ఏరియా హాస్పట ల్ గా మారుస్తామని భవనం నిర్మిం చారని, కానీ ఆసుపత్రి లో మార్పు రాలేదన్నారు. పెద్దాపురం ప్రతిపదన నాడు అనపర్తి, నేడు పిఠాపురం కు మారిపోయాయన్నారు.అనపర్తి పిఠాపురం లానే పెద్దాపురం హాస్పెటల్ ని ఏరియా హాస్పెటల్ గా మార్చాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆసుపత్రి సూపెండెంట్ సతీష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నీలపాల సూరిబాబు, సిరిపురపు శ్రీనివాస్, కేదారి నాగు, డి సత్యనారాయణ, డి కృష్ణ, కూనిరెడ్డి అప్పన్న, నెక్కల నరసింహ మూర్తి, చింతల సత్యనారాయణ, వడ్డీ సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, సిరిపురపు మరిడియ్య, యాసలపు రమేష్, డి సత్యవతి, జి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి వార్షిక మహోత్సవాలు ఆరంభం

**కోనసీమ బ్యూరో (మండపేట) ( ప్రభాతవార్త ) :**

మండపేట గోల్డ్ మార్కెట్ లో వేయించేసి ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 50 వ వార్షిక నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ఆరంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రముఖ వ్యాపారవేత్త సంకా శివాజీ, అనురాధ దంపతులు కలస్థాపన చేసి నవరాత్రి ఉత్సవాల లో ప్రారంభించారు. అనంతరం ఆలయం వద్ద విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండపేట పట్టణ వీర బ్రహ్మేంద్ర స్వర్ణకార సంఘం అధ్యక్షు



లు వెదురుపర్తి రామకృష్ణ ప్రసాద్, త్రిపురారి వీరభద్రరావు, పట్నాల రుద్రయ్యా చారి, వైస్ ప్రెసిడెంట్ శెంబాన అమర్నాథ్, జాయింట్ సెక్రెటరీ దొంతాభక్తుని ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లక రామకృష్ణ, నరిగిరి కృష్ణ, శివకోటి సోమశేఖర్, ధవళేశ్వరపు బ్రహ్మాజీ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లి నగర్ అగ్ని బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి : కర్నాకుల

**జగ్గంపేట గండేపల్లి నవంబర్ 8 ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో భద్రాసి శివ ఇల్లుకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా దగ్ధమయ్యింది. దీంతోఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాలిపోయిన ఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ భద్రాసి శివ నిన్న రాత్రి తన పిల్లలకు అనారోగ్యంగా ఉండడంతో ఆస్పత్రికి తీసుకువెళ్ళిన సందర్భంలో రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన తన ఇల్లు కాలి బూడిద అయిందని అన్నారు. చుట్టుప్రక్కల వారు నిద్రలేచే సమయానికి ఉవ్వెత్తున మంటలు ఎగిసిపడ్డాయని స్థానికులు ఆర్పే ప్రయత్నం చేసిన మొత్తం కాలి బూడిదైందన్నారు. బాధితుడు రెక్క ఆడితేనేగాని డొక్కాడని పరిస్థితని రోజు కూలీ చేస్తూ తన




కుటుంబాన్ని పోషించుకుంటాడని అన్నారు. దగ్ధమైన పాకలో పక్కింటి ఆంధ్ర అనే వ్యక్తి బైకు కూడా దగ్ధమైందన్నారు. బాధితుడు రూపాయి రూపాయి కూడా పెట్టి పిల్లల చదువుల కై దాచుకున్న లక్ష రూపాయల నగదు,ఫ్రిడ్జ్,మంచం, డ్రెస్సింగ్ టేబుల్ వంటి విలువైన సామాగ్రి, వంట సామాన్లు మొత్తం కాలిపోయాయి అన్నారు. సర్వం కోల్పోయాడన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని పక్కా ఇల్లు నిర్మించు కొనుటకు ఆర్థిక సహకారం అందించాలని దగ్ధమైన ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, బి సురేష్, జాను, డాన్ శ్రీను, సోమరాజు, అర్జున్ , ఆంధ్ర తదితరులు పాల్గొన్నారు.

# ఐపీపీబీ ఖాతాలు తెరిచేందుకు ప్రత్యేక శిబిరాలు

## తపాలా సూపరింటెండెంట్ నవీన్ కుమార్

**అమలాపురం, నవంబరు 8, ( ప్రభాతవార్త ) :**

రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రతీ సచివాలయం పరిధిలో ఐపీపీబీ ఖాతాలు తెరిచేందుకు,ఎన్పీసీఐ యాక్ట్ వేషన్ కోసం ఈ నెల 15వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు అమలాపురం తపాలా సూపరింటెండెంట్ ఆర్ నవీన్ కుమార్ తెలిపారు.18 సంవత్స రాలు నిండిన ప్రతీ ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ సామాజిక ప్రయోజ నాలు పొందేందుకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్సఫర్ (డీబీటీ ) లబ్ది దారుల బ్యాంకు,తపాలా ఖాతాలకు ఎన్పీసీఐ లింక్ ను ఆక్టివ్ చేయించు కోవా లన్నారు. అమలాపురం డివిజన్ పరిధిలో సుమారు 1.5 లక్షల మంది ఎన్పీసీఐ మ్యాపింగ్ లో ఆధార్ అను సంధానం కాకపోవడం వలన వారికి సంక్షేమ పథకాలు అందే అవ కాశాలు లేవన్నారు. ఎన్పీసీఐ యాక్ట్ వేషన్ కు సంబంధించి తపాలా శాఖలో ఐపీపీబీ ఖాతా ఉంటె వెంటనే ఎన్పిసిఐ లింక్ చేయించు కోవాలని, ఖాతా లేని వారు ఆధార్ నెంబర్ తో సమీపంలోని తపాలా కార్యా లయము లో ఐపీపీబీ



ఖాతా తెరిచి ఎన్పీసీఐ యాక్ట్ వేషన్ చేయించు కోవాలని దీనీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిభిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని నవీన్ కుమార్ కోరారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయబడినది.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No 64863/96.
Editor : *Damerla Sai Baba. *Responsible for s election of News-under the PRB Act. Regd. No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# లేడీస్ టైలర్ల 'బ్లాడ్‌టచ్' ఇకపై కుదరదు!



నాగరిక దేశంలో ఇప్పటికే అధునాతన దుస్తుల పేరిట ఆడవాళ్ల దుస్తుల కొలతలకు మగ టైలర్‌లను ఆశ్రయించడం కద్దు. అందుకే లేడీస్ టైలర్‌లు ఊరికో వీధికో తమ డిజైనింగ్‌తో ఆడవాళ్ల కొలతలు కూడ తీసుకుంటున్నారు. ఇంత ఆధునికత పెరిగినా మహిళల దుస్తుల కొలతలకు ఇంకా 'లేడీస్ టైలర్స్'గా పేరు పడిన మగవాళ్లా! అనుకున్నారో ఏమో ఉత్తరప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యులు మహిళల దుస్తుల కొలతలను పురుష టైలర్లు తీసుకోరాదని పురుషుల దురుద్దేశాల మాటెలా ఉన్నా గుడ్ టచ్, బ్యాడ్‌టచ్‌లు విస్తృతంగా అప్రమత్తమవుతున్న దశలో యుపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

పురుషుల దురుద్దేశాలను నిరోధించడంతో పాటు 'బ్యాడ్ టచ్' నుంచి మహిళలను చేందుకు గానూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కీలక ప్రతిపాదనలు చేసింది. మహిళల దుస్తుల కొలతలను పురుష దర్జీలు తీసుకోకూడదని ప్రదర్శన. అమ్మాయిల శిరోజాలను కత్తిరించే పనులు కూడా చేయ కూడదని ప్రతిపాదించింది. ఈ మేరకు మహిళా కమిషన్ సభ్యురాలు మానీ అగర్వాల్ ఏర్పాటు. ఇటీవల జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనలు వేసినారు. ఇలాంటి వృత్తుల్లో ఉన్న పురుషులు అమ్మాయిలను అసభ్యంగా తాకుతూ వేధించేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాంటి వాటి నుంచి మహిళలను రక్షించేందుకే ఈ ప్రతిపాదనలు చేశారు అని హిమానీ అగర్వాల్ తెలిపారు.

కమిషన్ చేసిన ప్రతిపాదనలు :

- అమ్మాయిల దుస్తులు (మహిళలు బట్టలు) కొలతలు మహిళలు మాత్రమే తీసుకోవాలి. ఈ ప్రాంతాలలో సిసి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
- ఇక సెంటర్లలో మహిళా కస్టమర్లకు అమ్మాయిలే సేవలందించాలి.
- జిమ్, యోగా సెంటర్లలో అమ్మాయిలకు మహిళా ట్రైలర్స్ ఉండాలి. అలాంటి జిమ్‌లను తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయాలి.
- స్కూల్ బస్సుల్లో తప్పనిసరిగా మహిళా ఆయా లేదా ఉపాధ్యాయిని ఉండాలి. డ్రామా ఆర్ట్ సెంటర్లలో అమ్మాయిలకు మహిళా డ్యాన్స్ టీచర్లను ఏర్పాటు చేయాలి.
- మహిళల వస్తువులను విక్రయించే దుకాణాల్లో తప్పని సరిగా మహిళా సిబ్బందే ఉండాలి.
- కోచింగ్ సెంటర్లలో సిసిటీవీలు ఏర్పాటు చేయాలి. □

# మహిళా సాధికారతకు పాటుపడుతూ..



సరిగ్గా 12 ఏళ్ల క్రితం.. ఢిల్లీలో కదులుతున్న బస్సులో నిర్భయపై జరిగిన అత్యాచార ఘటన ఇప్పటికీ ప్రతి ఆడపిల్ల వెన్నులో వణుకు పుట్టిస్తుంది. ఇది తలచుకొని బాధపడని వారు లేరు. కానీ బాధపడుతూ కూర్చోవడం సమస్యకు పరిష్కారం కాదనుకుంది అపర్ణా రాజవత్. ఆ సమయంలో లండన్‌లో ఉద్యోగం చేస్తున్న ఆమె.. తన మాతృదేశంలో జరిగిన ఈ ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఉద్యోగానికి రాజీనామా చేసి వెంటనే ఇండియాకు చేరుకుంది. అది అత్యాచారమైనా, హింసైనా.. తిప్పికొట్టేలా మహిళల్ని తీర్చిదిద్దుకుందామె.

ఈ ఆలోచనతోనే 'పింక్ బెల్ట్ మిషన్'కు శ్రీకారం చుట్టిన అపర్ణ.. ఈ వేదికగా లక్షలాది మంది అమ్మాయిలు, మహిళలకు ఆత్మరక్షణ విద్యలు నేర్పుతోంది. సమాజంలో మార్పు కోసం ఆమె చేస్తోన్న ఈ ప్రయత్నమే.. ఆమె జీవితాన్ని ఆవిష్కరించింది. ప్రముఖ హాలీవుడ్ దర్శకనిర్మాత జాన్ మెక్ క్రెట్ 'పింక్ బెల్ట్' పేరుతో రూపొందించిన ఆమె జీవిత కథ అనేక అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శితమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ కరాటే క్వీన్ స్ఫూర్తి గాథ.. మీరూ చదివేయండి!

**నాకేదీ చేతకాదన్నారు! ..** అపర్ణది ఆగ్రాకు చెందిన రాజపుత్రుల కుటుంబం, ఆమెకు ముగ్గురు అక్కచెల్లెళ్లు, ఇద్దరు సోదరులు ఉన్నారు. రాజవంశమే అయినా ఆమె కుటుంబంలో ఆడపిల్లలపై ఆంక్షలు ఎక్కువగా ఉండేవి.'అమ్మాయిలు బలహీనులు అన్న భావన మా కుటుంబంలో ఎక్కువగా ఉండేది. అందుకే ప్రతి విషయంలోనూ మా నలుగురు అక్కచెల్లెళ్లను మా సోదరులతో పోల్చేవారు. దాంతో వాళ్లు కూడా మాకేదీ చేత కాదంటూ ఆటపట్టించేవారు. స్కూల్లోనూ ఇలాంటి పరిస్థితే ఎదురైంది. సైక్లింగ్, బైక్ రైడింగ్ పోటీల్లో అమ్మాయిల్ని పక్కన పెట్టి అబ్బాయిల్నే తీసుకునే వారు. ఇది నాకు నచ్చకపోయేది. దాంతో ఎవరేమనుకున్నా పట్టించుకోకుండా నేనే దూకుడుగా వెళ్లి పోటీల్లో పాల్గొనేదాన్ని. అది చూసి కొంతమంది అమ్మాయిలు పోటీల్లో పాల్గొనేందుకు ముందుకొచ్చేవారు. ఇలా



ఈ పరిణామా లన్నీ చూశాక బలాబలాల విషయంలో అమ్మాయిలూ అబ్బాయి లకు ఏమాత్రం తీసిపోరన్న విషయం చాటిచెప్పాలనుకున్నా.. ఈ ఆలోచనే నన్ను టామ్బాయ్లా పెంచేలా చేసింది.. అంటోంది అపర్ణ. ఇలా చిన్నతనంలోనే మహిళా సాధికారతకు పాటుపడాలన్న బీజం ఆమె మనసులో నాటుకుంది.

**16 సార్లు జాతీయ ఛాంపియంగా! ..** పంతంతోనే కరాటే నేర్చుకుంది అపర్ణ. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటూ దేశానికి పతకాల పంట పండించింది. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. 16 సార్లు మార్షల్ ఆర్ట్స్‌లో మహిళల జాతీయ ఛాంపియన్‌గా నిలిచిందామె. అయితే ఆ తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంతో ఆమె క్రీడాకారిణి ముగిసిపోయింది. ఇప్పటికే ఆంగ్ల సాహిత్యం, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాస్టర్స్ డిగ్రీ పట్టా అందుకున్న ఈ కరాటే క్వీన్.. ఆపై లండన్ వెళ్లిపోయింది. అక్కడే టూర్ మేనేజర్‌గా ఉద్యోగం చేయడం ప్రారంభించింది. ఇలా కొన్నేళ్లు గడిచాయి. అయితే లండన్‌లో స్థిరపడినా... మాతృదేశం, ఇక్కడి మహిళల పరిస్థితులను తెలుసుకుంటూనే ఉండేది అపర్ణ. ఈ విధంగానే 2012లో జరిగిన నిర్భయ హత్యోదంతం ఆమెను ఆ దేశంలో నిలవనివ్వలేదు.

**నిర్భయ ఘటనతో..!** 'నిర్భయ ఘటన తర్వాత మన దేశంలో ఆడపిల్లల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో నాకు అర్థమైంది. అయితే నేను అందరిలా బాధపడుతూ కూర్చోవాలనుకోలేదు. ఇలాంటి అఘాయిత్యా స్వయంగా ఎదుర్కొనేలా అమ్మాయిల్ని, మహిళల్ని ఆదిపరాశక్తుల్లా తయారుచేయాలనుకున్నా. ఈ ఆశయంతోనే లండన్‌లో ఉద్యోగం వదిలేసి భారత్ చేరుకున్నా.. నిర్భయ కేసును ఫాలో అవడం మొదలుపెట్టా.. మరోవైపు మన దేశంలో అమ్మాయిల రక్షణపై ఓ చిన్నపాటి అధ్యయనం కూడా చేశా. ఈ నేపథ్యంలోనే ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, ఆమ్ల దాడులు, సామూహిక అత్యాచారాల గురించిన చేదు నిజాలెన్నో తెలుసుకున్నారు. ఆ క్షణమే ఈ పరిస్థితిని మార్చాలని సంకల్పించుకున్నా..ఖి అంటోన్న అపర్ణ.. ఈ కోరికనే 2016లో ఖిపింక్ బెల్ట్ మిషన్‌ఖి అనే స్వచ్ఛందం సంస్థను ప్రారంభించింది.

**అతివలకు పంచ సూత్రాలు !** మహిళలను శారీరకంగా, మానసికంగా, ఎమోషనల్గా, న్యాయపరంగా, సాంకేతికంగా.. ఇలా ఈ ఐదు అంశాల్లో అభివృద్ధి చేయడమే ఈ ఎన్జీవో లక్ష్యం! 'సాధారణంగా గులాబీ రంగును మహిళలకు సంబంధించిన కలర్‌గా అందించారు. ఇక నా దృష్టి" కరాటే బెల్ట్ శక్తిసామర్థ్యాలకు ప్రతీక. ఇలా ఈ రెండింటి కలయికతో మహిళా శక్తిని ఇవ్వడానికి ఎన్జీవోకు పింక్ బెల్ట్‌ఖి అని పేరు పెట్టా. ఈ వేదికగా మన దేశంలో మహిళలకు న్యాయపరంగా ఉన్న హక్కులపై అవగాహన కల్పిస్తున్నా. అలాగే వారిని శారీరకంగా, మానసికంగా, ఎమోషనల్‌గా దృఢంగా తయారుచేయడానికి ఆత్మరక్షణ విద్యలు నేర్పుతున్నా. .సాంకేతిక పరంగానూ మన సమాజంలో మహిళలు మోసపోతున్నారు. మహిళల రక్షణ కోసం వస్తోన్న టూల్స్ / గ్యాడ్జెట్స్ వాడకం గురించి వివరిస్తున్నాను. తన ఎన్జీవో గురించి చెప్పింది.. మహిళలను గౌరవించేలా, అందరిలోనూ వారిని సమానంగా చూడాలంటూ ప్రత్యేక సెషన్ల ద్వారా చైతన్యం కలిగిస్తోందామె. □

# కొత్త లుక్‌లో కుర్తీ స్కర్ట్

ఫ్యాషన్ ఫ్యాషన్









సల్వార్ ప్యాంటు, పటియాలా, లెగ్గింగ్, జీన్సు, పలాజో... ఇలా ఇప్పటివరకూ కుర్తీ కింద వేసుకునే ప్యాంటుల్ని మార్చుతూనే ఫ్యాషన్లు వచ్చాయి. అందుకు పూర్తి భిన్నంగా ఇంకాస్త ట్రెండీగా వచ్చిందే ఈ పొడవు కుర్తీ స్కర్ట్ ఫ్యాషన్. ఇది ఏకంగా ప్యాంటునే పక్కకు తోసి కుర్తీ కిందకు స్కర్ట్‌ని మ్యాచ్ చేసింది మరి.కుర్తీ స్కర్ట్... కొత్త లుక్! కుర్తీ... ఎంత హుందాగా ఉంటుందో అంత ఫ్యాషన్‌గానూ సౌకర్యంగానూ ఉంటుంది. డిజైన్‌లను బట్టి ఇటు క్యాజువల్ వేర్‌గానూ అటు పండుగలూ ప్రత్యేక సందర్భాలకూ ధరించొచ్చు. వీటిలో మోడ్రన్‌గా కుట్టినవాటినీ సందర్భానికి తగ్గట్లు తొడిగేయొచ్చు. అందుకే, సంవత్సరాలు గడిచినా.. కొత్త పోకడలు ఎన్ని పుట్టుకొచ్చినా.. కుర్తీల ఫ్యాషన్ మాత్రం ఎవర్‌గ్రీన్‌గానే ఉంది. కొత్త కాంబినేషన్.. నిజానికి అలా ఉండడానికి మరో కారణం ఫ్యాషన్ గురూలు కుర్తీని మార్చకపోయినా దాని కింద వేసే ప్యాంట్లలో తరచూ కొత్త డిజైన్లను తీసుకురావడమే. అవును మరి, కుర్తీ కింద మామూలు ప్యాంటు వేసినపుడు లుక్ ఒకలా ఉంటే... జీన్సు, లెగ్గింగ్ వేసినప్పుడు మరోలా ఉంటుంది.

## చెలి చిట్కా

పాదాలను నీళ్ళలోనే ఉంచి ప్యూమిక్ స్టోక్‌తో పాదాల మీద మడమల మీద పగుళ్లను మూడు- నాలుగు నిమిషాలపాటు రుద్దండి. దీని వలన పాదాలపై పేరుకొన్న మట్టి వచ్చేస్తుంది. □

# కూరల కోసం అరలు..



ఎక్కువ రకాల కూరగాయలు తరిగేటప్పుడు చాపింగ్ బోర్డ్ మీద విడివిడిగా బోర్డ్ విత్ కంటెయినర్స్ దీనికి నాలుగు అరలుం టాయి. క్యారెట్, క్యాప్సి కం, ఉల్లి, టొమాటో, ఇలా ఏవైనా కావచ్చు. ఒకోనకదాన్నీ తరగగానే ఒక్కో అరలో వేసేస్తే.. కలిసిపోకుండా విడిగా ఉంటాయి. అన్నీ కట్ చేశాక.. తాలింపులో ఒకదాని తర్వాత ఒకటి చొప్పున తేలిగ్గా వేసేయొచ్చు. బాగుంది కదూ! □

## ఆరోగ్య భాగ్యం

# గర్భధారణ-క్షయవ్యాధి 2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఆక్టివ్ టి.బి లక్షణాలు లంగ్స్‌లో కాని ఇతర అవయావాల్లో కాని కనినపంచి వ్యాధి లక్షణాలు ప్రస్ఫుటంగా కన్పిస్తాయి. ఇది ఇతర దేశాలతో పోలిస్తే 20% ఇండియాలో ఎక్కువ. ప్రతి 600 మందిలో ఒకరు గర్భ ధారణ సమయంలో క్షయతో బాదపడుతున్నారు. ముఖ్యంగా దక్షిణాదికన్నా ఉత్తరాదిలో ఎక్కువ. పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా వుంది. క్షయవ్యాధి డయాబెటిస్, ఎచ్ఐవి వున్న, ఆల్కహాల్, పొగ త్రాగే అలవాటున్న తీవ్రతరమవుతుంది. పోషకాహార లోపం, రక్తహీనత, అపరిశుభ్రత క్షయవ్యాధిని ఎక్కువ చేస్తాయి. క్షయవ్యాధి వున్న వాళ్లల్లో బహిష్టులోపాలు, వంధ్యత్వం ఎంకోమెట్రైటిస్, ట్యూబ్స్ మూసుకొని పోవడం, హార్మోన్ల ఇంబాలెన్స్, అబార్షన్స్ కావడం, గర్భం రాకపోవడం, బ్లీడింగ్ కావడం వంటి అనేక సమస్యలేర్పడుతాయి. అందుకే చాలామంది టిబి వున్నవాళ్ళు పెళ్లి చేసుకోవచ్చా? ప్లిలు పుడతారా?పుట్టిన వాళ్లకు క్షయవ్యాధి వస్తుందా? వస్తే నరబతుకుతారా? అని బాధపడుతుంటారు. ప్రతి సంవత్సరం 1.8% క్రొత్త కేసులు నమోదు అవుతూనే వున్నాయి.

ఆఫ్రికాలోనే కాదు అభివృద్ధి చెందిన లండన్‌లో కూడా 46.3% కేసులు ఎక్కువగా వున్నాయి. గర్భధారణలో క్షయవ్యాధి వల్ల 3.1% కాంప్లికేషన్ వస్తాయి. 8.6% కేసుల్లో బి.పి ఎక్కువ వుతుంది. 5.8% మందిలో శ్వాసకోశ సమస్యలు, 2.9% మందిలో ప్లాసెంటా సమస్యలుంఆయి. కాంప్లికేషన్స్ అబార్షన్ కావడం. పిండ ఎదుగుదల సరిగా లేక పోవడం, పిండం ఎదుగుదల వల్ల లంగ్‌కొలాప్స్ రావడం, నెలలు నిండకుండా కాన్పు కావడం, రక్తహీనత, వికారం, నిస్సత్తువ, శ్వాసకోశ సమస్యలు ఉంటాయి. పిల్లలు బరువు తక్కువగా వుంటారు. పుట్టిన తర్వాత టి.బి. ఎఫెక్ట్ అవుతుంది. రక్తం, అల్సర్ ద్వారా ఉమ్మనీటి ద్వారా, తల్లిపాల ద్వారా తల్లి నుండి బ్డికు క్షయవ్యాధి వస్తుంది. పుట్టుకతో టి.బి. రాదు. కాని, నియోనాటల్ టి.వి. వచ్చే అవకాశముంది. కాబట్టి పుట్టిన వెంటనే పిల్లలకి బి.సి.జి వాక్సిన్ వేస్తారు. తల్లికి వున్నట్లయితే చంటిప్లిలకి చర్మం పరీక్ష ద్వారా నిర్ధారణ చేసి 3 నెలలు నియోనాటల్ టి.బి. మందుల్ని తక్కువ డోస్‌లో ఇచ్చి నయం అయిన తర్వాతనే బి.సి.జి వాక్సిన్ వేస్తారు. పిల్లల్లో, క్షయ వ్యాధి వున్నప్పుడు పిల్లలు పాలు త్రాగ లేరు. చిరాకు,పొట్ట ఉబ్బరం, జ్వరం, లివర్, స్ప్లీన్ వాపు ఊపిరాడక ఇబ్బంది పడడం, వికారం, లింఫ్ గ్రంథుల వాపు ఉంటుంది. 38% కేసుల్ని గుర్తించలేదు. 22% కేసుల్ని గుర్తించి చికిత్స అందచేయవచ్చు. తల్లిలో గర్భధారణలో మొదటి ట్రైమిష్టర్ (45 టి.బి తర్వాతనే) వ్యాధిని గుర్తించగలము. టి.బి. మందుల్ని మెల్లగా డోస్



పెంచుతూ వైద్య పర్యవేక్షణలో వాడాలి. వెన్నెముక, అబ్డామినల్ టి.బి. వుండే కాన్పు కష్టం అవుతుంది. అలాంటప్పుడు కాన్పు నొప్పులుండవు కడుపునొప్పి, కడుపుబ్బరం వుంటుంది. సిజేరియన్ ఆపరేషన్ అవసరమవుతుంది. తల్లి క్షయ మందులతో పాటు విటమిన్ బి6 వాడితే టి.బి. మందుల సైడ్ ఎఫెక్ట్స్ చాలా వరకు తగ్గించబచ్చు. టిబి. మందుల వల్ల కొందరిలో దురదలు, పొక్కులు, ఇరిటేషన్ మ్చులేరనపడతాయి. తల్లి కనుక మంచి పోషకాహారం తీసుకుంటే సుఖ ప్రసవం అయిపోతుంది. తల్లి బిడ్డ ఆరోగ్యం బాగుంటుంది. □

# కార్తిక స్నానం

శ్రీ మహావిష్ణువు జలాంతర్యామిగా కార్తీకమాసంలో శ్రీ మహా విష్ణువు చెరువులలో, దిగుడు బావులలో, పిల్ల కాలువలలోనూ నివసిస్తాడని పురాణాల ద్వారా తెలుస్తోంది. అందుకే ఈ మాసంలో వాపీ, కూప, తటాకాదులలో స్నానం చేయడం ఉత్తమం. ఈ మాసం మొత్తంలో కుదరని పక్షంలో కనీసం ఒక్కరోజైనా నదీ స్నానం చేయాలని శాస్త్రవచనం. అది కూడా వీలుకాని వారు సూర్యోదయానికి ముందే, స్నానం చేసే నీటిలో గంగ, యమున, గోదావరి, కృష్ణ, కావేరి, నర్మద, తపతి, సింధు మొదలైన సమస్త నదీజలాలను ఆవాహన చేసుకుని స్నానం చేస్తే నదీ స్నానం చేసిన ఫలితమే దక్కుతుంది. కార్తీక స్నానం వెనుక శాస్త్రీయత మానవ శరీరం ఉష్ణ శక్తికి కేంద్రంగా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఉష్ణశక్తి ఉత్పత్తి అవుతూ, బయటకు పోతూ ఉంటుంది. శరీరంలో ప్రవహిస్తున్న ఉష్ణ శక్తిని బయటకు పంపడమే స్నానం ప్రధాన ఉద్దేశం. అలా ఎప్పటికప్పుడు ఉష్ణశక్తి బయటకు పోతేనే ఉత్సాహంగా ఉంటాం. ఈ ప్రక్రియను "ఎలక్ట్రో మాగ్నెటిక్ యాక్టివిటీ" అంటారు. అందుకే మన పూర్వీకులు ఆధ్యాత్మికం, దేవుడు, భక్తి పేరు చెప్పి కార్తీకం నెల రోజులూ బ్రహ్మ ముహూర్తంలో స్నానాలు చేయమనేవారు. ఈ నెల రోజులు ఆ చల్లదనాన్ని తట్టుకోగలిగితే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని విశ్వాసం.కార్తీక మాసం అంటే చలి పుంజుకునే సమయం. ఉష్ణోగ్రత తక్కువగా ఉండే ఈ మాసం మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. జీర్ణశక్తి తగ్గుతుంది. చురుకుదనం తగ్గుతుంది. పైగా బద్ధకం పెరుగుతుంది. శరీరంలో నొప్పులు ఎక్కువ వుతాయి. నరాల బలహీనత ఉన్న వాళ్లు చలికి ముడు చుకుని పడుకోవడం వల్ల ఇంకా పెరుగుతాయి. వీటన్నింటి నుంచి ఉపశమనమే కార్తీక స్నానం. ఆరోగ్య రక్షణ కోసమే పెద్దలు ఈ నెల రోజులూ ఈ నియమం పెట్టారు. కార్తీక స్నానంతో ఔషధీ తత్వం శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసంలో వేకువ జామునే నిద్రలేచి సూర్యోదయానికి ముందే స్నానం, దైవపూజ చేస్తే బద్ధకం వదిలి రోజంతా ఉత్సాహంగా ఉండడమే కాకుండా మానసికంగా కూడా ఉల్లాసంగా ఉంటుంది. నదీ స్నానం చేయాలంటే నది వరకు నడవాలి. అంటే తెల్లవారుజామున ఇది కూడా వ్యాయామమే. పైగా నదుల్లో సహజంగా ఉండే ఔషధాలే కాకుండా నదీ పరీవాహక ప్రదేశాల్లో ఉండే ఔషధాలు కూడా నీటిలో కలుస్తాయి. ఇలాంటి నీటిలో స్నానం చేయడం ఆరోగ్యప్రదం. నదులలో స్వచ్ఛమైన నీరుండే సమయం ఇదే! నవంబరు నాటికి వర్షాలు తగ్గిపోతాయి. నదుల ఉధృతి తగ్గి వాటిలోని మలినాలన్నీ అడుగుకి చేరి నిర్మలమైన నీరు ప్రవహిస్తుంది. అందుకే స్వచ్ఛంగా ఉన్న నీటిలో స్నానం చేసేందుకు కార్తీక మాసమే అనువైన సమయం. □

ఆధ్యాత్మికం

# 'తులసి'తో అందంగా !



మచ్చలేని సౌందర్యాన్ని సొంతం మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులు కాదు.. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడ తాయి. మన ఇంట్లో ఉంటే తులసి ఆకులు కూడా ఇదే కోవకు చెందుతాయి.

మొటిమలకు..

- . తాజా తులసి ఆకులను తినడం వల్ల మొటిమలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. తాజా ఆకులను మెత్తగా చేసుకొని మొటిమలపై రాసినా ఫలితం ఉంటుంది.
- తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్ కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు.. ముఖం కాంతివంతంగా మారుతుంది.
- తులసి పొడిని రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మం రంధ్రాలు తెరుచుకొని మొటిమలు, ఇతర చర్మ సంబంధిత సమస్యలుక్రమంగా తగ్గుముఖం పడతాయి.
- .తులసి రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముకానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమంనం కలుగుతుంది.

**నల్లమచ్చలుంటే..!** ముఖంపై నల్ల మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మోతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకో సారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్ల మచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతి వంతంగా మారుతుంది. □

# వంకాయ పచ్చికారం

**కావాల్సిన పదార్థాలు..**

పావు చెంచా మెంతులు. పావు కప్పు పల్లీలు (వేరుశనగలు) ఒక టీ స్పూన్ జీలకర్ర ఒక టేబుల్ స్పూన్ నువ్వులు ఒక టేబుల్ స్పూన్ నూనె ఒక ఉల్లిపాయ తరుగు 4 పచ్చిమిరపకాయలు అర టీస్పూన్ పసుపు పావు కప్పు పచ్చి కొబ్బరి ముక్కలు పావు కప్పు పెరుగు ఒక టీ స్పూన్ అల్లం వెల్లులి పేస్ట్ పావు కప్పు నూనె 10 వంకాయలు రుచికి సరిపడా ఉప్పు 2 టేబుల్ స్పూన్ల కొత్తిమీర తరుగు

**తయారీ విధానం** ముందుగా స్టౌ ఆన్ చేసుకుని ఓ పాన్ మెంతులు, పల్లీలు వేసి లోఫ్లేమ్ వేయించుకోవాలి. పల్లీలు వేగాక ఇందులో జీలకర్ర, నువ్వులు వేసి చిటపటమనిపించాలి. ఆ తర్వాత దింపేసి మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. ఇప్పుడు అదే పాన్ లో నూనె పోసుకుని వేడి చేసుకోవాలి. అందులోనే ఉల్లిపాయ తరుగు, పచ్చిమిరపకాయలు వేసి పచ్చివాసన పోయేంతవరకు వేగనివ్వాలి. పచ్చివాసన పోయాక ఈ మిశ్రమాన్ని మిక్సీలో వేసి ఆ తర్వాత పసుపు, పచ్చి కొబ్బరి ముక్కలు, పెరుగు, అల్లం వెల్లులి పేస్ట్ వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. (అవసరమైతే మధ్యలో నీళ్లు కూడా కలుపు కోవచ్చు) పాన్ పావు కప్పు నూనె పోసుకుని వేడి చేసుకోవాలి. అందులో ముందుగానే శుభ్రంగా కడిగి మధ్యలోకి నాలుగు ముక్కలుగా చీల్చుకున్న వంకాయలను వేసి వేగనివ్వాలి. ఇప్పుడు మూత పెట్టి మీడియం ఫ్లేమ్ మెత్తగా మగ్గేవరకు ఉంచుకోవాలి. ఆ తర్వాత మూత తీసి గ్రైండ్ చేసుకున్న ఉల్లిపాయపచ్చిమిర్చి పేస్ట్, పల్లీలు నువ్వులు పొడి, ఉప్పు వేసి బాగా కలపాలి. అనంతరం ఇందులో 200 మిల్లీ లీటర్ల నీళ్లు పోసి మరోసారి కలిపి మూత పెట్టి మీడియం ఫ్లేమ్‌దగ్గరపడేవరకు ఉడికించుకోవాలి. (మధ్యమధ్యలో కలుపుతూ ఉంచాలి. లేకపోతే అడుగు పడుతుంది) కూర ఉడికిన తర్వాత కొత్తిమీర తరుగు చల్లుకుని స్టౌ ఆఫ్ చేస్తే.. టేస్టీ వంకాయ పచ్చి కారం రెడీ! 10 నిమిషాల్లో తెలంగాణ స్పెషల్ చుక్కకూర తొక్కు వేడివేడి అన్నంలో తిన్నారంటే అద్భుతమే! □

# 'జితేందర్ రెడ్డి' ప్రెస్ మీట్

రాకేష్ వర్రే టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం జితేందర్ రెడ్డి. ఉయ్యాలా జంపాలా, మజ్ను సినిమాలు తీసిన విరించి వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రెస్ మీట్ ఇటీవలే జరిగింది. హీరో రాకేష్ మాట్లాడుతూ, ఎవరికీ చెప్పొద్దు సినిమా తర్వాత, చేస్తే మంచి సినిమా చేయాలి కానీ మామూలు కంటెంట్ సినిమా చేయకూడదు అని నిర్ణయించుకున్నాను. లేట్ అయినా కానీ మంచి సినిమా చేయాలనే నేను డిసైడ్ అయ్యాను. మార్కెట్ కానీ బ్రాండ్ కానీ లేకపోతే ఏ హీరోని



పట్టించుకోరు. రాకేష్ అనే నేను ఒక బ్రాండ్‌గా ఎదిగిన రోజున నేను కొత్త వాళ్లతో సినిమా చేస్తాను. జితేందర్ రెడ్డి సినిమా నేను చేయడానికి కారణం ఈ సినిమా కథ. ఈ సినిమా పూర్తిగా చేసాం కానీ మే లో రిలీజ్ అనుకున్నాం. వేరే వేరే ఇష్యూస్ వల్ల సినిమా పోస్ట్‌పోన్ అవుతూ వచ్చింది. ఇప్పుడేం జాన్ చేస్తాం అంటున్నారు. కనీసం సినిమా చూసింది అందులో ఏం ఉందో కూడా చూడకుండా అలా మాట్లాడుతున్నారు. జితేందర్ రెడ్డి గారు ఒక ఫైటర్. ఆయన అభిమానులు ఈ సినిమా చూస్తారు. ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం నాకుంది. ఈ సినిమాకి 75 రూపీస్ తో ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నాం అని ఆయన అన్నారు. దర్శకుడు విరించి వర్మ మాట్లాడుతూ, ఈ సినిమాని డైరెక్ట్ చేయడం నేను లక్కీగా ఫీల్ అవుతున్నాను. జితేందర్ రెడ్డి కథ విన్నాక, నేను ఈ సినిమా చేయాలని డిసైడ్ అయ్యాను. ఈ సినిమాకి చాలా పెద్ద స్పాన్ ఉంది. ఈ సినిమాకి సరైన నటీనటులు, టెక్నీషియన్స్ మరియు నిర్మాత అందరూ దొరికారు. ఈ సినిమా నిర్మాత వారి సోదరుడి కథ చెప్పడం అని ముందుకొచ్చారు. ఏ విధమైన కాంప్రమైజ్ అవ్వకుండా సినిమా చేసారు. రాకేష్ నటించడమే కాకుండా నిర్మాణంలో కూడా హెల్ప్ చేసాడు. మీడియా వాళ్ళు కూడా మా సినిమాకి అందించిన సపోర్ట్‌కి థాంక్స్. మంచి సినిమాతో మీ ముందుకు వస్తున్నాం అని ప్రగాఢంగా నమ్ముతున్నాం అన్నారు. గేయ రచయిత రాంబాబు గోశాల మాట్లాడుతూ, ఈ సినిమాలో అన్ని పాటలు రాసాను. ఇంతకు ముందు అర్జున్ రెడ్డికి కంతారాకి రాసాను. వాటితో పోలిస్తే ఈ సినిమా పాటలు డిఫరెంట్‌గా ఉంటాయి. రిలీజ్ అయినా ఈ మట్టి బంగారం అనే సాంగ్ నా బెస్ట్ వర్క్ అనుకుంటాను. మజ్ను, ఉయ్యాలా జంపాల రాసాను, డైరెక్టర్ విరించి వర్మ గారు ఈ సినిమాలో అన్ని పాటలు రాసే అవకాశం ఇచ్చారు. హీరో రాకేష్ బాగా కష్టపడ్డారు. ఈ సినిమా పెద్ద హిట్ అవుతుంది అనుకుంటున్నాను అన్నారు. నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, మీడియా వాళ్లందరికీ నమస్కారం. ఈ పాటికే ఈ సినిమా ఏంటి అని అందరికీ అర్థమయ్యే ఉంటుంది. నేనే తక్కువ సినిమాలు చూసే వాణ్ణి కానీ నేను ఈ సినిమా తీశాను. ఈ సినిమా ట్రావెల్‌లో అందరితో పని చేయడం మర్చిపోలేని అనుభవం. ఈ సినిమా తీశానని తృప్తి నాకు ఉంది. నేను ఏదైతే చెప్పాలని అనుకున్నానో దాన్ని మీ అందరికీ చూపించే ప్రయత్నం చేశాను. జితేందర్ రెడ్డి జీవితం ఒక చరిత్ర. కానీ ఆ కథని చాలా బాగా చూపించారు. జగిత్యాలలో ప్రీమియర్ వేసాము. చూసిన వాళ్లు చాలా మంది కళ్లనీళ్లు పెట్టుకున్నారు. అన్నారు. రాకేష్ వర్రే, వైశాలి రాజ్, రియా సుమన్, ఛత్రపతి శేఖర్, సుబ్బరాజు, రవిప్రకాష్ పలువురు ముఖ్య పాత్రలు పోషించారు. దర్శకుడు: విరించి వర్మ, నిర్మాత: ముదుగంటి రవీందర్ రెడ్డి, సహ నిర్మాత: ఉమ రవీందర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వాణిశ్రీపొడుగు ఛాయా గ్రాహకులు: వీ ఎస్ జ్ఞాన శేఖర్ సంగీత దర్శకులు: గోపి సుందర్.

# 'కంగువ' ప్రీ రిలీజ్ ఈవెంట్

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ కంగువ. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కంగువ సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. కంగువ సినిమా ఈ నెల 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. కంగువ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైటర్ రాకేందు మౌళి మాట్లాడుతూ కంగువ ప్రీ రిలీజ్‌కు వచ్చిన పెద్దలందరికీ థ్యాంక్స్. ఈ సినిమాలో నేను డైలాగ్స్‌తో పాటు మూడు పాటలు రాశాను. స్క్రీన్ మీద సూర్యతో పాటు నా పేరు చూసుకుని హ్యాపీగా ఫీలయ్యాను. డీవోపీ వెట్రి పళనిస్వామి మాట్లాడుతూ కంగువ సినిమాకు ముందు డైరెక్టర్ శివ నేను కలిసి కొన్ని మూవీస్‌కు వర్క్ చేశాం. రాజమౌళి ఔటాఫ్ ది బాక్స్ మూవీస్‌తో సౌత్ సినిమాను వరల్డ్ స్టేజ్ మీదకు తీసుకెళ్లారు. ఆయన ఇన్స్పిరేషన్ తో మేము కంగువ అటెంప్ట్ చేశాం. టెక్నికల్ గా సుపీరియర్‌గా ఈ సినిమా ఉండేలా జాగ్రత్త పడ్డాం. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ కంగువను ప్రొడ్యూస్ చేస్తున్న స్టూడియో గ్రీన్ జ్ఞానవేల్‌కి, యూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్ గారికి కంగ్రాట్స్. కంగువ పాటలు, ప్రోమోస్, వాళ్లు క్రియేట్ చేసిన వరల్డ్ చూస్తున్నాం. ఇది తమిళ సినిమానే కాదు తెలుగులో కూడా మోస్ట్ అవేటెడ్ ఫిలిం. డైరెక్టర్ శివకమర్షియల్ సినిమాలు చేయడంలో ప్రతిభావంతులు. తెలుగులో కూడా మంచి హిట్ సినిమాలు చేశారు. డిస్ట్రిబ్యూటర్ అభినేష్ మాట్లాడుతూ సూర్యకి నేను పెద్ద అభిమానిని. స్టార్‌గా ఆయన చేస్తున్న హార్డ్ వర్క్ ఎంతో ఇన్స్ పైరింగ్‌గా ఉంటుంది. కంగువ సినిమాను తమిళ్‌తో పాటు ఏపీలోనూ నేను డిస్ట్రిబ్యూట్ చేస్తుండటం సంతోషంగా ఉంది. ఈ సినిమా తమిళ్ నుంచి వస్తున్న బిగ్గెస్ట్ పాన్ ఇండియా ఫిల్మ్. మీ అందరి సపోర్ట్‌తో మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ నుంచి శశి మాట్లాడుతూ కంగువ సినిమాను నైజాం ఏరియాలో డిస్ట్రిబ్యూట్ చేసేందుకు మాకు అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ జ్ఞానవేల్‌కి థ్యాంక్స్. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వివేక్ కూచిబొట్ల మాట్లాడుతూ కంగువ విజువల్స్ జ్ఞానవేల్ చూపించారు. ఫెంటాస్టిక్‌గా ఉన్నాయి. సూర్య ఏఎంబీ మాల్‌కు వచ్చినప్పుడు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే కంగువ ప్రమోషన్ కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు కూడా భారీస్పందన వస్తోంది. సినిమా కూడా ఇలాగే పాన్ ఇండియా స్థాయిలో పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ ఎస్ ఎస్ రాజమౌళి మాట్లాడుతూ తెలుగు సినిమాను తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేయకుండా మిగతా ప్రాంతాలకు తీసుకెళ్లాలని నాకు ఇన్స్పిరేషన్ కల్గించిన హీరో సూర్య. నేను పాన్ ఇండియా మూవీస్ చేసేందుకు స్ఫూర్తినిచ్చింది సూర్యనే. డైరెక్టర్ శివ నాకు చాలాకాలంగా పరిచయం. అతనికి అతని టీమ్ అందరికీ కంగువ సక్సెస్‌ను ఇవ్వాలి. అన్నారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, కంగువ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మీ సందడి చూస్తుంటే ఇది సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకుంటున్నట్లు ఉంది. గజినీ సినిమా టైమ్ నుంచి సూర్యతో మా అనుబంధం కొనసాగుతోంది. డైరెక్టర్ శివ మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమతో నాకు ఎంతో అనుబంధం ఉంది. దర్శకుడిగా ఇక్కడే నాకు మంచి గుర్తింపు దక్కింది. కంగువ సినిమా గురించి చెప్పాలంటే ఇదొక విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది. వెయ్యేళ్ల కిందటి కథలో ఐదు తెగల మధ్య అనుబంధాలు, ప్రేమలు, ప్రతీకారం, పోరాటం వంటివన్నీ రా అండ్ రస్టిక్‌గా జెన్యూన్‌గా రూపొందించాం అన్నారు. నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా మాట్లాడుతూ, మాకంగువ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన రాజమౌళికి, సురేష్ బాబు, అల్లు అరవింద్, బోయపాటి శ్రీను, సిద్ధు, విశ్వక్ ఇలా ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ వండర్ ఫుల్ మూవీని థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ సూర్య కంప్లీట్ యాక్టర్. ఆయన ఎలాంటి యాక్షన్ సీక్వెన్స్ లేకుండా సూర్య సన్నాఫ్



కృష్ణన్‌లాంటి మూవీ చేయగలరు. రక్తచరిత్ర లాంటి సినిమాతో మెప్పించగలరు. హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, సూర్య మంచితనం, వినయం చూస్తుంటే ఎంత గొప్పగా ఎదిగినా ఒదిగి ఉండాలని చెబుతుంటుంది. కంగువతో మరోసారి పాన్ ఇండియా ఆడియెన్స్‌ను అలరించబోతున్నారు అన్నారు. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ సూర్య ప్రతి తెలుగింటి కుటుంబ సభ్యుడు అయ్యారు.

# 'థగ్ లైఫ్' విజువల్ ఫీస్ట్ టీజర్

ఉలగ నాయకన్ కమల్ హాసన్ ఇండియన్ సినిమా లివింగ్ లెజెండ్. 6 దశాబ్దాల సినీ కెరీర్‌లో ఎన్నో కల్ట్ క్లాసిక్ విజయాలతో, ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సరికొత్తగా అద్భుతమైన సినిమాలిని అందించాలనే తపనతో పని చేస్తున్నారు. చాలా మంది దర్శకులు తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా కమల్ హాసన్‌తో కలిసి పనిచేయాలని కోరుకుంటారు, ఎందుకంటే సినిమాలని చేయడంలో కమల్ హాసన్ ఓ యూనివర్సిటీ. తన అద్భుతమైన విజన్, రైటింగ్, డైరెక్షన్ తో అశేషమైన ప్రేక్షకాదరణ పొందిన లెజెండరీ దర్శకుడు మణిరత్నం. కమల్ హాసన్, మణిరత్నం 37 సంవత్సరాల క్రితం నాయకన్/నాయకుడు లాంటి ఆల్‌టైమ్ క్లాసిక్‌ని అందించారు. ఈ ఆల్‌టైమ్ క్లాసిక్ ఇండియన్ ఫిల్మ్ తరతరాలుగా ప్రేక్షకులలో కల్ట్ ఫాలోయింగ్ వుంది. టైమ్ మ్యాగజైన్ ప్రపంచ సినిమాల్లోని 100 ఆల్‌టైమ్ క్లాసిక్స్ జాబితాలో వున్న ఏకైక భారతీయ చిత్రం ఇది. ఇలాంటి సెన్సేషనల్ కాంబినేషన్‌లో వారి అప్ కమింగ్ మూవీ థగ్ లైఫ్‌ను ప్రకటించినప్పుడే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. చాలా మంది అభిమానులు, సినీ ప్రేమికులు ఈ కాంబినేషన్ కోసం వేచి ఉన్నారు. చివరకు వారు 37 సంవత్సరాల తర్వాత ఒక ఎపిక్



యాక్షన్ డ్రామాను అందించడానికి రెడీఅయ్యారు. కమల్‌హాసన్ విక్రమ్, మణిరత్నం పొన్నియిన్‌సెల్వన్ సినిమాల తర్వాత ఈ కాంబినేషన్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. మరింత ఎక్సయిట్మెంట్‌ని యాడ్ చేస్తూ సిలంబరసన్ టిఆర్ అకా శింబు, ఈ సినిమా తారాగణంలో చేరారు. కమల్ హాసన్‌తో స్క్రీన్‌ను షేర్ చేసుకోవాలని అభిమానులు ఎప్పటినుంచో కోరుకున్నారు. చెక్క చివంత వానం/నవాబ్ వంటి అద్భుతమైన గ్యాంగ్‌స్టర్ డ్రామా చిత్రం తర్వాత శింబు, మణిరత్నం చిత్రంలో నటిస్తున్నారు. కమల్ హాసన్ పుట్టినరోజు సందర్భంగా, మేకర్స్ ఒక అద్భుతమైన టీజర్‌ను విడుదల చేసారు, అది సినిమాపై క్యురియాసిటీని మరింత పెంచింది. ఇది విజువల్ ఫీస్ట్‌గా వుంది. బ్రెత్ టేకింగ్ విజువల్స్, యాక్షన్ షాట్లు గ్రేట్ ఎపిక్ యాక్షన్ అడ్వెంచర్‌ని ప్రామిస్ చేశాయి. అలాగే, కమల్ హాసన్ డిఫరెంట్ లుక్స్‌తోపాటు నాయకన్ మూవీ కొన్ని కాల్ బ్యాక్స్ ఎక్సయిట్మెంట్‌ని పెంచాయి. టీజర్‌తో పాటు సినిమా రిలీజ్ డేట్‌ని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమా జూన్ 5, 2025న గ్రాండ్‌గా విడుదలకానుంది. ఈచిత్రంలో త్రిష కృష్ణన్, అశోక్ సెల్వన్, ఐశ్వర్య లే, అభిరామి, నాజర్, జోజు జార్జ్ లాంటి ప్రముఖ స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ విజువల్ వండర్‌కి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రవి కె.చంద్రన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ చేస్తున్నారు. మ్యూజిక్ లెజెండ్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్లు అన్బరివ్ యాక్షన్ కంపోజ్‌చేస్తున్నారు. ఈ చిత్రానికి శర్మిష్ఠ రాయ్ ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తుండగా, ఏకాలఖాని కాస్ట్యూమ్ డిజైనర్. మద్రాస్ టాకీస్, రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్‌పై కమల్ హాసన్, మణిరత్నం, ఆర్.మహేంద్రన్ శివ అనంత్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాని నిర్మించారు. ఉదయనిధి స్టాలిన్ రెడ్ జెయింట్ మూవీస్ ఈ సినిమాని సమర్పిస్తోంది. తారాగణం: కమల్ హాసన్, సిలంబరసన్ టిఆర్, త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్య లక్ష్మి, జోజు జార్జ్.

# ఈ నెల 14న 'మట్కా'

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ మట్కా. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్‌తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యుజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఖిమట్కాఖి నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**అమరన్, లక్కీ భాస్కర్, ఇప్పుడు మట్కా.. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరిస్తున్నారు..ఎలా అనిపిస్తోంది?**


చాలా హ్యాపీగా వుంది. దీపావళికి వచ్చిన అమరన్, లక్కీ భాస్కర్ ఈ రెండు సినిమాలు మంచి విజయాన్ని అందుకోవడం సంతోషంగా వుంది. మట్కా కూడా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందని పూర్తి నమ్మకం వుంది.

**మీరు ఫస్ట్ ప్రిఫరెన్స్ స్క్రిప్ట్‌కి ఇస్తారా?**

నా ఫస్ట్ ప్రిఫరెన్స్ స్క్రిప్ట్ కి ఉంటుంది. తర్వాత డైరెక్టర్ గురించి కూడా ఆలోచిస్తాను. తన ఫిల్ మేకింగ్ స్టైల్ ఏమిటి, విజువల్‌గా కథని ఎలా తీస్తారనేది కూడా చూస్తాను.

**మట్కా పిరియాడికల్ స్టోరీ కదా.. మ్యూజిక్ కోసం ఎలాంటి కేర్ తీసుకున్నారు?**

ఇది పిరియాడికల్ స్టోరీ. మ్యూజిక్ కూడా పిరియాడికల్‌గానే ఉండాలి. ఆడియన్స్‌ని ఆ టైమ్స్‌లోకి తీసుకెళ్లాలి. ఈ విషయంలో మాకు చాలా రిస్ట్రిక్షన్స్ ఉన్నాయి. మోడరన్ సింథ్స్ వాడడం కుదరదు. పిరియాడిక్ టోన్‌ని క్రియేట్ చేయడానికి ఆ తరహా మ్యూజిక్‌ని సృష్టించాలి. ఆ టైమ్ పీరియడ్‌కి ఆడియన్స్‌ని మళ్లీ తీసుకు రావాలంటే అలాంటి మ్యూజిక్‌ని ప్రొడ్యూస్ చేయాలి.



మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్

**సినిమా చూసే వుంటారు కదా..ఎలా అనిపించింది?**

నేను సినిమా చూశాను. ఇది నైస్ యాక్షన్ ఫిల్మ్. అద్భుతమైన డైరెక్షన్, స్టోరీ, పెర్ఫార్మెన్స్‌లు ప్రేక్షకుల్ని కట్టిపడేసే స్థాయి. వరుణ్ తేజ్ ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు.

**డైరెక్టర్ కరుణ కుమార్ గురించి?**

కరుణ్ కుమార్ చాలా అద్భుత మైన రైటర్. డార్క్ జోనర్ సినిమా చేయడంలో ఆయనదిట్ట. ఆయన సినిమాల్లో రా నెస్ ఉంటుంది. ఆయన కథలు నేచురల్‌గా వుంటాయి.

**యాక్టర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా బిజీగా ఉంటున్నారు.. టైం ని ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారు?**

నెలలో 12 రోజులు షూట్ చేస్తాను. మిగతా రోజులన్నీ మ్యూజిక్‌లోనే ఉంటాను. రెండు నెలల ముందే షెడ్యూల్ చేసుకుంటాను. అందరికీ ఇన్ఫార్మ్ చేస్తాను. మ్యూజిక్ విషయంలో అన్ టైం ఉంటాను.

# 'లెవెన్' లవ్లీ మెలోడీ సాంగ్

నవీన్ చంద్రహీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ లెవెన్. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏక కాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన ది డెవిల్ ఈజ్ వెయిటింగ్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి తగువాడు దొరికెనే సాంగ్ రిలీజ్ చేశారు. డి.ఇమ్మాన్ ఈ సాంగ్‌ని బ్యూటీఫుల్ మెలోడీగా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన లిరిక్స్ క్యాచీగా వున్నాయి. శ్వేతా మోహన్ లవ్లీ వాయిస్‌తో మెస్మరైజ్ చేశారు. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీని చాలా ఇంట్రస్టింగ్‌గా ప్రజెంట్ చేశారు. సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్ చిత్రంలో నటించిన రేయా హరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో విరుమండి ఫేమ్ అభిరామి, వత్తికూచి ఫేమ్ దిలీపన్, మద్రాస్ ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. డి.ఇమ్మాన్ సంగీతం అందిస్తుండగా, బాలీవుడ్‌లో అనుభవం ఉన్న కార్తీక్ అశోక్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి ఎడిటర్.



నటీనటులు: నవీన్ చంద్ర, రేయా హరి, శశాంక్, అభిరామి, దిలీపన్, రిత్విక, ఆడుకలం నరేన్, రవివర్మ, అర్జై, కిరీటి దామరాజు. సాంకేతిక విభాగం:రచన, దర్శకత్వం: లోకేశ్ అజ్ల్స్, బ్యానర్: ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాత: అజ్మల్ ఖాన్ రేయా హరి సంగీతం: డి.ఇమ్మాన్, ప్రొడ్యూసర్: ప్రభు సాలమన్, సహ నిర్మాత: గోపాల కృష్ణ.ఎం, డీవోపీ: కార్తీక్ అశోక్ ఎడిటర్: శ్రీకాంత్.ఎన్.బి ఆర్ట్ డైరెక్టర్: పి.ఎల్. సుబెంథర్, యాక్షన్ డైరెక్టర్: ఫీనిక్స్ ప్రభు.

# 'ఎస్‌డిటి18'లో సాయి కుమార్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విరూపాక్ష, బ్రో బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ఎస్‌డిటి18' చేస్తున్నారు. డెబ్యూటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మేకర్స్ లేటెస్ట్‌గా ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీలో సాయికుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇంటెన్స్ లుక్‌లో ప్రెజెంట్ చేసిన సాయి కుమార్ ఇంట్రో పోస్టర్ ఆసక్తిని కలిగించింది. ఇటీవలే రిలీజ్ చేసిన ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'జాతర'

సతీష్ బాబు రాటకొండ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహించిన సినిమా జాతర. దీయా రాజ్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీటెక్ ఎల్ఎల్‌సితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి నిర్మించారు. ఇంత వరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్‌తో రగ్డ్‌గా, ఇంటెన్స్ డ్రామాతో జాతర తెరకెక్కింది. చిత్తూరు జిల్లా బ్యాక్ డ్రాప్‌లో జరిగే జాతర నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా థియేటర్‌కు వచ్చింది. ఈ క్రమంలో నిర్మాత శివ శంకర్ రెడ్డి చిత్ర విశేషాలను మీడియాతో పంచుకున్నారు.



# 'ఘాటి' గ్లింప్స్ రిలీజ్

క్వీన్ అనుష్క శెట్టి చాలా యూనిక్ స్క్రిప్ట్‌లని ఎంపిక చేసుకుంటున్నారు. ఒక స్క్రిప్ట్‌ని ఎంచుకున్నప్పుడల్లా ప్రాజెక్ట్ చుట్టూ అంచనాలు భారీగా ఉంటున్నాయి. బాహుబలి సిరీస్‌మూవీస్ తర్వాత, అనుష్క, క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో మ్యాసీవ్ పాన్ ఇండియా మూవీ ఘాటితో రాబోతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాహుబలి తర్వాత అనుష్క చేస్తున్న ఈ హై బడ్జెట్ చిత్రంపై కూడా అంచనాలు ఆకాశాన్ని తాకాయి. విడుదలైన ఫస్ట్‌లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు, మేకర్స్ క్వీన్ అనుష్క ఫెరోషియస్ అవాతర్‌ని పరిచయం స్పైన్ చిల్లింగ్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఆదివాసీ ప్రజలు తమ వస్తువులన్నింటినీ తీసుకుని కొండ పైకి నడుస్తుండటో గ్లింప్స్ మొదలవుతుంది, కార్లలో కొంతమంది వ్యక్తులు ఘాట్ రోడ్లపైకి వస్తారు. తన శరీరం అంతటా ట్రైబల్ టాటూస్‌తో, సిటీ బస్సు వైపు కొడవలితో నడుచుకుంటూ వచ్చిన అనుష్క స్టన్నింగ్ ఎంట్రీ అదిరి పోయింది. అనుష్క బస్సులోకి ఎంటరై ఒకవ్యక్తి మెడను నరికి అద్దంలో తనను తాను చూసుకోవడం టెర్రిఫిక్‌గా వుంది. అతని మెడ నరికిన తర్వాత, రక్తం చిందే తలని పట్టుకొని నడుస్తూ, ఆపై పొగ తాగుతున్నట్లు కనిపించిన విజువల్స్ అదిరిపోయాయి. అనుష్క మాస్ స్క్రీన్ ప్రెజెన్స్ టెర్రిఫిక్‌గా వుంది. గ్లింప్స్‌లోని ప్రతి ఫ్రేమ్ అద్భుతంగా వుంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఇంటెన్స్‌ని యాడ్ చేసింది. క్వీన్ అనుష్క తాను ఎలాంటి పాత్రనైనా పోషించగలనని మరోసారి తన వెర్సటాలిటీని ప్రజెంట్ చేశారు. ఇలాంటి ఫెరోషియస్ యాక్షన్ ఓరియెంటెడ్ సీన్స్ ఆమెకు మాత్రమే పెర్ఫెక్ట్. ఆమె అద్భుతమైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ ఆడియన్స్ ని కట్టిపడేసింది. రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తున్న ఘాటి సినిమాలో టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తున్నారు. మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీని అందిస్తుండగా, నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా, చాణక్య రెడ్డి తూరుపు ఎడిటర్.





# రేషన్ బియ్యం అమ్ముకోకండి

## ఫోర్టిఫైడ్ రైస్‌లో ఎన్నో పోషకాలు లభిస్తాయి!

### - బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 8, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ గరీబా కళ్యాణ్ యోజన పథకం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా ఒక్కొక్కరికి 5 కిలోల ఉచిత బియ్యం ఇస్తుంది. దేశ వ్యాప్తంగా బిపిఎల్ కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడం కోసం ప్రతీనెలా ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నారని పాలూరి సత్యానందం తెలిపారు. అర్హులందరూ బియ్యం తీసుకొంటున్నా చాలా మంది ఒండుకోవడం లేదన్నారు. ఈ బియ్యం అన్నం మెత్తగా ఉంటుందన్నారు. పురుగులుంటాయనే అపోహతో ఇష్టపడటం లేదన్నారు. అలాంటి వారికి తాజాగా నిపుణులు ఈ బియ్యం ప్రయోజనాలు వెల్ల ్లడించారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులకు అందించే ఫోర్టిఫైడ్ రైస్‌లో ఉన్నో పోషకాలు ఉంటాయన్నారు. ఈ విషయాన్ని ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ తెలిపినట్లు వివరించారు. ఈ బియ్యంలో అదనంగా జింక్, విటమిన్ ఏ, దయమిన్, రిబోఫ్లావిన్, నియాసిన్, విటమన్ బి6 పోషకాలు కలుపుతారని ఇలా ప్రోసెస్ చేసిన బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం ద్వారా మహిళల్లో రక్తహీనత సమస్య అధిగమించవచ్చన్నారు. చిన్న పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఇన్ని ప్రయోజనాలున్న రేషన్ బియ్యాన్ని ఒండుకోకుండా బయటకు తక్కువ ధరకే అమ్ముకొంటారన్నారు. పోషకాలున్న ఈ బియ్యం తినడం మాని అమ్ముకుంటే ఆరోగ్యపరంగా నష ్టపోతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారన్నారు. పోషక విలువలను పెంచేందుకు ఆహారానికి కృత్రిక విటమిన్లు కలిపి బలవర్థకం చేయడాన్ని ఫోర్టిఫైడ్ అంటారన్నారు. ఈ విధానంలో బియ్యాన్ని పిండిగా మార్చి దానికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ విటమిన్ బి 12 వంటి విటమిన్లు, పోషకాలు కలిపి ఆ పిండిని తిరిగి బియ్యం రూపంలో మార్చుతారన్నారు. ప్రతీ 99 కిలోల బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ బియ్యం కెన్నెల్స్ మిక్స్ చేస్తారన్నారు. బియ్యం కడిగేటప్పుడు బియ్యం తేలతాయని అవి ప్లాస్టిక్ బియ్యం కాదన్నారు. విటమిన్లు కూడిన బియ్యం అని ఆ బియ్యం పారవేయవద్దని పాలూరి కోరారు.

# అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం



దిగువమాఘంలో అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న గల్లా జయదేవ్

**తవణంపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త:** మండలంలోని దిగువమాఘంలో రాజన్న ఫౌండేషన్ వారి సౌజన్యంతో నిర్మించిన అమరరాజా స్కిల్ డెవలప్ సెంటర్‌ను శుక్రవారం అమరరాజా కంపెనీ ఛైర్మన్ గల్లా జయదేవ్ ప్రారంభించారు. దిగువమాఘంలో సుమారు 25 కోట్లు రూపాయల వ్యయంతో ఈసెంటర్‌ను నిర్మించారు. ఈసెంటర్‌ను ప్రారంభించిన అనంతరం గల్లా జయదేవ్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఎయిర్ కండిషన్, ఎలక్ట్రానిక్ విభాగాల్లో నైపుణ్యాలు, జ్ఞానంతో వ్యక్తులకు సాధికారిత కల్పించడంలో మెరుగైన అవకాశాలను అందిస్తుందని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి చేయడమే కాకుండా వారికి అమరరాజా సంస్థలతో పాటు ప్రముఖ ప్రముఖ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రధానంగా గ్రామీణ యువతను ప్రోత్సహిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించి సమగ్రమైన స్థిరమైన భవిష్యత్తును సృష్టించడం దీని ముఖ్య లక్ష్యమన్నారు. ఈసెంటర్‌ను తన చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈకార్యక్రమంలో అమరరాజా సీఓఓ నరసింహులునాయుడు, సీహెచ్ఆర్ హెడ్ జైకృష్ణ, రాజన్న ఫౌండేషన్ నిర్వాహకులు రాళ్ళపల్లి సతీష్, డీన్ రవికుమార్, అమరరాజా ఎలక్ట్రానిక్స్ సీఈఓ సాజన్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాలకతీతంగా సమగ్ర సర్వేకు

# ప్రతి ఒక్కరూ సహకరించాలి

### తప్పుడు సమాచారమిస్తే కఠినచర్యలు

### తెలంగాణ బిసి కమిషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేకి ప్రజలందరూ సహకరించాలని.. రాజకీయ పార్టీలు కూడా రాజకీయాలకతీతంగా సహకరించాలని తెలంగాణ బీసీ కమిషన్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. బీసీ కమిషన్ శుక్రవారం హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో నప్రత్యేకంగా సమగ్ర సర్వే కొనసాగింపుపై సమావేశమైంది. సమగ్ర కులాల సర్వే ఎటువంటి అనుమానాలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా.. మంచి వాతావరణాన్ని సృష్టించడానికి అందరూ ప్రయత్నించాలని... అన్ని రాజకీయ పార్టీలు.. రాజకీయ విభేదాలకు అతీతంగా సహకరించాలని పేర్కొంది. బీసీ కమిషన్ దగ్గర సొంతంగా యంత్రాంగం, సిబ్బంది లేనందున ఈ సమగ్ర సర్వేను ఒక ప్రభుత్వ శాఖకు అప్పగించాలని బీసీ కమిషన్ కోరడంతోనే ప్లానింగ్ శాఖకు ప్రభుత్వం అప్పగించడం జరిగిందని తెలిపింది. ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సమగ్ర కులాల సర్వే ఎటువంటి లోపాలు లేకుండా ప్లానింగ్ శాఖ ప్రయత్నించాలని బీసీ కమిషన్ కోరింది. ఎన్యుమరేటర్స్ ఏ రోజు, ఏ ప్రాంత కుటుంబాలకు వెళతారో స్పష్టంగా ముందస్తు ఆ కుటుంబాలకు సమాచారం అందించే విధంగా.. సూపర్ వైజర్‌లు, పై అధికారులు ప్రయత్నించాలని.. కనీసం ఒకరోజు ముందే ఆ సమాచారాన్ని ప్రజలకు అందించాలని సూచించింది. ప్రజలు కూడా పూర్తి సమాచారాన్ని అందిస్తేనే బీసీల అసలు సంఖ్య, విద్య, ఆర్థిక, సామాజిక, రంగాలలో ఉన్న వెనుకబాటుతనం తెలుస్తుందని ప్రకటించింది. ఎన్యుమరేటర్ల ద్వారా సేకరించిన వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచడానికి ప్లానింగ్ శాఖ, కలెక్టర్లు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ప్లానింగ్ శాఖ సేకరించిన ఈ సమాచారం బీసీ కమిషన్‌కు అత్యంత కీలకమని.. ఈ సమాచారాన్ని సమీక్షించి భవిష్యత్తులో తీసుకోవలసి నటువంటి చర్యలు, సూచనలు గురించి ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపింది. సమాచార సేకరణకు వచ్చే ఎన్యూమరేటర్లకు సహకరించాలని కో రింది. ఎక్కడైనా, ఎవరైనా అధికారులు గానీ ఎన్యుమరేటర్లు కానీ ప్రజలు కానీ తప్పుడు సమాచారాన్ని నమోదు చేస్తే చర్యలు ఉంటాయన్నారు.




# విద్యార్థులకు చదువు, ఆటలు రెండు కళ్లు లాంటివి

### - మంత్రి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు

**తిరుపతి విద్య,నవంబర్ 8ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్య,క్రీడలు రెండు కళ్ళు లాంటివనీ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ,యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్ వి యూనివర్సిటీ ఆడిటోరాయం నందు యూత్ ఫెస్టివల్ యువ తరంగ్ 24 కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి వర్యులు యువజన రవాణా, క్రీడాశాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు షాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ,యువజన క్రీడాశాఖ మంత్రి మాట్లాడుతూ ప్రపంచం లోనే ఏ దేశానికి లేని శక్తి మన దేశానికి ఉందని అదే యువశక్తి అని అన్నారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలో యువజనోత్సవాలన నిర్వహించు కుంటున్నామని, ముఖ్యంగా యువజన ఉత్సవాల లక్ష్యం యువత పెడదారిన పట్టకుండా సన్మార్గంలో నడవాలని, నేటి యువత రాబోయే తరాలకు మార్గదర్శులుగా ఎదగాలని లక్ష్యంగా ఈ యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాబోయే కాలంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా డ్రగ్స్ లేకుండా చర్యలు తీసుకుంటామని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, ఎందరో యువత డ్రగ్స్,గంజాయి వల్ల పెడదారి పడుతున్నారని డ్రగ్స్ వాడకాన్ని అరికట్టాలంటే యువత అందుకు సహకరించాలని సభా ముఖంగా వారిని కోరుతున్నానన్నారు. యువత మాదకద్రవ్యాలకు బానిసై వాళ్ళ జీవితాలను అంధకారంలోనికి నెట్టేసుకుంటున్నారని కాబట్టి యువత అందరూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా మీ జీవితాలను కాపాడుకోవాల్సిన బాధ్యత, మీ చుట్టూ ఉన్నవారి జీవితాన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా మీ చుట్టూ ఉందని తెలిపారు. ఇటీవల టిసిఎస్ కంపెనీ విశాఖపట్నం రావడంతో పదివేల మంది యువతకు ఉపాధి అవకాశం కలిగిందని అన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ క్రీడా ప్రతిభను ప్రోత్సహించి, అత్యుత్తమ శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించేలా కార్యాచరణతో నూతన సమగ్ర క్రీడా విధానం రూపకల్పన చేశామని దీనికి సంబంధించి రాబోవు క్యాబినెట్ సమావేశంలో ఆమోదాం తీసుకుంటామని తెలిపారు. గత అయిదేళ్లలో రాష్ట్రంలో క్రీడా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. దీనిపై నిర్దిష్ట ప్రణాళికతో అక్రమాలను వెలికితీసి చట్టపరంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. 2014-19లో ముఖ్యమంత్రి హయాంలో క్రీడా వికాస కేంద్రాలు, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలు, మల్టీపర్పస్ స్టేడియాలతో క్రీడాభివృద్ధికి కృషిచేయడం జరిగిందని, అయితే తర్వాత కాలంలో 80-90 శాతం మేర పూర్తయిన క్రీడా వికాస కేంద్రాలను సైతం మిగిలిన పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురాకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వారిగా క్రీడా వికాస కేంద్రాలను అధ్యయనం చేసి సంస్థాగత సమస్యలను అవగతం చేసుకుంటూ క్రీడా ప్రాంగణాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏర్పడి 70 సంవత్సరాలు అవుతుందని, ఈ విశ్వవిద్యాలయంలో చదివిన వారు ఎంతోమంది దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాత కలిగిన గొప్ప పదువలు అధిరోహించాలని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విశ్వవిద్యాలయంలో చదవడం ఎంతో గర్వకారణమని అన్నారు. విజన్ కలిగిన నాయకుడు మన చంద్రబాబు నాయుడు అని, 5500 డ్రోన్ ఎగ్జిబిషన్లను విజయవాడ నందు ఏర్పాటు చేశారని అన్నారు. యువతరంగ్ 24 యూత్ ఫెస్టివల్ కు 35 అనుబంధ కళాశాలల నుండి అధ్యాపకులు మరియు సుమారు 500 మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు.

# కుటుంబ సర్వేకు ఆటంకాలు సృష్టిస్తే కఠినచర్యలు

### మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 8:** తమ అధినేత రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక సమగ్ర కుటుంబసర్వేకు ఆటంకాలు కల్పించినా, ప్రజల్లో అపోహలు సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హెచ్చరించారు.

గత ప్రభుత్వం చేయించిన కుటుంబ సర్వే వివరాలు ఉండగా ప్రత్యేకంగా మళ్లీ ఎన్యూమరేషన్ అవసరమా అని బీఆరెస్ నేతలు ప్రశ్నిస్తున్నారని, ఆ వివరాల మదింపు అప్పటి పాలకులు కోరుకున్న విధంగా జరిగిందని శుక్రవారం నాడు ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. సామాజిక, ఆర్థిక, విద్య, సమగ్ర కులగణన అనగానే గులాబీ, కమలం పార్టీలు ఆందోళన చెందుతున్నాయని, బలహీన వర్గాలకు న్యాయం జరగరాదన్నదే ఆ పార్టీల అభిమతమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. 2011 తర్వాత పదేళ్లలో, 2021 లో జనాభా లెక్కలు సేకరించాల్సి ఉండగా మూడేళ్లయినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దాటవేస్తోందని శ్రీధర్‌బాబు అన్నారు.

అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, రాజకీయ ప్రాధాన్యత, ఆర్థిక తోడ్పాటు అందించడానికే కుటుంబ సర్వే చేపడుతున్నామని ఆయన వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మేలు జరిగే ఈ ఎన్యూమరేషన్ ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఆరెండు పార్టీలు ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ ఫలాలు అందరికీ చేర్చాలనే ప్రభుత్వ ఆశయాన్ని గుడ్డిగా ఎందుకు తప్పు పడుతున్నారని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించడానికే వివరాలు సేకరిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో ప్రజలకు తెలుసునని ఆయన వెల్లడించారు.

గణన తర్వాత అర్హత ఉన్నా సామాజిక ప్రయోజనాలు అందని వారికి మేలు జరుగుతుందని తెలిపారు. కులగణను స్వాగతించి, హర్షం వ్యక్తం చేస్తే మీకు రాజకీయ మనుగడ ఉంటుందని ఆయన బీఆరెస్, బీజేపీ పెద్దలకు సూచించారు. ఎన్యూమరేషన్ జరిగే సమయంలో ప్రజలు ఇళ్లవద్దే ఉండి సహకరించాలని కోరారు.

# ఎంపికైన 1,392 మంది జెఎల్స్‌కు నియామకపత్రాలు ఇవ్వాలి

### 55 రోజుల్లోనే డిఎస్సీ నిర్వహణ, నియామకాలు.. తక్షణమే

### నియామకాలను పూర్తి చేయాలి ప్రభుత్వానికి ఎంపికైన అభ్యర్థుల విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూనియర్ లెక్చరర్స్‌గా ఎంపికైన 1,392 మందికి వెంటనే నియామక పత్రాలను అందించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జేఎల్స్‌గా ఎంపికైన అభ్యర్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం(నవంబర్ 8) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వివిధ యూనివర్సిటీలకి చెందిన సెలెక్టెడ్ జేఎల్స్ శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీలో సీఎం జన్మదిన వేడుకలను నిర్వ హించి.. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) ద్వారా ఎంపిక కాబడిన 1,392 జూనియర్ లెక్చరర్స్ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించి.. సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్టు.. జేఎల్స్‌గా ఎంపికైన ఉస్మానియా యూనివర్సిటీతోపాటువివిధ యూనివర్సిటీల చెందిన అభ్యర్థులు డాక్టర్ లింగా నాయక్, వేణు, రమేష్‌రెడ్డి, సుమన్, రాజశేఖర్, అబి. షేక్, నాగరాజు, శ్రీనివాస్, అజయ్, నరేష్ తదితరులు తెలిపారు. జేఎల్స్‌గా ఎంపికైన అభ్యర్థులు మాట్లాడుతూ టీజీపీఎస్సీ ద్వారా 15 యేళ్ల తర్వాత విద్యాశాఖలోని ఇంటర్మీడియట్‌కి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న 1,392 జూనియర్ లెక్చరర్స్ పోస్టులకు 2022లో నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి 2023 లో రాత పరీక్ష నిర్వహించి..

2024 జూలై లో మెరిట్ జాబితా ఇచ్చారని.. తరువాత తుది ఫలితాలను కూడా విడుదల చేశారని తెలిపారు. కానీ ఇప్పటి వరకు తమకు నియమకపత్రాలు అందచేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల్లోని పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం డీఎస్సీ-2024 నిర్వహించి 55 రోజుల్లో నియామక పత్రాలు అందజేసిందని గుర్తు చేశారు. కానీ తమకు మాత్రం ఇప్పటి వరకు 1392 మందికి జూనియర్ లెక్చరర్లుగా నియామక పత్రాలు అందజేయలేదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి కొరకై.. ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ముందుంటామని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరగా తమకు నియామక పత్రాలు అందజేయాలని కోరారు. జేఎల్స్‌గా ఎంపికైన వారిలో ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారని.. ప్రభుత్వం వారికి వెంటనే నియామక పత్రాలు అందించి వారికి ఆర్థికంగా బలపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# సెలవులో వెళ్లమన్నారు.. ములుగు బాధ్యతలు ఇచ్చారు!

### ఆశ్రితులకు అదనపు బాధ్యతలు

### నీటిపారుదల శాఖలో పోస్టింగ్‌ల్లో

### ఇంజినీర్ అధికారుల్లో అసంతృప్తి

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** నీటి పారుదల శాఖలో ఆశ్రితులకు అదనపు బాధ్యతలు ఇస్తున్నారు. అదనపు బాధ్యతలు ఇచ్చేప్పుడు వారు పనిచేసే ప్రదేశానికి అదనపు బాధ్యతలు నిర్వహించే చోటుకు దూరం కూడా లెక్క చూసు కోకుండా ఉత్తర్వులు జారీ చేస్తున్నారు. నైరుతి రుతుపవన కాలంలో మైనర్, మీడియం, మేజర్ ప్రాజెక్టులు డిస్ట్రి బ్యూటర్లు, కాలువలు గండ్లుపడి ఇతర మరమ్మతులకు నోచుకున్న సమయంలో నీటిపారుదల శాఖ ములుగు, వరంగల్, హైదరాబాద్, మంచిర్యాల, వనపర్తి, ఖమ్మం, సిడిఓ డిజి వాలంతరి, జాయింట్ సెక్రటరీ వంటి పోస్టింగ్‌లు అడ్డదిడ్డంగా ఒక పద్ధతి లేకుండా పైరవీలకు పట్టం కడుతూ ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఓవైపు ప్రాజెక్టుల నిర్మాణం మరోవైపు ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ వంటి అంశాలలో అనేక లొసుగులు జరుగుతున్నా అర్హులను పక్కనబెట్టి కొంత మందికి అందులో కొన్ని సామాజిక వర్గాల వారికి మాత్రమే ప్రధాన పోస్టులు ఇస్తూ మిగితా వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ ఇంజనీర్లలో చర్చ జరుగుతోన్నది. సీతామారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్ టెండర్ విషయంలో గొడవపడ్డ కొత్తగూడెం సిఇని, ఇఎన్‌సి జనరల్ విషయంలో ప్రభుత్వం ఓవైపు సీరియస్ మరోవైపు వారిపై చర్యలు తీసు కోకపోగా అదనపు బాధ్యతల తాయిలాలు ఇస్తున్నారని నీటిపారుదల శాఖలో చర్చించుకుంటున్నారు. కొత్తగూడెం సిఇ కి ములుగు అదనపు బాధ్యతలు ఇటీవలే ఇవ్వడంతో ఇంజనీరింగ్ అధికారుల్లో చర్చ కొనసాగుతోన్నది. మంత్రుల ముందే వాదులాడుకున్న కొద్దిరోజులకే లీవులో వెళ్లమని మంత్రి మౌఖికంగా చెప్పినా కూడా సదరు అధికారికి అదనపు బాధ్యతలు ఇవ్వడం ఏమిటని చర్చించుకుంటున్నారు. సంగారెడ్డి సిఇ కె.ధర్మకు హైదరాబాద్ సిఇగా అదనపు బాధ్యతలు ఇచ్చారు.

వనపర్తి, వరంగల్, వాలంతరి డిజి పోస్టులో సంబంధంలేని వారికి పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ సమీపంలోని అర్హులను పక్కపెడుతన్నారని జలసౌధలో అధికా రులు అసంతృప్తి చెందుతున్నారు. టిఎన్ రవి కుమార్ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌ను భద్రాచలం ఇరి గేషన్ సర్కిల్‌కు బుచ్చిరెడ్డిని క్యూసిఅండ్ఐ ఎస్ఇగా జగదేవ్‌పూర్ ఇఇని గజ్వేల్ ఇఇగా ఎఫ్ ఎసి ఇస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 471

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 8, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 471దరఖాస్తులు అందాయి. వీటిలో బిసి సంక్షేమ శాఖకు సంబంధించి 156 దరఖాస్తులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 87 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 75 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 50దరఖాస్తులు, ప్రవాసీ ప్రజా వాణికి సంబంధించి 4 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# పొలానికి వెళ్లిన రైతు దారుణహత్య

### భయాందోళనలో తండావాసులు

**వెల్దండ, నవంబరు 8, ప్రభాతవార్త:** తన వ్యవసాయ పొలంలో సాగు చేసిన పంట పొలానికి కాపలాకు వెళ్లిన యువరైతును గుర్తు తెలియని దుండగులు దారుణంగా హతమార్చారు. వివరాల్లోకి వెళితే... వెల్దండ మండలం ఎంజీ తండాకు చెందిన రాత్లావత్ రాజు (30) రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలంలోని పంటకు అడవి పందుల నుంచి రక్షణగా వెళ్లిన రాజు శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల సమ యంలో గుర్తుతెలియని వ్యక్తులు తలపై బండరాయితో మోది దారుణంగా హతమార్చారు. సంఘటన స్థలాన్ని సీఐ విష్ణు వర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తిలు చేరుకొని పరిసరాలను పరిశీలించారు. జిల్లా కేంద్రం నుంచి డాగ్ సా ్క్వడ్, క్లూస్‌టీంను రప్పించి వివరాలు సేకరించారు. మృతుడి తండ్రి రాత్లావత్ వశ్య ఫిర్యాదు మేరకు తెలిపిన వివరాల ప్రకారం. గురువారం రాత్రి మృతుడు రాత్లావత్ రాజు, అతని భార్య భోజనం తర్వాత ఇద్దరు కలిసి వ్యవసాయ పొలానికి వెళ్లారు. శుక్రవారం తెల్లవారుజామున రాత్లావత్ వశ్య మరో కుమారుడు లాలు వ్యవసాయ పొలం వద్ద రాజు మృతదేహాన్ని చూసి తన తండ్రికి ఫోన్ ద్వారా సమాచారమిచ్చాడు. తండ్రి వ్యవసాయ పొలానికి వెళ్లి చూసే సరికి తలకు బలమైన గాయాలతో చనిపోయి ఉండటాన్ని గమనించారు.

సంఘటనపై మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. పొలానికి కాపలానికి వెళ్లిన రైతు మృతి చెందడంతో తండా వాసులు భయాందోళనకు గురవుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. మృతుడికి భార్య హిమబిందు, ఒక కొడుకు, ఒక కుమార్తె ఉన్నారు.

# సమగ్ర కులగణన.. బిసిల జనగణన



కులగణన చైతన్యగీతం సిడిని ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, బాలరాజ్‌గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, శ్యాం కుర్మా, లింగంగౌడ్, సమత, సుజాత, తారాకేశ్వరి తదితరులు

### జాతీయ బిసి సంక్షేమ సంఘం

### జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

### సందేహాల నివృత్తికి వెంటనే టోల్‌ఫ్రీ నంబరు పెట్టాలి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), నవంబరు 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటింటికి సర్వే సమగ్ర కులగణన మన గణన మనందరి జనగణన అని, దీనిలో ప్రజలంతా భాగస్వాములై సామాజిక బాధ్యతతో యజ్ఞంగా, ఉద్యమ స్ఫూర్తితో పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రవీంద్రభారతిలో కులగణన చైతన్యం ప్రత్యేక సిడి ఆవిష్కరణ, కులగణనపై అన్ని కుల సంఘాల నాయకుల అభిప్రాయాలు, వైఖరులపై మీడియా సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాజుల శ్రీనివాస్‌గౌడ్ బిసి కుల సంఘాల జెఎసి కన్వీనర్ బాలగోని బాలరాజ్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కనకాల శ్యాం కుర్మా, ఐలి వెంకన్నగౌడ్, సింగం నగేష్, జాజుల లింగంగౌడ్, మల్లికార్జున్ యాదవ్, పానుగంటి విజయ్, తారాకేశ్వరి, సమత యాదవ్, సుజాత తదితరులతో కలిసి సమగ్ర కులగణనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ధ్యేయంగా కోదాడ శ్రీను వ్రాసిన, జంగం రవీందర్‌గౌడ్ సమర్పించిన కులగణన చైతన్యం ప్రత్యేక గీతం సిడిని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కులగణన ద్వారా బిసి అస్థిత్వం, రక్షణ, ఆత్మగౌరవం, బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు, ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా ఉపాధి తదితర ఎన్నో ప్రయోజనాలు న్నాయన్నారు. అయితే ఈ కులగణనపై కొన్ని రాజకీయ, బిసి వ్యతిరేక పార్టీలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ విషం కక్కుతున్నాయన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు, నాయకులు ఇప్పటికీ స్పందించకపోవడం దురదృష్టకరమని వాపోయారు. బిసిల కులగణన కోట్లాదిమంది ప్రజల ఆకాంక్ష, దీన్ని గౌరవించాల్సిన సామాజిక బాధ్యత అన్నిపార్టీలు, నాయకులపై ఉందన్నారు. వివిధ అపోహాలు, అనుమానాలతో ప్రజలను సంగ్దిధంలో నెట్టివేయవద్దని హితవుపలికారు. అగ్రకులాల చేసే కుట్రలో బిసిలు పావులు కావొద్దని, వేసేఎత్తులకు చిత్తుకావద్దని, మోసపోవద్దని, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని బిసి కులాల ప్రజలను కోరారు. టోల్‌ఫ్రీ నంబరు పెట్టి ప్రజలకు అనుమానాలు, సమస్యలొస్తే నిష్ణాతులతో నివృత్తి చేయాలని ప్రభుత్వాన్ని జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు.

## అనుమతులు లేకుండా నిల్వచేసిన నార్కోటిక్స్ సీజ్ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా దాడులు

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త :** అనుమతి లేకుండా నార్కోటిక్ డ్రగ్స్‌ను నిల్వచేసిన ఆసుపత్రులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. శుక్రవారం రాజధాని హైదరాబాద్‌లోని పలు ఆసుపత్రులపై దాడులు నిర్వహించి నార్కోటిక్ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. అక్రమంగా మందులు నిల్వచేసి అమ్ముతున్నారన్న ముందస్తు సమాచారం మేరకు డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి పలు ఆసుపత్రులపై దాడులు నిర్వహించారు. హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణగుట్ట, వారాసి గూడలో నిర్వహించిన తనిఖీలలో పెద్ద ఎత్తున మందుల అక్రమ నిల్వలు బయటపడ్డాయి. ఆసుపత్రి యాజమాన్యాలు ఎటువంటి అనుమతి లేకుండా పలు రకాల మందులను నిల్వ చేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. ఈ జాయింట్ ఆపరేషన్‌లో ఫెంటానిల్, కెటామైన్, మిడాజోలం ఇంజెక్షన్లతో పాటు నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల భారీ నిల్వలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై చార్మినార్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, ముషీరాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లలో ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేశారు.

## ఎసిబికి చిక్కిన వర్ని ఎస్ఐ

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా వర్ని మండల పోలీసుస్టేషన్ ఎస్ఐ కృష్ణకుమార్ పోలీసు స్టేషన్‌లోనే 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టు కున్నారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ ఘటన పోలీసు స్టేషన్‌లో కలకలం రేపింది. ఒక సివిల్ కేసులో బాధితుడి నుంచి కృష్ణ కుమార్ 20 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా దీనిపై ముందుగానే సమాచారం వున్న ఎసిబి అధికారులు ఒక్కసారిగా దాడిచేసి పట్టుకున్నారు. అనంతరం ఎస్ఐ కృష్ణకుమార్‌ను అరెస్టు చేసి లంచం డబ్బులు 20 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి పై బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 34 కింద కేసు నమోదుచేసి అరెస్టు చేశారు. అనంతరం ఎసిబి అధికారులు ఎస్ఐ కార్యాల యంతోపాటు పోలీసు స్టేషన్‌లో, ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించారు.

# ఛాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా రెడీ






## దిగొచ్చిన పాకిస్థాన్ బోర్డు

## భారత్‌కు హైబ్రిడ్ మోడల్ ఓకె

## రూ.544 కోట్లతో ఐసిసి ప్లాన్ బి

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌లో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో టీమిండియా ఆడే విషయంలో ఎట్టకేలకు సందిగ్ధం వీడింది. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ విధానంపై ఓ స్పష్టత వచ్చింది. టోర్నమెంట్‌లో టీమిండియా ఆడే మ్యాచ్‌లను హైబ్రీడ్ మోడల్ విధానంలో నిర్వహించేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) అంగీకరించింది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీలో టీమిండియా ఆడే మ్యాచ్‌లను సర్దుబాట్లు చేసుకోవడానికి పిసిబి సిద్ధమవుతోంది. దీంతో టీమిండియా తమ అన్ని మ్యాచ్‌లను దుబాయ్ లేదా షార్జాలో ఆడేలా షెడ్యూల్‌లో మార్పులు చేసే ఆలోచన చేస్తోంది. పాకిస్థాన్ పర్యటనకు వెళ్లేందుకు టీమిండియాకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో ట్రోఫీలో పాల్గొవడం లేదనే సంకేతాలు వెళ్లాయి. అయితే టీమిండియాను పాకిస్థాన్ రప్పించేందుకు పిసిబి గట్టి ప్రయత్నాలు చేసినా అందుకు కేంద్రం అంగీకరించ లేదు. దీంతో ట్రోఫీ నిర్వహణ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు చేయాలని పిసిబి నిర్ణయం తీసుకుంది. ఇక ఇన్ని రోజులు భారత్ మ్యాచ్‌లపై స్పష్టత రాకపోవడం వల్ల ఐసిసి తుది షెడ్యూల్‌ను ఖరారు చేయకుండా పెండింగ్‌లో పెట్టింది. ఎట్టకేలకు ఈ మ్యాచ్‌లపై స్పష్టత రావడంతో ట్రోఫీ ఫైనల్ షెడ్యూల్ ఈ నెల 11న వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలలో ప్రారంభం కానుంది. హైబ్రిడ్ మోడల్ ఫైనలైజ్ అయినట్లయితే భారత్ ఆడే మ్యాచ్‌లు మినహా మిగతా టోర్నీ అంతా పాక్‌లోనే జరగనుంది. కాగా సరిహద్దు వివాదం కారణంగా టీమిండియా కొన్నేళ్లుగా పాకిస్థాన్ పర్యటించడం లేదు. ఈ రెండు జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా జరగడం లేదు. భారత్, పాకిస్థాన్ జట్లు బయట జరుగుతున్న ఐసిసి ఈవెంట్లలో మాత్రమే పోటీ పడుతున్నాయి. ఇక గత ఏడాది ఆసియా కప్ టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్య దేశంగా వ్యవహరించింది. భద్రత కారణాల దృష్ట్యా పాక్‌కు వెళ్లేందుకు టీమిండియా నిరాకరించింది. దీంతో దాన్ని హైబ్రిడ్ పద్ధతిన భారత్ మ్యాచ్‌లను నిర్వహించింది. ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఐసిసి ఇప్పటికే 65 మిలియన్ డాలర్లు (రూ.544 కోట్ల)తో ప్లాన్ బితో సిద్ధంగా ఉంది. ట్రోఫీ నిర్వహణ కోసం ఈ మొత్తాన్ని పాకిస్థాన్‌కు ఇప్పటికే ఐసిసి అందించినట్లు సమాచారం.
ఈవెంట్ కోసం పిసిబి అందుకున్న మొత్తం, టోర్నమెంట్ కోసం టీమిండియా పాక్‌కు వెళ్లకపోవడం వల్ల అయ్యే ఖర్చులను కూడా కవర్ చేస్తుంది. అంటే పిసిబి అదనంగా మరింత నిధులు అందిస్తోంది. ఈ సొమ్ముతో పాక్ వెలుపల వేరే వేదికలో టీమిండియా, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లను నిర్వహించేందుకు ఉపయోగించనుంది. అంటే భారత్, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లు హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయనేది ఇప్పటికే నిర్ధారణ అయింది. తొలుత హైబ్రీడ్ పద్ధతిన పాక్‌తో మ్యాచ్‌ల ఆడేందుకు భారత్ ముందుకువచ్చినా, అందుకు పీసీబీ వ్యతిరేకించింది. అయితే ఐసీసీ మాత్రం ప్రత్యమ్నాయంలో భాగంగా హైబ్రీడ్ పద్ధతిన భారత్, పాక్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు నిమిత్తమే ప్లాన్ బిని తెరముందుకు తెచ్చింది.




## ప్రపంచ రెండో ర్యాంకర్‌గా అర్జున్

### చెస్ టోర్నీలో తెలంగాణ గ్రాండ్ మాస్టర్ రెండో విజయం

**న్యూఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ నవంబర్ వన్, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ రెండో విజయానిన అందుకున్నాడు. సెర్బియా గ్రాండ్ మాస్టర్ అలెక్సీ సరానాతో చెన్నైలో జరిగిన మూడో రౌండ్ గేమ్‌లో నల్ల పావులతో ఆడిన అర్జున్ 37 ఎత్తుల్లో గెలిచాడు. ఎనిమిది మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 7 రౌండ్ల పాటు ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. మూడో రౌండ్ తర్వాత అర్జున్, ఇరాన్‌కు చెందిన అమీన్ తబాతబాయి 2.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. తాజా ఫలితంతో 21 ఏళ్ల అర్జున్ అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) లైవ్ ర్యాంకింగ్స్‌లో 2805.8 ఎలో రేటింగ్ పాయింట్లతో ప్రపంచ రెండో ర్యాంకర్‌గా అవతరించాడు. ఇప్పటి వరకూ రెండో ర్యాంక్‌లో ఉన్న అమెరికా గ్రాండ్ మాస్టర్ కరువానా 2805 పాయింట్లతో మూడో స్థానానికి పడిపోయాడు. 2011లో విశ్వనాదన్ ఆనంద్ తర్వాత ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 2వ స్థానానికి చేరిన భారత్ ప్లేయర్‌గా అర్జున్ గుర్తింపు పొందాడు. లైవ్ రేటింగ్స్ అనేవి ప్రతీ టోర్నీలో రౌండ్ రౌండ్‌కూ మారుతుంటాయి. ప్రతీ నెలా 1వ తేదీన ఫిడే ప్రకటించే అధికారిక ర్యాంకింగ్స్‌నే ఆటగాళ్ల తుది ర్యాంక్‌గా పరిగణిస్తారు. గత నెలలో సెర్బియాలో జరిగిన యూరోపియన్ చెస్ క్లబ్ కప్ టోర్నీ 5వ రౌండ్ తర్వాత లైవ్ రేటింగ్స్‌లో అర్జున్ తొలిసారి 2800 పాయింట్లను అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన 16వ చెస్ ప్లేయర్‌గా అతను గుర్తింపు పొందాడు. అయితే అదే టోర్నీలోని 6వ రౌండ్, 7వ రౌండ్‌లో అర్జున్ తన తన గేమ్‌లను డ్రా చేసుకోవడంతో అతని లైవ్ రేటింగ్ 2800 లోపు వచ్చింది. ఈ నెల 1వ తేదీన ఫిడే అధికారికంగా వెలువరించిన ర్యాంకింగ్స్‌లో అర్జున్ 2799 రేటింగ్‌తో ప్రపంచ 4వ ర్యాంకర్‌గా ఉన్నాడు. చెన్నై గ్రాండ్ మాస్టర్స్ టోర్నీలోని మిగిలిన 4 రౌండ్లలో అర్జున్ రాణిస్తే డిసెంబరు 1వ తేదీన విడుదలయ్యే తదుపరి ర్యాంకింగ్స్‌లో అధికారికంగా 2800 రేటింగ్ పాయింట్లతో 3 లేదా 2 వ ర్యాంక్‌లో నిలుస్తాడు.

## నిప్పులు చెరిగిన భారత్ బౌలర్లు

### 223 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌట్

**న్యూఢిల్లీ:** భారత్ బౌలర్ల ధాటికి ఆస్ట్రేలియా 223 పరుగులకు ఆలౌట్ అయింది. మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియా-ఎ జట్టుతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్టులో భారత్-ఎ జట్టు బౌలర్లు అద్భుతమైన ప్రదర్శన కనపరిచారు. తొలి ఇన్నింగ్‌లో ఆస్ట్రేలియా 223 పరుగులకు ఆలౌట్ అయింది. 3 వికెట్ల నష్టానికి 52 పరుగులతో ఓవర్ నైట్ స్కోరుతో రెండో రోజు శుక్రవారం ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియా అదనంగా 171 పరుగులు చేసి తమ తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది. దీంతో కంగారులకు మొదటి ఇన్నింగ్స్‌లో 62 పరుగుల ఆధిక్యం లభించింది. భారత్ బౌలర్లలో ప్రసిద్ద్ కృష్ణ 4 వికెట్లు పడగొట్టగా, ముఖేష్ కమార్ 3 వికెట్లు, ఖలీల్ అహ్మాద్ 2 వికెట్లు దక్కించుకున్నారు. అంతకు ముందుకు భారత్-ఎ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది. టీమిండియా వికెట్ కీపర్, బ్యాటర్ ధ్రువ్ జురెల్ 80 పరుగులు చేసి అర్ధ సెంచరీతో రాణించగా, మిగిలిన బ్యాటర్లంతా విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నీసర్ 4 వికెట్లు, వెబ్‌స్టర్ 3 వికెట్లు సాధించారు.

## వన్డేలో పాకిస్థాన్ గెలుపు

### ఏడేళ్ల తర్వాత 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా గడ్డపై పాకిస్థాన్ ఏడేళ్ల తర్వాత వన్డేలో ఎట్టకేలకు ఓ మ్యాచ్‌లో విజయం సాధించింది. 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. చివరి సారిగా 2017 జనవరి 15లో పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియా టీమ్‌ను వారి సొంతగడ్డ మెల్‌బోర్న్‌లో జరిగిన వన్డేలో ఓడించింది. 2854 రోజుల తర్వాత పాక్ తిరిగి ఆసిస్‌ను వారి సొంతగడ్డపై ఓడించింది. ఆడిలైడ్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను 9 వికెట్ల తేడాతో పాకిస్థాన్ చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో పాక్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించి ఏకపక్ష విజయం సాధించింది. తొలుత బౌలింగ్‌లో హారీస్ రౌఫ్ (8-0-29-5)తోను, ఆ తర్వాత బ్యాటింగ్‌లో సైమ్ ఆయూబ్ 71 బంతుల్లో 82 పరుగులు, 5 ఫోర్లు, 6 సిక్సలతో చెలరేగిపోయారు. వీరికి తోడు మొహ్మాద్ రిజ్వాన్ వికెట్‌కీపింగ్‌లో సత్తా చూపించాడు. రిజ్వాన్ ఈ మ్యాచ్‌లో ఏకంగా 6 క్యాచ్‌లు పట్టాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా హారీస్ రౌఫ్ 5/29, షాహీన్ అఫ్రిది 3/26, నసీం




షా 1/65, మొహమ్మద్ హస్నైన్ 1/27 ధాటికి 35 ఓవర్లలో 163 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ 35 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం 164 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకిదిగిన పాకిస్థాన్ 26.3 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది.

## తమిళనాడు గోల్స్ సునామీ

### 43-0తో అండమాన్ జట్టుపై జయభేరి



**న్యూఢిల్లీ:** జాతీయ పురుషుల సీనియర్ హాకీ ఛాంపియన్‌షిప్‌లో ఆతిధ్య తమిళనాడు జట్టు ఆటగాళ్లు ఊహించని రీతిలో విధ్వంసంతో చెలరేగారు. అండమాన్ నికోబార్‌జట్టుపై గోల్స్ సునామీని సృష్టించారు. చెన్నైలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో నాలుగు క్వార్టర్ల పాటు 60 నిముషాలు జరిగిన ఈ మ్యాచ్‌లో ఏకంగా 43 గోల్స్ నమోదయ్యాయి. తమిళనాడు 43-0తో అండమాన్ నికోబార్ జట్టుపై జయభేరి మోగించింది. కెప్టెన్ కార్తీ సెల్వం 13 గోల్స్, సోమన్న 9 గోల్స్, సుంరపాండి 9 గోల్స్‌తో తుఫాన్ పరిస్థితిని కల్పించారు. మారీశ్వరన్ శక్తివేల్ 6 గోల్స్, పృథ్వీ 3 గోల్స్, సెల్వరాజ్ కనగరాజ్ 2 గోల్స్ సాధించారు. శ్యామ్ కుమార్ 1 గోల్ చేశాడు. కనీస ప్రతిఘనట చేయలేకపోయిన అండమాన్ నికోబార్ జట్టు కనీసం ఖాతా తెరువక పోవడమే విశేషం. ఇక మరో మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ ధాటికి ఆంధ్రప్రదేశ్ జట్టు చేతులెత్తేసింది.

# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. దీనికి తోడు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు క్రమంగా తమ నిధులను మార్కెట్ నుంచి బయటకు తీసుకెళ్లడం సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. సెన్సెక్స్ ఉదయం 79,611.90 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై, కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా ఒడుదుడుకుల్లో కదలాడిన సూచి, ఇంట్రాడేలో 79,117.37 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 55.47 పాయింట్ల నష్టంతో 79,486.32 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.15 పాయింట్లు క్షీణించి 24,148 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.37గా ఉంది. ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి,




టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.63 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2,696.10 డాలర్ల వద్ద కొనసాగింది.

## ఐపిఓకు ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ

**ముంబై, నవంబరు 8:** ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ఐపీవోకు వస్తుంది. వాస్తవానికి ఇది పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్టీపీసీ లిమిటెడ్ సబ్సిడరీ సంస్థ కావటం గమనార్హం. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ ఐపీవో నవంబరు మూడవ వారంలో దేశీయ స్టాక్ మార్కెట్ల ముందుకు రాబోతోందని వెల్లడైంది. అజ్ఞాత వ్యక్తులు అందించిన సమాచారం ప్రకారం నవంబర్ 18న సోమవారం రోజున పెట్టుబడిదారుల సబ్‌స్క్రిప్షన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించబడనుంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.10,000 కోట్లను సమీకరించాలని చూస్తున్న ఐపీవో విక్రయిస్తున్న షేర్లు పూర్తిగా ఫ్రెష్ షేర్లని వెల్లడైంది. కంపెనీ షేర్లు ఏకకాలంలో ఎన్ఎస్ఈ, బీఎస్ఈలో లిస్ట్ అవుతాయి. ఈ యేడాది ఐపీవోలో రూ.10,000 కోట్ల కంటే ఎక్కువ మూలధనాన్ని సమీకరించిన మూడో అతిపెద్ద ఐపీవోగా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ అవతరించనుంది. ఇప్పటికే ఇన్వెస్టర్ల నుంచి ఈ ఐపీవోకు భారీ స్పందన లభిస్తుండగా కంపెనీ త్వరలోనే తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఏడాది మార్కెట్ల నుంచి భారీగా డబ్బు సమీకరించిన ఐపీవోల జాబితాలో రూ.27,856 కోట్లతో హ్యుందాయ్ మోటార్స్ తొలిస్థానంలో నిలవగా.. స్విగ్గీ లిమిటెడ్ రూ.11,327 కోట్లను సమీకరిస్తూ ప్రస్తుతం రెండవ స్థానాన్ని దక్కించుకుంది. 2022 ఏప్రిల్‌లో స్థాపించబడిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆగస్టు చివరినాటికి 3,071లీజూ సోలార్ ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇదే క్రమంలో విండ్ ఎనర్జీ కేటగిరీ కింద 100లీజూ కార్యాచరణ సామర్థ్యాన్ని కలిగి ఉంది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో 14,696 మెగావాట్లు ఉండగా, ఇందులో 2,925మెగావాట్ల కార్యాచరణ ప్రాజెక్టులు, 11,771 మెగావాట్ల కాంట్రాక్ట్‌తో పాటు కొన్ని పూర్తయిన ప్రాజెక్టులు ఉన్నాయి. అయితే ఇన్వెస్టర్లు రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో కంపెనీలపై ఎంత దృష్టి సారించారనే విషయాన్ని గతనెల చివర్లో లిస్టింగ్ అయిన వారీ ఎనర్జీస్ కంపెనీ షేర్ల పనితీరును పరిశీలిస్తే అర్థం అవుతుందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.




## ఎస్‌బిఐ లాభం రూ.18,331 కోట్లు

**ముంబై, నవంబరు 8:** మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.19,782 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. ఇదే త్రైమాసికంలో రూ.16,099 కోట్లతో 23 శాతం వృద్ధి చెందింది. స్టాండలోన్ పద్ధతిన నికర లాభం రూ.14,330 కోట్ల నుంచి రూ.18,331 కోట్లకు పెరిగినట్లు తన రెగ్యులేటరీ ఫైల్‌లో విడుదలైంది. క్రితం త్రైమాసికంలో ఈ మొత్తం రూ.17,035 కోట్లుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ నికర ఆదాయం రూ.1.12 లక్షల కోట్ల నుంచి రూ.1.20 లక్షల కోట్లకు పెరిగింది. ఖర్చులు రూ.92,752 నుంచి రూ.9,847 కోట్లకు పెరిగినట్లు బ్యాంక్. వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం 5 శాతం పెరిగి రూ.41,620 కోట్లుగా నమోదైందని, నిరర్ధక ఆస్తుల కోసం ప్రొవిజన్లు రూ.1814 కోట్ల నుంచి రూ.3631 కోట్లకు పెరిగాయి. స్థూల నిరర్ధక గత త్రైమాసికంలో 2.21 శాతం నుంచి 2.13 తగ్గినట్లు బ్యాంక్ ఆస్తులు ఉన్నాయి. ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో కంపెనీ షేర్ 1.60 శాతం క్షీణించి 845 రూపాయల వద్ద ట్రేడయింది.




## మారుతి డిజైర్‌కు 5 స్టార్ రేటింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకీకి చెందిన ఫోర్త్ జనరేషన్ డిజైన్ అరుదైన ఘనత సాధించింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో ఈ కాంపాక్ట్ సెడాన్ 5 స్టార్ రేటింగ్ సాధించింది. పెద్దల భద్రత విషయంలో 5 స్టార్ రేటింగ్, చిన్నారుల భద్రతకు సంబంధించి 4 స్టార్ పొందింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ పొందిన తొలి మారుతీ సుజుకీ కారు ఇదే కావడం విశేషం. సేఫ్టీ రేటింగ్ విషయంలో మారుతి సుజుకీపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ, డిజైర్ ఫైవ్ స్టార్ రేటింగ్ అందుకోవడం విశేషం. స్వచ్ఛందంగా మారుతి ఈ వెహికల్‌ను క్రాష్ టెస్ట్‌కు పంపింది. పెద్దల భద్రతకు సంబంధించి 34 పాయింట్లకుగాను 31.24 పాయింట్లను కొత్త డిజైర్ సాధించింది. చిన్నారుల భద్రతకు సంబంధించి 42 పాయింట్లకుగాను 39పాయింట్లు పొందింది. ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్ బెల్ట్ విత్ రిమైండర్ ఉన్నాయి. ఎక్స్‌టీరియర్, ఇంటీరియర్ పరంగాఅనేక మార్పులతో కొత్తతరం డిజైర్‌ను మారుతి సుజుకీ ఇటీవలే ఆవిష్కరించింది.



ప్రస్తుతం ఈ కార్లకు సంబంధించి బుకింగ్‌లు కొనసాగుతున్నాయి. నవంబరు 11న ధర, ఇతర వివరాలు వెల్లడికానున్నాయి. ఈ నేపథ్యంలో క్రాష్ టెస్ట్ వివరాలు బయటకు వచ్చాయి. గతంలో జపాన్ ఎన్‌క్యాప్ నుంచి మారుతి సుజుకీ స్విఫ్ట్ 4 స్టార్ రేటింగ్ అందుకుంది.

## ఎయిర్‌టెల్‌లో భారతీ టెలికం వాటా పెంపు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** ప్రమోటర్ భారతీ టెలికం మొబైల్ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్‌లో తాజాగా 1.2 శాతం వాటాను కొనుగోలు చేసింది. అయితే డీల్ విలువను వెల్లడించనప్పటికీ, ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ ప్రకారం వాటా విలువ రూ.11,680 కోట్లుగా అంచనా. కాగా ఈ లావాదేవీ తదుపరి భారతీఎయిర్‌టెల్‌లో భారతీ టెలికం వాటా 40.33 శాతానికి చేరింది. మరోవైపు ఇండియన్ కాంటినెంట్ వాటా 3.31 శాతానికి పరిమితమైంది. భారతీ టెలికంలో సునీల్ భారతీ మిట్టల్ వాటా 50.56శాతం కాగా, సింగ్‌టెల్ 49.44శాతం వాటాను కలిగి ఉంది.

## ఎంఆర్‌ఎఫ్ లాభాల్లో క్షీణత

**ముంబై, నవంబరు 8:** ప్రముఖ టైర్ల తయారీ సంస్థ ఎంఆర్‌ఎఫ్ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. సెప్టెంబర్ రెండో త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.470.70 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇదే సమయంలో రూ.586.60కోట్లలాభంతో పోలిస్తే 19 శాతం క్షీణత నమోదైంది. ఇక నుంచి వచ్చే ఆదాయం రూ.6,881.09 కోట్లుగా ఉంది. నమోదైన ఆదాయం రూ.6.217.10 కోట్లతో 10 శాతం పెరిగిందని, సమీక్షా త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిలో నికర లాభం 20 శాతం క్షీణించింది. రూ.571,99 కోట్ల నుంచి రూ.455.43 కోట్లకు తగ్గినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైల్‌లో ఉంది. స్టాండలోన్ పద్ధతిలో ఆదాయం 11.1 శాతం పెరిగి రూ.6,087.56 కోట్ల నుంచి రూ.6,760,37 కోట్లకు చేరింది. అదే సమయంలో కంపెనీ మార్జిన్లు కూడా 14.4 శాతం తగ్గాయని, మొత్తం ఖర్చులు 16 శాతం పెరిగి రూ.5,497 కోట్ల నుంచిరూ.6,363 కోట్లకు చేరాయని. ఈ సందర్భంగా మధ్యంతర డివిడెండ్‌ను (డివిడెండ్) కంపెనీ




ప్రకటించింది. ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.3 చొప్పున డివిడెండ్ చెల్లించాలని ఎంఆర్‌ఎఫ్ బోర్డు నిర్ణయించింది. నవంబర్ 19 రికార్డు తేదీగా ప్రకటించింది. ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేర్లు మధ్యాహ్నం 1:45 గంటలకు ఎన్ఎస్ఈలో రూ.2,052.35 పాయింట్లు తగ్గాయి. (1,70 శాతం) రూ.1,18,969.35 వద్ద ట్రేడవుతున్నాయి.

## లాభాల్లో దూసుకెళ్లిన టాటా గ్రూప్

**న్యూఢిల్లీ, నవంబరు 8:** టాటా గ్రూప్ సంస్థ ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్‌సీఎల్) సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి పటిష్ట పనితీరు చూపించింది. లాభం మూడు రెట్లు పెరిగి రూ.583 కోట్లకు చేరింది. గతంలో ఇదే కాలంలో లాభం రూ.179 కోట్లుగానే ఉంది. విమానయాన, సంస్థాగత కేటరింగ్ సేవ విభాగం తాజ్‌శాట్స్ స్థిరీకరణతో ఏకీకృత ఆర్జన (రూ.307కోట్లు) తోడు కావడం వల్ల లాభంలో అధిక వృద్ధికి దారితీసింది. ఆదాయం సైతం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే రూ.1,433 కోట్ల నుంచి రూ.1,826 కోట్లకు పెరిగింది. వ్యయాలు సైతం రూ.1,249 కోట్ల నుంచి రూ.1,502 కోట్లకు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో డిమాండ్ బలంగా పుంజుకుంది. దీంతో ఆదాయం 28 శాతం పెరిగింది. హోటల్ ఆదాయం 16 శాతం వృద్ధి చెందింది. దీనితో క్యూ2లో ఇప్పటి వరకు ఎబిటిగా మార్జిన్ 29.9 శాతం నమోదైంది అని ఐహెచ్‌సీఎల్ ఎండీ, సీఈవో పునీత్ ఛత్వాల్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి రెండంకెల ఆదాయ వృద్ధి అంచనాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలోని ల్యాండ్ మార్క్ హోటల్ క్లారిడ్జ్‌ను 2025 ఏప్రిల్‌లో స్వాధీనం చేసుకోనున్నట్టు తెలిపారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.